




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 233 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 29 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 233 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 29 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## ఇక అమరావతి అన్‌స్టాపబుల్

- అమరావతి రాజధాని పనులు మే 2న ప్రధాని మోదీ చేతుల మీదుగా పునఃప్రారంభం
- అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు సన్నాహాలు
- రాజధానికి 34 వేల ఎకరాలిచ్చిన 29 వేల మంది రైతుల త్యాగాలను స్మరించిన సీఎం చంద్రబాబు
- ప్రపంచ ప్రఖ్యాత వర్సిటీలు అమరావతికి రాబోతున్నాయని వెల్లడి.
- రైతులకు అండగా ఉంటామని, కొందరిని దత్తత తీసుకోవాలని విట్ ఛాన్సలర్‌కు విజ్ఞప్తి.



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి ఎలాం టి ధోకా లేదని, త్వరలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాజధాని నిర్మాణ పనులు పునఃప్రారంభమవుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక అమరావతి అన్‌స్టాపబుల్ అన్నా రు. తాను మాటలు చెప్పే వ్యక్తిని కాదని, ప్రజలకు మేలు చేసి చూపిస్తానని పేర్కొన్నారు. తనపై అపా రమైన నమ్మకంతో 29 వేల మంది రైతులు దాదాపు 34 వేల ఎకరాల భూమిని రాజధాని నిర్మాణం కోసం స్వచ్ఛందంగా ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములయ్యేం దుకు రైతులు ముందుకు రావడం ప్రశంసనీయమని కొనియాడారు. దివంగత ప్రధాని, తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు 1991లో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలను తాను అందిపుచ్చుకుని, భవిష్యత్తు ఐటీ రంగంలోనే ఉందని ముందుగానే గుర్తించి, దానికి అధిక ప్రాధాన్యత ఇచ్చానని చంద్రబాబు తెలిపారు. ఆ దూరదృష్టితోనే హైదరాబాద్‌లో కేవలం 14 నెలల్లో హైటెక్ సిటీని నిర్మించామని ఆయన వివరించారు. ప్రస్తుతం తమ దృష్టి అంతా అమరావతిపైనే కేంద్రీకృతమైందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. త్వరలోనే అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు కీలక ప్రకటన చేశారు. అంతేకాకుండా, అమెరికాలోని సిలికాన్ వ్యాలీకి దీటుగా ఇక్కడ 'క్వాంటమ్ వ్యాలీ' ఏర్పాటుకు కూడా పునాది వేస్తున్నామని వెల్లడించారు. "ఒకప్పుడు నేను ఐటీ గురించి మాట్లాడితే కొందరికి అర్థం కాలేదు. ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటింగ్ గురించి ప్రస్తావిస్తే, అదేమిటని కొందరు అడుగుతున్నారు" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త (ఎంట్రప్రెన్యూర్) తయారు కావాలన్నదే తన ఆకాంక్ష అని ఆయన తెలిపారు. అమరావతిలో ఇప్పటికే విట్, ఎస్ఆర్ఎం వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించాయని, భవిష్యత్తులో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన విశ్వవిద్యాలయాలు కూడా ఇక్కడికి రానున్నాయని చంద్రబాబు వివరించారు. రాజధాని కోసం భూములిచ్చి త్యాగాలు చేసిన 29 వేల మంది రైతులు, రైతు కూలీలకు అండగా నిలవాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని ఆయన ఉద్ఘాటించారు. రైతులకు మరింత చేయూతనివ్వడంలో భాగంగా, వారిలో కొందరిని

వివరాలు 2లో..

## 2026 మార్చి నాటికి బందరు ఫిషింగ్ హార్బర్ పనులను పూర్తి చేస్తాం

- మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పనులను పరిశీలించిన మంత్రులు
- 2026 మార్చి నాటికి హార్బర్ పూర్తి లక్ష్యమని మంత్రి జనార్దన్
- ప్రాజెక్టులో ఇప్పటికే 57 శాతం పనులు పూర్తయ్యాయని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులను 2026 మార్చి నాటికి పూర్తిచేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ తెలిపారు. ఈ లక్ష్యంతోనే హార్బర్ నిర్మాణ కాలపరిమితిని రెండోసారి పొడిగించినట్లు ఆయన తెలిపారు. సోమవారం నాడు మచిలీపట్నంలో నిర్మాణంలో ఉన్న ఫిషింగ్ హార్బర్ పనుల పురోగతిని మంత్రులు బీసీ జనార్దన్, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తిగా నిలిచిపోయాయని గుర్తుచేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పనులను వేగవంతం చేసిందని, సుమారు రూ. 422 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో ఇప్పటికే 57 శాతం పనులు పూర్తయ్యాయని వివరించారు. అయితే, కొన్ని కీలక పనుల్లో జాప్యం జరిగిన మాట వాస్తవమేనని అంగీకరించారు.

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం తొమ్మిది ఫిషింగ్ హార్బర్లను రూ.3500 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సీ మౌత్ సమస్య పరిష్కారానికి సాంకేతిక నివేదిక కోసం చెన్నైకి పంపామని, అది 45 రోజుల్లో వస్తుందని, ఆ తర్వాత ఆ పనులు కూడా పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ హార్బర్ పూర్తయితే, ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు స్థానిక మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని జనార్దన్ పేర్కొన్నారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పురోగతిపై ప్రతి నెలా సమీక్షలు నిర్వహిస్తూ, స్థానిక మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ సహకారంతో ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తున్నామని

వివరాలు 2లో..

## తిరుపతి జిల్లాలో ఘోర ప్రమాదం.. ఐదుగురు దుర్మరణం



పెన్ పవర్ డెస్క్:తిరుపతి జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిపై పాకాల మండలం తోటపల్లి వద్ద కంటైనర్ కిందకు కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఐదుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాదస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పర్యాటకులను కాపాడటంలో నేను విఫలమయ్యాను.. ఎలా క్షమాపణలు చెప్పాలో తెలియడం లేదు

- పహల్గామ్ దాడిపై జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో సీఎం ఒమర్ ప్రసంగం
- పర్యాటకులకు భద్రత కల్పించడంలో విఫలమయ్యానని అంగీకారం
- మృతుల కుటుంబాలకు క్షమాపణలు, తీవ్ర పశ్చాత్తాపం వ్యక్తం
- ఈ విషాదాన్ని అడ్డుపెట్టుకుని రాష్ట్ర హెూదా అడగబోనని స్పష్టీకరణ
- ఉగ్రవాద నిర్మూలనకు ప్రజల మద్దతు అత్యవసరమని పిలుపు



పెన్ పవర్ డెస్క్:జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అసెంబ్లీ వేదికగా తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. పహల్గామ్ ఉగ్రదాడి ఘటనపై జరిగిన అత్యవసర సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రానికి వచ్చిన అతిథులను కాపాడటంలో తాను విఫలమయ్యానని అన్నారు. ఈ దాడిలో మరణించిన 26 మంది ప్రాణాలను అడ్డం పెట్టుకుని రాష్ట్ర హెూదా కోసం తాను డిమాండ్ చేయబోనని ఆయన స్పష్టం చేశారు. పహల్గామ్ దాడిపై చర్చించేందుకు

వివరాలు 2లో..

## ఏపీ నుంచి రాజ్యసభ రేసులో మంద కృష్ణ మాదిగ, అన్నామలై, స్మృతి ఇరానీ?

- విజయసాయిరెడ్డి రాజీనామాతో ఏపీలో రాజ్యసభ స్థానం ఖాళీ
- మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల గడువు ముగింపు
- ఇంకా ఖరారు కాని కూటమి తరపున అభ్యర్థి... కొనసాగుతున్న ఉత్కంఠ
- చంద్రబాబు... మందకృష్ణ పేరు సిఫార్సు చేసినట్లు సమాచారం
- ప్రచారంలో అన్నామలై, స్మృతి ఇరానీ పేర్లు కూడా!



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న ఒక రాజ్యసభ స్థానానికి నామినేషన్ల దాఖలు గడువు సమీపిస్తోంది. అభ్యర్థి ఎవరనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. వైసీపీ నేత విజయసాయిరెడ్డి రాజీనామాతో ఏర్పడిన ఈ ఖాళీకి రేపు మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగియనుంది. అధికార ఎన్డీయే కూటమి తరపున అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది.

వివరాలు 2లో..

## పద్మభూషణ్ అవార్డును అందుకున్న బాలకృష్ణ

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకున్న బాలయ్య
- సినీ రంగానికి, సమాజానికి అందించిన సేవలకు గుర్తింపుగా పద్మభూషణ్ పురస్కారం
- ఈ కార్యక్రమానికి హాజరైన బాలకృష్ణ కుటుంబ సభ్యులు



వివరాలు 2లో..

## పాకిస్థాన్ నుంచి 1,000 మందికి పైగా భారతీయులు తిరుగు ప్రయాణం

- పాకిస్థాన్ నుంచి వాఘా ద్వారా స్వదేశానికి 1000 మందికి పైగా భారతీయులు
- గత 6 రోజుల్లో పహల్గామ్ దాడి అనంతరం పరిణామం
- వీసాల రద్దుతో పర్యటనలు అర్ధాంతరంగా ముగింపు
- 800కు పైగా పాకిస్థానీయులు భారత్ నుంచి తిరుగు ప్రయాణం



పెన్ పవర్ డెస్క్:పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌లో పర్యటిస్తున్న భారతీయులు తమ ప్రయాణాలను అర్ధాంతరంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి వస్తున్నారు. గత ఆరు రోజుల్లో వెయ్యి మందికి పైగా

వివరాలు 2లో..

## వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టులో మరోసారి ఊరట

- లిక్కర్ స్కామ్ లో మిథున్ రెడ్డిపై ఆరోపణలు
- సుప్రీంకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన మిథున్ రెడ్డి
- కౌంటర్ దాఖలు చేసిన ఏపీ సీఐడీ



వివరాలు 2లో..

## ఏపీలో సమంతకు గుడికట్టిన వీరాభిమాని

- ఏపీలోని బాపట్లలో నటి సమంతకు ఆలయం
- ఆలయంలో సమంత బంగారు రంగు విగ్రహం ఏర్పాటు
- సమంత పుట్టినరోజున గుడి వద్ద కేక్ కటింగ్, అన్నదానం
- సంఘటన వీడియో సోషల్ మీడియాలో వైరల్, మిశ్రమ స్పందనలు




వివరాలు 2లో..

## కోవిడ్ టీకాలు: దీర్ఘకాలిక దుష్ప్రభావాలు లేనట్టే!




పెన్ పవర్ డెస్క్:కోవిడ్-19 వ్యాక్సిన్‌ల వల్ల శరీర జీవక్రియ ఆరోగ్యంపై ఎటువంటి ముఖ్యమైన, దీర్ఘకాలిక ప్రభావాలు ఉండవని ఆస్ట్రేలియాలో జరిపిన ఒక అధ్యయనం స్పష్టం చేసింది. వ్యాక్సిన్‌ల వల్ల దీర్ఘకాలంలో దుష్ప్రభావాలు కలుగుతాయే మోనన్న ఆందోళనలను ఈ పరిశోధన ఫలితాలు తొలగిస్తున్నాయి. ఆస్ట్రేలియాలోని మర్డోక్ విశ్వవిద్యాలయ పరిశోధకులు ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా 33 మందిని 480 రోజుల

వివరాలు 2లో..

- కోవిడ్-19 వ్యాక్సిన్‌లు జీవక్రియ ఆరోగ్యంపై ఎటువంటి దీర్ఘకాలిక ప్రతికూల ప్రభావం చూపవు
- ఆస్ట్రేలియాలోని మర్డోక్ విశ్వవిద్యాలయ పరిశోధకుల అధ్యయనంలో ఈ విషయం వెల్లడి
- వ్యాక్సిన్ తీసుకున్న వారిలో కీలక ఆరోగ్య సూచికల్లో కనిపించని ముఖ్యమైన మార్పులు
- వ్యాక్సిన్‌ల భద్రతపై ఈ అధ్యయనం మరింత భరోసా ఇస్తుందని తెలిపిన పరిశోధకులు

## భారత్-ఫ్రాన్స్ మధ్య 26 రఫేల్ యుద్ధ విమానాలకు ఒప్పందం

- భారత్-ఫ్రాన్స్ మధ్య రూ.63,000 కోట్ల విలువైన రక్షణ ఒప్పందం
- భారత నౌకాదళం కోసం 26 రఫేల్ మెరైన్ యుద్ధ విమానాల కొనుగోలు
- స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ నుంచి కార్యకలాపాలు
- 37 నుంచి 65 నెలల్లో విమానాల డెలివరీ పూర్తి



పెన్ పవర్ డెస్క్:భారత నౌకాదళ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచే దిశగా కీలక ముందడుగు పడింది. ఫ్రాన్స్ నుంచి 26 రఫేల్ మెరైన్ (Rafale Marine) యుద్ధ విమానాలను కొనుగోలు చేసేందుకు ఇరు దేశాల మధ్య సోమవారం మెగా ఒప్పందం కుదిరింది. సుమారు రూ.63,000 కోట్ల విలువైన ఈ ఒప్పందంపై భారత రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, ఫ్రాన్స్ ప్రతినిధులు సంతకాలు చేశారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# కేసీఆర్ లో మార్పు వచ్చిందా?

బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ లో ఓటమి తర్వాత ఏదైనా మార్పు వచ్చి ఉండవచ్చునేమోనని అందరూ భావించారు. ఇకనైనా అందరిని కలుపుకుని వెళుతూ అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఆయన ముందుకు వెళతారని భావించారు. కానీ నిన్న జరిగిన సభ తీరు చూసిన వారికి ఎవరికైనా ఓటమి తర్వాత కూడా కేసీఆర్ లో ఇసుమంత మార్పు రాలేదని స్పష్టంగా తెలుస్తుంది. సిల్వర్ జూబ్లీ వేడుకలను బీఆర్ఎస్ పార్టీ జరుపుకుంటుంటే కనీసం పార్టీ కార్యాలయానికి రావాలన్న స్పృహ కూడా కేసీఆర్ లో కనిపించలేదు. తాను పెట్టిన పార్టీ ఇరవై ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేసీఆర్ స్వయంగా వచ్చి పార్టీ కార్యాలంలో జెండా ఎగురవేస్తారనుకున్నా, ఆ బాధ్యతను తన కుమారుడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు అప్పగించారు.

**లక్షలాది మంది నిరీక్షిస్తున్నా...**

ఇక ఎల్కతుర్తిలో జరిగిన సభకు కేసీఆర్ ఆరున్నర గంటలకు కానీ చేరుకోలేదు. వరంగల్ లో లక్షలాది మంది కార్యకర్తలు, నేతలు వచ్చి నిరీక్షిస్తుంటే ముందుగా వచ్చి కార్యకర్తలను పలుకరించాలన్న ధ్యాస ఆయనకు లేకుండా పోయందన్న విమర్శలు వినపడుతున్నాయి. ఎన్నికలలో ఓటమి తర్వాత ఎక్కువగా ఫామ్ హౌస్ కే పరిమితమయిన కేసీఆర్ బయటకు రావడమే మానుకున్నారు. అదేమంటే ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలి కదా? అని ప్రశ్నిస్తున్నారు. దీంతో పాటు అన్యాయంగా కేసులు పెడితే సహించబోమని అన్న కేసీఆర్ నాడు ధర్నా చౌక్ లో కూడా ఆందోళనలు చేయకుండా ధర్నా చౌక్ ను ఎత్తివేసింది నిజం కాదా? అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు.

**కాంగ్రెస్ పైనే...**

తాను ఉన్నప్పుడు తెలంగాణ బంగారంలా ఉండేదని, ఇప్పుడు పూర్తిగా దానిని మట్టిమయం చేశారని ఆరోపణలు కాంగ్రెస్ పైన చేశారు. అంతవరకూ బాగానే ఉన్నప్పటికీ కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అసలు ఏమీ అమలు చేయలేదని చెప్పడం ఏంటని హస్తం పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర సమయంలోనే ఇచ్చిన హామీల్లో చాలా వరకూ పూర్తి చేశామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. దీంతో పాటు కేసీఆర్ మునుపటిలాగా ప్రసంగంలో పస తగ్గినట్లే కనిపించింది. పంచ్ లు లేవు.. ఏదో నలభై నిమిషాలు మాట్లాడి అలా వెళ్లిపోయారు తప్పించి కొత్తగా కేసీఆర్ చెప్పిందేమీ లేదని సొంత పార్టీ నేతలే పెదవి విరుస్తున్నారు. ఇంతోటి దానికి సిల్వర్ జూబ్లీ వేడుకల పేరిట ఇంత స్థాయిలో ఏర్పాట్లు చేస్తే ఉస్సూరుమనిపించి వెళ్లారని సభకు వచ్చిన కార్యకర్తలే అనుకోవడం వాస్తవమని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

**సభ జరిగిన తీరు...**

నిన్నసభ జరిగిన తీరు.. ముందు.. తర్వాత పరిశీలిస్తే కేసీఆర్ లో ఎలాంటి మార్పు రాలేదని సొంత పార్టీ నేతలే అభిప్రాయపడుతున్నారు. ఆయనకు ఓపిక లేదని, ఇన్ని లక్షలమంది సభకు వచ్చినా ఆయన సమయానికి రాకపోవడమే కాకుండా గతంలో ఎన్నడూ లేని విధంగా స్క్రిప్ట్ చూసి చదవడంపై కూడా సోషల్ మీడియాలో సెటైర్లు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయవచ్చు. అది రాజకీయాల్లో సహజమే. కానీ సొంత పార్టీ కార్యకర్తల్లో జోష్ నింపే ప్రయత్నాన్ని కేసీఆర్ చేయలేకపోయారంటున్నారు. ఆయనకు ఇంత పెద్ద సభ జరిగినా రావడానికి తీరిక, సమయం లేకపోతే, రేపు సచివాలయానికి వస్తారన్న గ్యారంటీ ఏంటని పలువురు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు.

# పాకిస్థాన్ నుంచి 1,000 మందికి పైగా భారతీయులు తిరుగు ప్రయాణం

- మొదటి పేజి తరువాయి

భారతీయులు వాఘా సరిహద్దు ద్వారా భారతదేశానికి చేరుకున్నారని అధికారిక వర్గాలు వెల్లడించాయి. వీసాలు రద్దు కావడంతోనే వారు తమ పర్యటనలను కుదించుకోవాల్సి వచ్చిందని తెలుస్తోంది.
పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత నెలకొన్న పరిస్థితుల కారణంగా, పాకిస్థాన్‌లో ఉన్న భారతీయుల వీసాలపై ప్రభావం పడింది. దీనితో అక్కడ వివిధ పనులపై వెళ్లిన వారు, యాత్రికులు తమ పర్యటనలను మధ్యలోనే ముగించుకుని వెనక్కి వస్తున్నారు. గత ఆరు రోజుల వ్యవధిలో 1,000 మందికి పైగా భారత పౌరులు వాఘా సరిహద్దు చెక్‌పోస్ట్ ద్వారా స్వదేశానికి తిరిగి వచ్చినట్లు ఒక ప్రభుత్వ అధికారి తెలిపారు.ఇదే సమయంలో, భారతదేశంలో ఉన్న పాకిస్థానీయులు కూడా తమ దేశానికి తిరిగి వెళుతున్నారు. గత ఆరు రోజుల్లో 800 మందికి పైగా పాకిస్థానీ పౌరులు వాఘా మార్గం ద్వారా స్వదేశానికి చేరుకున్నారని సదరు అధికారి వివరించారు. ఒక్క ఆదివారం రోజే 115 మంది భారతీయులు పాకిస్థాన్ నుంచి రాగా, 236 మంది పాకిస్థానీయులు భారత్ నుంచి వెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ పరిణామాల మధ్య ఇరు దేశాలకు చెందిన దీర్ఘకాలిక వీసాలు కలిగిన

వారు స్వదేశాలకు తిరిగి వెళ్లే విషయంలో కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నట్లు కూడా అధికారి తెలిపారు. ఇరు దేశాల మధ్య రాకపోకలపై ప్రస్తుత ఆంక్షలు లేదా నిబంధనల మార్పులు వీరి ప్రయాణాలకు ఆటంకం కలిగిస్తోందని సమాచారం. సరిహద్దుల వద్ద ప్రయాణికుల రద్దీ పెరగడంతో పాటు, వీసా సంబంధిత సమస్యలు కూడా తలెత్తుతున్నాయని సమాచారం.

## ఏపీ నుంచి రాజ్యసభ రేసులో మంద కృష్ణ మాదిగ,
# అన్నామలై, స్మృతి ఇరానీ?

- మొదటి పేజి తరువాయి

ఈ స్థానం బీజేపీ కోటా కింద భర్తీ అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఇటీవల విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వస్తూ ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా, ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేరును ఈ రాజ్యసభ స్థానానికి చంద్రబాబు సిఫార్సు చేసినట్లు సమాచారం.ఈ స్థానం కోసం తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై, కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీల పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రేపు మధ్యాహ్నం 3 గంటలలోపు కూటమి తరఫున ఎవరు నామినేషన్ దాఖలు చేస్తారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ రాజ్యసభ స్థానానికి రెండేళ్ల పదవీకాలం ఉంది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఎన్నికల సంఘం ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసింది.

# పద్మభూషణ్ అవార్డును అందుకున్న బాలకృష్ణ

**పెన్ పవర్ డెస్క్:**2025 సంవత్సరానికి గాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. నేడు సోమవారం (ఏప్రిల్ 28న) పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్?లో అట్టహాసంగా జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ్ము చేతుల మీదుగా పలు రంగాల్లో విశేష కృషిని అందించిన కళాకారులకు ఈ ప్రతిష్టాత్మక అవార్డులని అందించింది కేంద్రం. ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమ నుండి హీరో నందమూరి బాలకృష్ణకి కేంద్రం పద్మ భూషణ్ అవార్డుతో సత్కరించింది. దేశ మూడో అత్యున్నత పౌర పురస్కారం 'పద్మభూషణ్' పురస్కారాన్ని రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ్ము చేతుల మీదుగా అందుకున్నారు. కళారంగంలో, సామాజిక సేవలకు గాను బాలకృష్ణకు పద్మభూషణ్ పుసరస్కారం వరించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పురస్కారానికి ఆయన ఎంపికయ్యారు. ఐదు దశాబ్దాలపైబడి తెలుగు చలనచిత్ర సీమలో వెండితెరపై విభిన్న పాత్రలు పోషించాడు బాలకృష్ణ. ఆయన సినీ కెరీర్‌లో, 110 చిత్రాలలో, ఆయన తన అసాధారణ నటనతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. అంతేకాకుండా హిందూపురం శాసన సభ్యుడిగా, బసవ తారకం క్యాన్సర్ ఆసుపత్రి ఛైర్మన్ గా ఎన్నో సేవలందిస్తున్నారు.2025 గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 25న పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మొత్తంగా 139 మందికి ఈ అవార్డులు వరించాయి. అందులో 113 పద్మశ్రీ, 19 పద్మభూషణ్, ఏడు పద్మవిభూషణ్ పురస్కారాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి పద్మభూషణ్ అవార్డు బాలకృష్ణకు దక్కింది. సినీ విభాగంలో మరికొంత మందికి:టాలీవుడ్ వెటరన్ హీరోయిన్ శోభన కి కూడా పద్మభూషణ్ అవార్డు లభించింది. నటి శోభన హీరోయిన్?గా మాత్రమే కాకుండా భరతనాట్యం డ్యాన్సర్?గా పలు ప్రదర్శనలు ఇచ్చింది. తమిళ్ హీరో అజిత్ కుమార్?కి పద్మభూషణ్ అవార్డు వరించింది. కర్ణాటక నుంచి కేజీయఫ్ మూవీ ఫేమ్ నటుడు, రైటర్ అనంత్ నాగ్?కి పద్మభూషణ్ అవార్డు లభించింది. ఇక బాలీవుడ్ నుంచి అరజిత్ సింగ్ (పద్మశ్రీ), శేఖర్ కపూర్ (పద్మభూషణ్) తదితరులకి అవార్డులు లభించింది.

# పర్యాటకులను కాపాడటంలో నేను విఫలమయ్యాను..

- మొదటి పేజి తరువాయి

జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమైంది. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ "గతంలో ఇలాంటి దాడులు చూశాం. కానీ, పహల్గామ్‌లోని బైసరన్‌లో ఇంత పెద్ద స్థాయిలో దాడి జరగడం గత 21 ఏళ్లలో ఇదే మొదటిసారి. మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఎలా క్షమాపణ చెప్పాలో కూడా తెలియడం లేదు. రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులను సురక్షితంగా తిరిగి పంపాల్సిన బాధ్యత మాపై ఉంది. ఆ పని నేను చేయలేకపోయాను. క్షమాపణలు చెప్పేందుకు నా వద్ద మాటలు కరువయ్యాయి" అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా, పర్యాటక శాఖ మంత్రిగా వారిని కాపాడలేకపోయానని ఆయన అంగీకరించారు.రాష్ట్ర హెూదా అంశంపై మాట్లాడుతూ, "పహల్గామ్ ఘటన తర్వాత ఏ ముఖం పెట్టుకుని నేను రాష్ట్ర హెూదాను డిమాండ్ చేయాలి? నా రాజకీయాలు అంత చౌకబారువి కావు. మేము గతంలో రాష్ట్ర హెూదా అడిగాం. భవిష్యత్తులో కూడా అడుగుతాం. కానీ, 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన ఈ సమయంలో, దానిని కారణంగా చూపి రాష్ట్ర హెూదా ఇవ్వండని కేంద్రాన్ని అడగడం సిగ్గుచేటు" అని ఒమర్ పేర్కొన్నారు. ఈ అంశాన్ని జాతి తీవ్ర వేదనలో ఉన్నప్పుడు కాకుండా, మరో సందర్భంలో లేవనెత్తుతానని ఆయన తెలిపారు.
ఉగ్రవాదంపై పోరులో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఒమర్ అబ్దుల్లా నొక్కి చెప్పారు. "ప్రజలు మాకు మద్దతు ఇస్తేనే మిలిటెన్సీ, ఉగ్రవాదం అంతమవుతాయి. మేము మిలిటెన్సీని తుపాకులతో అదుపు చేయగలం. కానీ దాన్ని పూర్తిగా నిర్మూలించాలంటే మాకు ప్రజల మద్దతు కచ్చితంగా అవసరం. ఈ ఉద్యమానికి హాని కలిగించేలా ఎవరూ మాట్లాడకూడదు, ప్రవర్తించకూడదు" అని ఆయన అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు.

# కోవిడ్ టీకాలు: దీర్ఘకాలిక దుష్ప్రభావాలు లేనట్టే!

- మొదటి పేజి తరువాయి

పాటు నిశితంగా పరిశీలించారు. వారి శరీరాల్లోని 167 జీవక్రియ మార్కర్లను 28 వేర్వేరు సమయాల్లో పరీక్షించారు. ఈ పరిశీలనలో వ్యాక్సిన్‌ల కారణంగా ఇన్‌ఫ్లమేషన్ సూచికలు, గుండె జబ్బుల ప్రమాద కారకాలు, శక్తి జీవక్రియకు సంబంధించిన అణువులు వంటి కీలక ఆరోగ్య అంశాలపై ఎటువంటి అర్థవంతమైన ప్రభావం కనిపించలేదని తేలింది.
"కోవిడ్-19 వ్యాక్సిన్‌లు సురక్షితమైనవని, అవి గణనీయమైన జీవక్రియ మార్పులకు కారణం కావని ఈ వాస్తవ ప్రపంచ అధ్యయనం చూపుతోంది. మా ఫలితాలు వ్యాక్సిన్‌లపై ఉన్న అపోహలను, తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడానికి, టీకాలపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచడానికి సహాయపడతాయి," అని అధ్యయన ప్రధాన రచయిత, అసోసియేట్ ప్రొఫెసర్ రూయ్ లెంగ్ లూ తెలిపారు.'జర్నల్ ఆఫ్ మాలిక్యులర్ మెడిసిన్'లో ప్రచురితమైన ఈ అధ్యయనంలో, వ్యాక్సిన్ తీసుకున్న వారిని, అసలు కోవిడ్ సోకని వారితో (కంట్రోల్ గ్రూప్), అలాగే తేలికపాటి కోవిడ్ ఇన్ఫెక్షన్ వచ్చిన వారితో పోల్చి చూశారు. వ్యాక్సిన్ తీసుకున్న వారి జీవక్రియ ప్రొఫైల్స్, కంట్రోల్ గ్రూప్‌తో చాలా దగ్గరగా సరిపోలాయని, దీన్నిబట్టి టీకాలు శరీరంలో పెద్ద జీవసంబంధ మార్పులను ప్రేరేపించవని స్పష్టమైందని అధ్యయనం పేర్కొంది.మూడవ డోస్ తర్వాత ఇన్‌ఫ్లమేషన్‌కు సంబంధించిన 'కీమోకైన్ ఐపీ10' మార్కర్‌లో స్వల్పమైన, తాత్కాలిక పెరుగుదల కనిపించినప్పటికీ, అది సాధారణ పరిధిలోనే ఉందని, తదుపరి డోస్‌కు ముందే సాధారణ స్థితికి చేరుకుందని పరిశోధకులు గుర్తించారు. అయితే, తేలికపాటి కోవిడ్ ఇన్ఫెక్షన్లు కూడా వ్యాక్సిన్‌ల కంటే ఎక్కువ స్పష్టమైన జీవక్రియ మార్పులకు కారణమవుతున్నాయని రూయ్ లెంగ్ లూ వివరించారు. ఎన్ని డోసులు తీసుకున్నా, కోవిడ్ ఇన్ఫెక్షన్ వల్ల కలిగే జీవసంబంధ మార్పులు వ్యాక్సిన్ల వల్ల కలగవని ఆమె నొక్కి చెప్పారు.ఈ ఫలితాలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ, మరింత విస్తృతమైన, విభిన్న సమూహాలతో మరిన్ని పరిశోధనలు అవసరమని బృందం అభిప్రాయపడింది.

## వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టులో మరోసారి ఊరట

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ హయాంలో చోటుచేసుకు న్న లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొం టున్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టులో మరోసారి స్వల్ప ఊరట లభించింది. మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ ను ఈరోజు సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. అప్పటి వరకు ఆయనను అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ కొనసాగుతుందని తెలిపింది.
సుప్రీంకోర్టులో ఏపీ సీఐడీ కౌంటర్ దాఖలు చేసింది. దీంతో ఆ కౌంటర్ ను పరిశీలించి రీజైండర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని మిథున్ రెడ్డి తరపు న్యాయవాది ధర్మాసనాన్ని కోరారు. దీంతో తదుపరి విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

## ఇక అమరావతి అన్‌స్టాపబుల్

- మొదటి పేజి తరువాయి

దత్తత తీసుకుని సహకరించాలని తాను విట్ యూనివర్సిటీ ఛాన్సలర్ జి. విశ్వనాథన్‌ను కోరినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అమరావతి విట్ వర్సిటీలో 'వి లాంచ్‌పాడ్ 2025 – స్టార్టప్ ఎక్స్ పో'లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. క్యాంపస్‌లో మహాత్మాగాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశ్ ముఖ్ బ్లాక్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడారు.

## 2026 మార్చి నాటికి బందరు ఫిషింగ్ హార్బర్ పనులను పూర్తి చేస్తాం

- మొదటి పేజి తరువాయి

ఆయన వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని హెూం మంత్రి అనిత అన్నారు. రాజధాని అమరావతి కోసం కోసం మహిళలు ఎన్నో పోరాటాలు చేశారని, గత ప్రభుత్వ హయాంలో వారిపై పోలీసులు దాడులకు పాల్పడ్డారని ఆమె ఆరోపించారు. జగన్ మూడు రాజధానుల పేరుతో అమరావతిని నాశనం చేశారని ఆమె విమర్శించారు. రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాని మోదీ రాక ఒక శుభపరిణామమని ఆమె వ్యాఖ్యానించారు. అమరావతి పునర్నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మంత్రి అనిత కోరారు.

## భారత్-ఫ్రాన్స్ మధ్య 26 రఫేల్ యుద్ధ విమానాలకు ఒప్పందం

- మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమంలో నేవీ వైస్ చీఫ్ అడ్మిరల్ కె. స్వామినాథన్ కూడా పాల్గొన్నారు.ప్రభుత్వం-ప్రభుత్వం మధ్య (G2G) కుదిరిన ఈ ఒప్పందం ప్రకారం, భారత నౌకాదళానికి 22 సింగిల్ సీట్ రఫేల్-ఎం జెట్స్, నాలుగు ట్విన్ సీట్ శిక్షణ విమానాలు అందనున్నాయి. ఈ యుద్ధ విమానాలు ప్రధానంగా స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ పై నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తాయి. కొద్ది రోజుల క్రితమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (CCS) ఈ ఒప్పందానికి ఆమోదం తెలిపింది.ఒప్పందంలో భాగంగా విమానాలతో పాటు కొన్ని రకాల ఆయుధాలు, సిమ్యులేటర్లు, సిబ్బందికి శిక్షణ, ఐదేళ్ల పాటు పనితీరు ఆధారిత లాజిస్టిక్స్ సహకారం కూడా ఫ్రాన్స్ అందించనుంది. ఒప్పందం విలువలో ప్రాథమికంగా 15 శాతం మొత్తాన్ని భారత్ చెల్లించనుంది. మొత్తం 26 విమానాల డెలివరీ ప్రక్రియ 37 నెలల నుంచి 65 నెలల మధ్య పూర్తవుతుందని, 2031 నాటికి అన్ని జెట్స్ నౌకాదళానికి అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. సముద్ర లక్ష్యాలపై దాడులు, వాయు రక్షణ, నిఘా వంటి బహుళ ప్రయోజనకరమైన ఈ 4.5వ తరం రఫేల్ యుద్ధ విమానాలు అణ్వాయుధాలను ప్రయోగించగల సామర్థ్యాన్ని కూడా కలిగి ఉన్నాయి. ఈ జెట్స్‌లో 70 కిలోమీటర్ల పరిధి గల ఎక్సోసెట్ ఏఎం39 యాంటీ-షిప్ మిస్సైళ్లు, 300 కిలోమీటర్లకు పైగా దూరంలోని లక్ష్యాలను ఛేదించగల స్కాల్ప్ గగనతలం నుంచి భూమి పైకి ప్రయోగించే క్రూయిజ్ క్షిపణులు, 120-150 కిలోమీటర్ల పరిధిలో శత్రు విమానాలను ఎదుర్కోగల అత్యాధునిక మెటియోర్ ఎయిర్ టు ఎయిర్ క్షిపణులను కూడా అమర్చనున్నారు. 2022లో నౌకాదళం నిర్వహించిన విస్తృత స్థాయి పరీక్షల్లో అమెరికాకు చెందిన ఎఫ్/ఏ-18 సూపర్ హార్నెట్ కన్నా ఫ్రెంచ్ రఫేల్-ఎం మెరుగైన ప్రదర్శన కనబరిచింది. ఇప్పటికే భారత వైమానిక దళం (IAF) 36 రఫేల్ జెట్స్‌ను వినియోగిస్తుండటంతో లాజిస్టిక్స్, విడిభాగాలు, నిర్వహణలో సౌలభ్యం కూడా రఫేల్-ఎం ఎంపికకు కలిసొచ్చింది.ప్రస్తుతం నౌకాదళం వద్ద రష్యా నుంచి 2009 తర్వాత కొనుగోలు చేసిన 45 మిగ్-29కె యుద్ధ విమానాల్లో సుమారు 40 మాత్రమే ఉన్నాయి. ఇవి ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్ విమాన వాహక నౌకల నుంచి పనిచేస్తున్నాయి. అయితే, మిగ్-29కె విమానాలు తరచూ నిర్వహణ సమస్యలు, సేవల లభ్యత లోపాలతో ఇబ్బంది పడుతున్నాయి. మరోవైపు, స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేస్తున్న ట్విన్ ఇంజిన్ డెక్ బేస్డ్ ఫైటర్ (TEDBF) పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావడానికి మరో దశాబ్దం పట్టే అవకాశం ఉండటంతో, మధ్యంతర చర్యగా ఈ 26 రఫేల్-ఎం జెట్స్ కొనుగోలు చేయాలని నౌకాదళం నిర్ణయించింది. ఈ కొత్త యుద్ధ విమానాల చేరికతో హిందూ మహాసముద్రంలో భారత నౌకాదళ పటిష్టత మరింత పెరగనుంది.

# ఏపీలో సమంతకు గుడికట్టిన వీరాభిమాని

**పెన్ పవర్ డెస్క్:**సినీ తారలపై అభిమానాన్ని చాటుకోవ డంలో ఒక్కొక్కరిది ఒక్కో శైలి. కొందరు కటౌట్లు, పాలాభిషేకాలతో తమ ప్రేమను చాటుకుంటే, మరికొందరు సేవా కార్యక్రమాలు చేపడుతుంటారు. అయితే, ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల జిల్లాకు చెందిన సందీప్ అనే అభిమాని తన ఆరాధ్య నటి సమంతపై ఉన్న ప్రేమను వినూత్నంగా ప్రదర్శించారు. ఏకంగా ఆమెకు ఓ ఆలయాన్ని నిర్మించి, అందులో సమంత విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. వివరాల్లోకి వెళితే, బాపట్లకు చెందిన ఈ వీరాభిమాని, నటి సమంతకు ఒక చిన్న ఆలయాన్ని నిర్మించారు. అందులో బంగారు రంగులో ఉన్న సమంత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం (ఏప్రిల్ 28) సమంత పుట్టినరోజు సందర్భంగా ఈ ఆలయం వద్ద ఆయన ప్రత్యేకంగా వేడుకలు నిర్వహించారు. సమంత విగ్రహం ముందు కేక్ కట్ చేసి, తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన కొందరికి అన్నదానం కూడా చేశారు.ఈ అభిమాని సమంతకు గుడి కట్టడం, పుట్టినరోజున కేక్ కట్ చేసి, అన్నదానం చేయడం వంటి దృశ్యాలతో కూడిన వీడియో ఒకటి ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారంలో ఉంది (వైరల్ అవుతోంది). ఈ వీడియోపై నెటిజన్లు, సమంత అభిమానులు భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. కొందరు అభిమాని చేసిన పనిని, నటిపై ఆయనకున్న ప్రేమను ప్రశంసిస్తుండగా, మరికొందరు ఇలాంటి అతి ఆరాధన అవసరమా అని ప్రశ్నిస్తూ, విమర్శలు చేస్తున్నారు.గతంలో తమిళనాడులో నటీమణులు కుష్బూ, నయనతార, హన్సిక వంటి వారికి కూడా కొందరు అభిమానులు గుడులు కట్టిన సందర్భాలున్నాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో సమంతకు అభిమాని గుడి కట్టడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ప్రస్తుతం నటిగా విరామం తీసుకున్న సమంత, నిర్మాతగా వ్యవహరిస్తున్న ఓ సినిమాతో త్వరలో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఆమె త్వరలోనే ఓ భారీ చిత్రంతో నటిగా రీఎంట్రీ ఇవ్వనుందనే ప్రచారం కూడా జరుగుతోంది.

# రెవిన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్ 28 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందే రెవిన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. వాస్తవ పరిస్థితులను తెలుసుకొని, క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. సమస్యను బట్టి 24 గం.ల నుంచి 48 గం.ల్లోగా పరిష్కారం కావాలని సూచించారు. సమస్య పరిష్కారంతో అర్జీదారుడు సంతృప్తి చెందాలని, పరిష్కారం కాని సమస్య ఉంటే అందుకు గల కారణాలను సవివరంగా పూర్తి సమాచారంతో అర్జీదారుకు తెలియజేయాలని అన్నారు.

సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, కె.ఆర్.ఆర్.సి ప్రత్యేక ఉప కలెక్టర్ డా. పి.ధర్మచంద్రారెడ్డి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ అధికారి ఎం.సుధారాణితో కలసి కలెక్టర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు, అర్జీలను సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ముఖ్యంగా రెవిన్యూ సమస్యలపై ఎక్కువ వినతులు రాగా, రీసర్వే, భూ వివాదాలు, ఉపాధి అవకాశాలు, పౌర సరఫరాల సేవలు, గృహ పట్టాలు, గృహాల మంజూరు, పింఛన్లు, తదితర సమస్యలకు సంబంధించిన మొత్తం 88 మంది అర్జీదారులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టరుకు వినతులు అందజేశారు.. బీసోమవారం అందిన అర్జీలలో కొన్ని అర్జీల వివరాలు ఇలా.... బాలగుడబ లంకెల చెరువు ఆక్రమణకు గురైందని, ఆక్రమణ దారులపై చర్యలు చేపట్టి,ఆయకట్టు దారులకు నీటి సదుపాయం కల్పించాలని సాగునీటి వినియోగ దారులసంఘం అధ్యక్షులు పి.అప్పారావు ఫిర్యాదు చేశారు.

కురుపాం మండలం లండగొర్లి గూడ గ్రామంలో గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు ఎక్కువ మంది ఉన్నందున, గ్రామానికి మినీ అంగన్వాడి కేంద్రం మంజూరుచేయాలని బి.ఇందిరమ్మ వినతి పత్రం సమర్పించారు.

గుమ్మలక్ష్మీపురం మండలం వనకాబడి, వండిడి గ్రామాలకు ఆశా వర్కర్ లేనందున గ్రామప్రజలు ఆరోగ్యపరంగా పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, కావున ఆ పోస్టును భర్తీ చేయాలని కె.రవి, ఇతరులు కోరారు.

వీరఘట్టం మండలం యు.వెంకం పేట గ్రామంలోని స్మశాన వాటిక డొంకలు, తుప్పులు, చెట్లతో నిండి ఉందని, సరైన రోడ్డు సదుపాయం లేదని, కావున స్మశాన వాటిక భూమిని చదును చేయించి, సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని ఎస్. లక్ష్మి దరఖాస్తును అందజేశారు.

జియ్యమ్మవలస మండలం తురకనాయుడు వలస గ్రామానికి చెందిన ఎ.సూరమ్మ 100% అంగ వైకల్యంతో బాధపడుతున్నానని, ప్రభుత్వం వారు పింఛను మంజూరు చేయాలని కోరారు.

కురుపాం మండలం సీతంపేట గ్రామానికి చెందిన పి. సింహాచలం దొర అర్జీని ఇస్తూ తన కుమార్తెకు కురుపాం ఈ.ఎం.ఆర్.ఎస్ స్కూల్లో సీట్ మంజూరు చేయాలని కోరారు.

కొమరాడ మండలం కల్లికోట గ్రామానికి చెందిన అప్పమ్మ ఖాతా నెం.193 లోని మెట్టు భూమిని ఖాతా నెం.892 లోనికి మార్చాలని వినతి పత్రం సమర్పించారు.

బలిజిపేట మండలం బర్లి గ్రామానికి చెందిన పి.మంగమ్మ వినికిడి సమస్యతో బాధపడుతున్నానని ప్రభుత్వం వారు వినికిడి పరికరం మంజూరు చేయాలని కోరారు.

పాచిపెంట మండలం కొత్తపొలం వలస గ్రామానికి చెందిన సిహెచ్. పండయ్య వ్యవసాయ నిమిత్తం విద్యుత్ మోటార్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి పి.వీర్రాజు, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక శాఖల అధికారులు కె.రాబర్ట్ పాల్,బి.శ్యామల, డా.ఎస్.మన్మధరావు, డిఎంహెచ్ఒ డా. ఎస్.భాస్కరరావు, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండల రావు, జిల్లా పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారులు బి.చంద్రశేఖర్, ఓ.ప్రభాకరరావు, మునిసిపల్ కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, ఏపీఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజినీర్ కె.చలపతిరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్.కృష్ణవేణి, డీఎల్డీఒ రమేష్ రామన్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్ పవర్

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# సకాలంలో అర్జీలను పరిష్కరించాలి





**–జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**

**నర్సీపట్నం, పెన్ పవర్ (ఏప్రిల్ 28) :** నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమానికి డివిజన్, మండల స్థాయి అధికారులు తప్పక హాజరు హాజరుకావాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ ఆదేశించారు. సోమవారం నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో

జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి, నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ వి.వి. రమణ ప్రజల నుండి 257 అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గూర్చి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం డివిజన్, మండల స్థాయి అధికారులతో పెండింగు అర్జీలపై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. పిజిఆర్ఎస్ కార్యక్రమానికి డివిజన్, మండల స్థాయి అధికారులు మాత్రమే హాజరుకావాలని, దిగువస్థాయి సిబ్బందిని పంపించకూడదని ఆదేశించారు. డివిజన్, మండల స్థాయిలో చిన్న చిన్న సమస్యలకు అక్కడే పరిష్కారం చూపిస్తే అర్జీదారులు అనకాపల్లి కలెక్టర్ కార్యాలయనికి వచ్చే అవకాశం ఉండదని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు అందజేసిన అర్జీల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించి ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారి అర్జీల స్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి, నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి ఎస్.ఎన్.మూర్తి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వీర జ్యోతి, ఎంపీడీఓ ఉషశ్రీ, తహసీల్దార్ రామారావు, మునిసిపల్ కమిషనర్ సురేంద్ర, అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

# "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"





**ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారు లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి.**

**అర్జీలు పునరావృతం అయితే అధికారులే పూర్తి బాధ్యత వహించాలి.**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం లో 252 విజ్ఞప్తులు**

**చందనోత్సవంలో సాధారణ భక్తులకు దర్శనాల లో ఎటువంటి ఇబ్బందులు రాకూడదు.**

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఏప్రిల్ 28 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతో పరిష్కారానికి అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కా రం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్ర జా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమా వేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీక రించి వారితో స్వయంగా మాట్లాడి ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థా యిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.

ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు.జిల్లా రెవె న్యూ అధికారి భవానీ శంకర్, భీమిలి రెవెన్యూ డివిజనల్ అధికారి సంగీత్ మహాదూర్, జి వి ఎమ్ సి సిటీ ప్లానింగ్ అధికారి ధనుంజయ రెడ్డి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్ట ర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీదారుని దరఖా స్తు ముగింపు చేసే ముందు జిల్లాస్థాయి అధికా రులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పున రావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.అధికారులతో పి.జి.ఆర్.ఎస్ నిర్వ హణపై సమీక్ష సమావేశం.ప్రజా సమస్యల పరి ష్కార వేదిక ప్రారంభానికి ముందుగా అధికా రులతో జిల్లాకలెక్టర్ పిజిఆర్ఎస్ నిర్వహణ మరి యు చందనోత్సవ ఏర్పాట్లపై సమీక్షా సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ నకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం, డిప్యూ టీ సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపడంలో జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తక్షణమే అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ శాఖ మరియు జీవీఎంసీలకు సంబంధించి ఎక్కువగా అర్జీలు వస్తున్నాయని వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ అధికా రులను ఆదేశించారు. ప్రతిరోజు అధికారులు శాఖాపరమైన సమీక్ష నిర్వహించి, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీలకు శాశ్వత పరి ష్కారానికి కృషి చేయాలన్నారు. అర్జీ పునరా వృతం అయ్యిందంటే జిల్లా అధికారులు బాధ్య త వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పరిష్కరించిన అర్జీదారుల వద్దకు వెళ్లి వారి యొక్క ఫీడ్ బ్యాక్ ను సేకరించి మొబైల్ యాప్ ఫీడ్ బ్యాక్ కలెక్షన్ రిపోర్ట్ నందు నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ అదేశించారు.

ఎన్రోల్మెంట్ ఆఫ్ ఎంప్లాయిస్ ఇన్ హౌస్ హెూల్డ్ సర్వే పెండింగ్ వివరాలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు,చందనోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష. ఏప్రిల్ 30వ తేదీన నిర్వహించబోయే శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి చందనోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ భక్తుల దర్శనాలకు తొలి ప్రాధాన్య తనిస్తామని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా చందనోత్సవాన్ని విజయ వంతం చేయాలని అధికారులను ఆదేశించారు. చందనోత్సవం రోజు తెల్లవారు ఝాము 3.00 గంటలకు ఆలయ వ్యవస్థాప ధర్మకర్త తొలి దర్శనం ప్రారంభమవుతుందన్నారు. 3.30 నుంచి 4.00 గంటల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి పట్టువస్త్రాలు సమర్పిస్తారని, అనంతరం తితిదే వారు పట్టువస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు ఎక్కడికక్కడ తాగునీరు, మజ్జిగ, బిస్కెట్లు ఏర్పాట్లు చేయాలని, చిన్న పిల్లలకు పాలు సమకూర్చాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సింహాచలం కొండపైన, కొండ దిగున శానిటేషన్ మరియు మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది నియమించడంతోపాటు వారందరికీ విధులు నిర్వహించేందుకు వీలుగా డ్యూటీ పాసులు పంపిణీ చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి కొండపైన ఎనిమిది, కొండ దిగిన ఏడు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నా మని, 29 మరియు 30 తేదీలలో నాలుగు షిఫ్టులలో మొత్తం 513 మందిని చందనోత్సవ విధులకు వినియోగించడం జరుగుతుందని, 32 అంబులెన్సును అందుబాటులో ఉంచుతు న్నామని, అత్యవసర పరిస్థితుల్లో వినియోగిం చేందుకు 10 స్ట్రక్చర్ లను సమకూర్చడం జరిగిందని, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ మందులను, స్పెషలిస్ట్ డాక్టర్లను అందుబాటు లో ఉంచినట్లుగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జిల్లా కలెక్టర్ కు వివరించారు,చందనోత్సవానికి సంబంధించి కొండపైన, దిగువన విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా, విద్యుత్ లోడ్ ఎక్కువైతే ట్రిప్ కాకుండా అన్ని సబ్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, పార్కింగ్ ఏరియాలలో లైటింగ్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దర్శనానికి వెళ్లే భక్తులకు సంబంధించి క్యూలైన్ల ఏర్పాటు, లడ్డు ప్రసాదము మరియు అన్న ప్రసాదం వెళ్లే భక్తులకు క్యూ లైన్ లకు సంబంధించిన బారికేడ్ల నిర్మాణం, దర్శన అనంతరం భక్తుల బయటకు వచ్చే మార్గం లో బారికేడ్ల నిర్మాణం పూర్తిచేయా లని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ బస్సులకు సంబంధించి పూర్తి ఫిట్నెస్ ను నిర్ధారించిన బస్సులను మాత్రమే కొండ దిగువు నుంచి కొండపైకి, అదేవిధంగా కొండపై నుంచి కొండ దిగివకి భక్తులను చేరవేసేందుకు వినియో గించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఏదైనా వాహనం బ్రేక్ డౌన్ అయినట్లయితే వెం టనే రిపేరు చేసేందుకు మెకానిక్లను అందు బాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు.

దర్శన టిక్కెట్లకు సంబంధించి ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ ద్వారా టికెట్లు అమ్మకాలు, టికెట్లపై సీరియల్ నెంబర్, స్కానింగ్, క్యూలైన్లు తెలిపే బోర్డులు తదితర ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు.భక్తుల సౌకర్యార్థం ప్రైవేట్ వాహనాలకు సంబంధించి పూర్తి ఫిట్నెస్ తో పాటు డ్రైవర్లను కూడా షిఫ్ట్ ల వారీగా ఉండే విధంగా చూడాలని జిల్లా రవాణా శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 252 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 122 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 11, జీవీఎంసీ సంబంధించి 57 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 62 వినతులు వచ్చాయి.వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికా రులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొ న్నారు



## మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని

**నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**

**వేసవి దృష్ట్యా తాగునీరు పూర్తిస్థాయిలో ప్రజల కు అందించాలి**

**పారిశుద్ధ్య నిర్వహణ ప్రజారోగ్యం దిశగా నిత్యం అధికారులు వార్డుల లో పర్యటించాలి**

**జీవీఎంసీ ఉన్నతాధికారులతో నూతన మేయర్ సమీక్ష**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 28:**

నగర ప్రజలకు కల్పించవలసిన మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ ఉన్నతాధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన మేయర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో జీవీఎంసీ ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు అందించే మౌలిక వసతులపై , నగర అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. నగర మేయర్ మాట్లాడుతూ ప్రజలకు కల్పించవల సిన ప్రజారోగ్యం, వీధిలైట్లు, తాగునీరు మొద లైన వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారు లను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ ప్రజారోగ్యం దిశగా నిత్యం అధికారులు వార్డుల లో పర్యటించి పారిశుధ్య మెరుగుకు కృషిచేసి విశాఖ మరింత అభివృద్ధికి కృషి చేయాలన్నా రు. వేసవి దృష్ట్యా తాగునీరు పూర్తిస్థాయిలో ప్రజలకు అందించాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ తాగునీటి విభాగపు అధికారులను ఆదేశించా రు. జీవీఎంసీలో అనవసరపు అదనపు ఖర్చుల ను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సం బంధిత అధికారులను ఆదేశించారు. మంచి పాలన ప్రజలకు అందించేందుకు సూచనలు, సలహాలు అందించి సహకరించాలన్నారు. అధికారులు గీతలు, హద్దులు దాటి విధులు నిర్వహించరాదని సూచించారు. జీవీఎంసీ డాష్ బోర్డు, సిటీ ఆపరేషన్స్ సెంటర్ సమాచారం నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశిం చారు. ప్రతిరోజు వార్డులలో పర్యటిస్తానని మేయర్ తెలిపారు. ఇంతవరకు టెండర్లు తీసు కొని పనులు చేపట్టలేని వారిపై దృష్టి సారించి పనులు సకాలంలో జరిగేలా చర్యలు చేపట్టా లని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు .

సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా తాగునీటి విభాగానికి 8 కోట్లు మంజూరు అయ్యాయని వాటితో నీటి ట్యాంకులు, పైపులైన్ల మరమ్మత్తు లు, కొత్త బోర్లు ఏర్పాటు, పాత బోర్ల మరమ్మత్తు లు చేపడతామని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు కె.శివప్రసాదరాజు మేయర్ కు వివరించారు. వీధిలైట్లు నిర్వహణ లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. జీవీఎంసీ నిధులు వినియోగం లో ప్రత్యేక శ్రద్ధ చేపట్టాలన్నారు. ఇకపై నిత్యం వార్డుల్లో పర్యటిస్తానని మేయర్ అధికారులకు తెలిపారు. చలివేంద్రాలు పటిష్టంగా , పరిశుభ్రత తో నిర్వహించాలని ప్రధాన ఇంజనీర్ కు మేయరు ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, పిడి–యు.సి.డి పి.ఎమ్.స త్యవేణి, డిడిహెచ్ ఎమ్.దామోదర రావు, కార్యదర్శి బి.వి.రమణ, ఫైనాన్సు అడ్వైజర్ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజనీర్లు, సిటీ ప్లానర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక రాయబారం కార్యక్రమం ను జయ ప్రధం చెయ్యాలి...

- వి.ఆర్. ఎ ల జిల్లా అధ్యక్షుడు గురుగుబిల్లి ఈశ్వరరావు..



**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్ -28,** ఈ నెల 30వ తేదీ న కలెక్టరేట్ వద్ద సముహికరాయభారం కార్యక్రమం ను జయ ప్రథం చెయ్యాలని వి.ఆర్. ఏ ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం కురుపాం తహశీల్దార్ ఎం. రమణమ్మ కు అనుమతి పత్రం ను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన తమ డిమాండ్స్ :- 1 ) ప్రమోషన్లు అర్హతనుబట్టి (వి.ఆర్.ఓ./ అటెండర్ / నైట్ వాచ్‌మెన్/.డ్రైవర్లు). 2 ) పే స్కేల్ 3 ) నామిని వి.ఆర్.ఎ.లుగా పనిచెస్తున్నా వారిని రెగ్యులర్ వి.ఆర్.ఎ .గా గుర్తించాలనీ డిమాండ్ చేశారు. అలానే జిల్లాలో వున్నా వి. ఆర్. ఎ. అందరు పాల్గోని ఈ సామూహికరాయభారం కార్యక్రమమును జయప్రదం చెయ్యగలరని కోరారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవంటున్న ఎమ్మెల్యే వేగం మత్స్య లింగం.



**అనంతగిరి పెన్ పవర్, ఏప్రిల్ 28.** ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవంటున్న ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం సోమవారం ఆయన అనంతగిరి మండల కార్యాలయం సందర్శించారు. ఈ సందర్భంగా మండల ప్రజా ప్రతినిధులతో మరియు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ప్రజా ప్రతినిధులు మండలంలో జరుగుతున్న భూము ల ఆక్రమణలను ఎమ్మెల్యే దృష్టికి కొంత మంది గిరిజనులు తీసుకురాగా బీంపోలు పంచాయితీలో పరిధిలో అక్రమానికి గురైన ప్రభుత్వ స్థల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణ చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గిరిజన ప్రాంతంలో 1/70 చట్టం, పెసా చట్టాలను పూర్తిస్థాయిలో అమలు జరిగేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులు వలస పెరిగిపోతుందని ఈ విషయంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అరికట్టాలని భూ ఆక్రమణలను ఆపాలని అధికారుల సమక్షంలో అన్నారు. ఈ కార్యక్రమంలో అనంత గిరి జడ్పీటీసీ దీసరి గంగరాజు, ఎంపీపీ శెట్టి నీలవేణి, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు కొర్రా సూర్యనారాయణ, ఎంపీటీసీలు సర్పంచులు, నాయకులు మండల శాఖా అధికారులు పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యాలకు అభినందన సభ మండల విద్యాశాఖధికారి




**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 28:** చోడవరం మండలం లో గల 14 ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలలో ఇటీవల ప్రకటించిన పదో తరగతి పరీక్ష ఫలితాలు లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన 16 మంది విద్యార్థిని, విద్యార్థులను మండల విద్యాశాఖాదికారి వారి కార్యాలయం లో మండల విద్యాశాఖాది కారులు బి. పడాలదాస్, కె. సింహాచలం మరియు మండల విద్యాశాధికారి కార్యాలయ సిబ్బంది అభినందన సభ ఏర్పాటు చేసి విధ్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారులు మాట్లాడుతూ ఈ సంవత్సరం సాధించిన ఫలితాలు పై సంతృప్తి వ్యక్తం చేస్తూ విద్యార్థులు పట్టుదతో ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించారని,పిల్లల విజయాలలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని తెలిపారు. ఈ విజయాన్ని సాధించిన ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని, నిరంతరం చదువులో నూతన నైపుణ్యాలను అభ్యసిస్తూ ,వ్యక్తిత్వ వికాసాన్ని సాధిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. సాదారణ విద్యార్థులు చే సాధించిన అసాధారణ ఫలితాలు గా పేర్కొంటూ, ఈ విద్యార్థులను ముందుండి ఇంత మంచి మార్కులు సాధించడానికి కారణం అయిన ఉపాధ్యాయుల కృషి ని అభినందించుట జరిగింది. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, రవిశంకర్,శిరీషా, నాగలక్ష్మి,కె.వి.యమ్.నాయుడు,సరోజిని, భూలక్ష్మి, చంద్రిక, సత్యనారాయణ మరియు రమేష్ పాల్గొన్నారు.

## జల జీవన్ మిషన్ బోరు పనులను ప్రారంభించిన వైస్ ఎంపీపీ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 28:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సంకాడ పంచాయతీ చెలక వీధి గ్రామంలో జల జీవన్ మిషన్ ద్వారా మంజూరైన బోరు పనులను వైస్ ఎంపీపీ లోతా దేవుడు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు మామిడి కూర్మారావు, వార్డు సభ్యురాలు శిరీష, గ్రామస్తులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం అధికారుల దాడి వెనుక రాజకీయ హస్తం లేదంటారా.!

- భూమి ఆక్రమణ అని అధికారులు తేల్చాలి. ఒక వ్యక్తి కాదు
- తోటపల్లి నిర్వాసితులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం
- కమ్యూనిస్టులను తప్పు పట్టడం సరైనది కాదు
- సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు ఎం. కృష్ణమూర్తి...




**కురుపాం/ పార్వతీపురం , పెన్ పవర్, ఏప్రిల్-23.** రాజకీయ ఒత్తిడి కారణంగానే రెవెన్యూ అధికారులు పోలీసులు నిర్వాసితుల భూములపై బుల్డోజరుతో దాడి చేశారని సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు ఎం.కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం పార్వతీపురం స్థానిక సుందరయ్య భవనంలో పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం బంటువానివలస గ్రామంపై నిర్వాస్తులు నిర్మించుకున్న గోడలను చెట్లను చాలా అధ్వానంగా మండల తహసిల్దార్, పోలీసు యంత్రాంగం పూర్తిగా కూల్చివేసిన సంగతి అందరికీ తెలిసినదేనని, దానిని అడ్డుకునే ప్రయత్నం చేసిన నిర్వాసితులపై 107 కేసులు కూడా పెట్టడం జరిగిందని తెలిపారు. ఆ దాడిని ఖండిస్తూ సోమవారం భూ నిర్వాసితులందరూ కలెక్టర్ ఆఫీసు వద్దకు వెళ్లి విన్నవించుకున్న విషయం తెలిసినదే. జాయింట్ కలెక్టర్ బయటికి వచ్చి సమస్యను త్వరగా పరిష్కరిస్తామని హామీ కూడా అందించారని, ఇది ఇంతవరకు జరిగిన ఒక ప్రక్రియ అని అన్నారు. దీనిని ఒక వ్యక్తి సోమవారం కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తూ ఇది చట్టపరంగా న్యాయమైనదేనని, దీనిలో ఎమ్మెల్యే విజయచంద్ర ప్రమేయం ఏమీ లేదని అనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇంతకన్నా దౌర్భాగ్యమైన పరిస్థితి ఏమైనా ఉందా అని అన్నారు. నిర్వాసితుల భూమి కూల్చివేతపై ఎమ్మెల్యే పాత్ర ఉన్నదా లేదా అనేది ఎమ్మెల్యే ఖండించాల్సింది పోయి, ఒక సాధారణమైన వ్యక్తి ఖండించడమంటే ఆ వ్యక్తికి, అధికారులకు ఆత్మరక్షణకు మరో మార్గంలో బాగమేనని వివరించారు. అసలు అధికారులు ఆదివారం అయినప్పటికీ హుటా హుటిన నిర్వాసితుల నిర్మాణం కూల్చివేతకు అంత ఉత్సాహం వెనుక కారణం ఏమిటి, ఏ ఒక్క వ్యక్తి ఒత్తిడి లేకుండానే అధికారులు, పోలీసులు ఈ దారుణానికి పాల్పడ్డారా అని అన్నారు. ఇది ఈనాటి సమస్య కాదని, అధికారులు చెప్పినట్టు చాలా ఏళ్ల సమస్యగా తేర్చితే, ఆదివారం గుర్తు రావడం ఏమిటని, ఇంతకన్నా ముందు ఎప్పుడు గుర్తుకు రాలేదా అని అన్నారు. అధికారుల నిజాయితీని మేము గౌరవిస్తున్నామని, ఇదే నిజాయితీతో గడిచిన పదేళ్ల కాలంలో జిల్లాలో గల చెరువులు భూ కబ్జాలకు ఎన్ని గురైనవి, ఎన్నింటిని పరిష్కారం చేశారో బహిరంగంగా తెలపాలని అన్నారు. దేవునిబంధ, వరహాలగెడ్డ ఇలా అనేక రకాల గెడ్డలు మొత్తం కబ్జాలకు గురైన విషయం అధికారులకు తెలియదా, లేక రాజకీయ హస్తం ఉందన్న కారణంగా విడిచి పెట్టేశారా అని ప్రశ్నించారు. బంటువానివలసలో నిర్వాసితుల భూమి ఒక వ్యక్తి చెప్పినట్టు కబ్జాకగురైనట్లయితే, ఆనాటి ఎమ్మార్వో అధికారికంగా ఏ విధంగా పట్టాలను జారీ చేయగలరు, అది అబద్ధం అని రుజువు చేయగలిగితే, తోటపల్లి నిర్వాసితులకు ఇచ్చిన పట్టాలన్నీ కూడా అబద్ధమేన మరీ, దీనికి రాజకీయ అధికార నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది ఆక్రమణ అని ఎమ్మార్వో ఆర్డీవో కలెక్టర్ స్థాయి అధికారులు తేల్చి చెప్పాలే గాని ఈ భూమితో ఎటువంటి సంబంధం లేని ఒక వ్యక్తి చెప్పడం వెనుక రహస్యం లేదనే విషయం నమ్మశకం కానిదని అన్నారు. కమ్యూనిస్టులను తప్పుబడుతూ అనేక దుర్భస్లాడడం సమంజసం కాదని, ఆ వ్యక్తికి ఒక రాజకీయ నాయకుడు హక్కు ఇచ్చారనే విషయం స్పష్టంగా అర్థమవుతుందని తేల్చి చెప్పారు. ఒక తహసీల్దారు మండలంలో ఎవరైనా అక్రమంగా చెట్లను కూలగొడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, అంతే తప్ప అదే తహసిల్దారు ఏ చట్ట ప్రకారంగా చాలా ఆప్యాయంగా పెంచుకున్న మామిడి, కొబ్బరి, అరటి, సపోటా, జామ చెట్లను కుల్లగొడతారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన సంఘటన సందర్భంలో ఎమ్మార్వోకు ఆ భూమికి సంబంధించిన పట్టాలు చూపించినప్పటికీ పైనుంచి వచ్చిన రాజకీయ అధికారుల ఒత్తిడి కారణంగానే అది తప్పు అని తెలిసిన తప్పని పరిస్థితుల్లో కూలగొట్టడం తప్పలేదని, ఈ దారుణాతి పరిస్థితికి కారణమైన ఎమ్మార్వో, సంబంధిత అధికారుల పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు రాజకీయ నాయకుల అక్రమ పనులకు తలొగ్గి పని చేయొద్దని, దానివల్ల నష్టపోయేది అధికారులేనని, ఇప్పటికైన రాజకీయ నాయకుల కుట్రలను బట్టబయలు చేయాలని, రాజకీయ మోసపు మాటలకు బలికావద్దని విజ్ఞప్తి చేశారు. ఇది ఒక వ్యక్తి సమస్య కాదని, తోటపల్లి నిర్వాసితుల పోరాట ఫలితమని, దానిని అక్రమంగా అందుకునే ప్రయత్నం చేపడితే మరో తోటపల్లి పోరాటం జరగడం ఖాయమని తేల్చి చెప్పారు.

# ప్రతిభా పరిక్షకు అనూహ్య స్పందన





**వంగర పెన్ పవర్ఏప్రిల్ 28:** విజయనగరం కు చెందిన ఏపి ఇనిస్టిట్యూట్ ఆద్వర్యం లో సోమవారం వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ స్కూల్లో నిర్వహించిన ప్రతిభా పరీక్షకు అనూహ్య స్పందన లభించింది. రాజాం, రెగిడి, వంగర మండలాలకు చెందిన 4వ తరగతి నుండి 8వ తరగతి కి చెందిన సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్షలు అనంతరం ఫలితాలను ప్రకటించారు. ప్రతిభ చూపిన విద్యార్థులు .సీనియర్ విభాగం లో బుగత .దుర్గాప్రసాద్ పూసర్ల . మహిదర్,జూనియర్ విభాగములో బెవర డివిడ్ కుమార్ .బి దర్శిణి .గొండేల. డిసౌజ్ కె.వికాష్ తదితరులకు ప్రథమ, ద్వితీయ, బహుమతులు అందజేశారు . అనంతరం విద్యార్థులు కు నవోదయ, కోరుకొండ సైనిక్ స్కూల్, ఆర్.ఏం.ఏస్ మొ దలగు వివిధ రకాల పోటీ పరీక్షలకు సంబంధించి కెరియర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో %బ్రా% ఇనిస్టిట్యూట్ ఉపాధ్యాయులు శ్రావణ్ కుమార్ ప్రసన్నకుమార్ తిరుపతి వివేక్ మాస్టర్ మైండ్స్ ప్రిన్సిపాల్ .బి. ఈశ్వర రావు .కె.రమేష్ . వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల యజమాన్య సబ్యులు యం.నేతాజీ ఉపాధ్యాయులు హరిబాబు శంకరరావు విశాలాక్షి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయంలో కథలు ద్వారా పిల్లలకు మానసిక వికాసం అభివృద్ధి




**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 28:** చోడవరం శాఖ గ్రంధాలయం లో వేసవి విజ్ఞాన శిబిరం లో భాగంగా సోమవారం మొదటి రోజు పిల్లలకు కథలు చెప్పడం జరిగింది. ఈ రోజు నుండి ప్రతి రోజు ఈ యొక్క కార్యక్రమం లో విద్యార్థులకు కథలు ఆటలు చోడవరం గ్రంధాలయం లో జరగబడును అని. ఉదయం 8 గంటలనుండి11 గంటల వరకు నిర్వహిస్తారు అని ఈ అవకాశం ను అందరూ వినియోగించుకోవలసిందిగా గ్రంధాలయం అధికారిణి జి.తిరుమల కుమారి కోరారు. ఈ రోజు నుండి చోడవరం శాఖ గ్రంధాలయం లో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించినట్లు ఈ శిబిరం ఏప్రిల్28-2025నుండి జూన్ 6వ తేది 2025 వరకు జరుగును అని గ్రంధాలయం అధికారిణి తెలియజేశారు

## ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం పరిశీలకునిగ రాష్ట్ర హౌసింగ్






**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 28:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో పలు అభివృద్ధి పనులు శంకుస్థాపనకు తేది.02-05-2025 నాడు భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు విచ్చేస్తున్న సందర్భంగా జన సమీకరణ నిమిత్తం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు గారిని ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం పరిశీలకులుగా పార్టీ అధిష్టానం నియమించింది. ఈరోజు ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు గారి అధ్యక్షతన నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు గారితో పాటు బత్తుల తాతయ్య బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాతయ్య బాబు గారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ గారి సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. మన ఉంగుటూరు నియోజకవర్గం నుంచి అమరావతికి అత్యధిక సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేయాలని అన్నారు.

# నీటి సమస్యలు లేకుండా చర్యలు ఎమ్మెల్యే.





**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 28 :** కోటవీధి, గండి కాలనీ, శివాలయం వీధి లో లో 4 చేతి బోర్లు నీ శాంక్షన్ చెయ్యడం జరిగింది. వాటికి కొబ్బరి కాయ కొట్టి మొదలు చేసారు అతి త్వరలో పూర్తీ చేసి ప్రజలకు త్రాగు నీటి సమస్య ను పరిష్కారించే లా చేయాలని అధికారులకు ఆదేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు, గునురూ మల్లునాయుడు ,మండల పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడా. నాగ గంగాధర్,గునురూ పెదబాబు , సకురు కోటేశ్వరరావు ,దేవరపల్లి వెంకట అప్పారావు , మచ్చీరాజు , గండి మూర్తి ,ఎం పిటిసి చిన్న, నాయుడు , పప్పు శ్రీను ,ఎం డి ఓ ఆంజనేయులు ,ఈఓ నారాయణరావు ,సర్పంచి నూకలమ్మ,ఎంపిపి గాడి కాసులమ్మ , వార్డు మెంబర్ సంతోష్ , వార్డు మెంబర్ శేషు, దివ్య గారు, శివాలయం ఛైర్మన్ గునూరు సురేష్ ,గర్ల్స్ హై స్కూల్ ఛైర్మన్ గుమ్మల సత్తిబాబు ,ఎస్సి సెల్ అధ్యక్షులు మల్లిబాబు , పార్థు రాజు , బొబ్బిలి ఈశ్వరరావు , గండి నాయుడు .అలాగే చోడవరం పెద్దలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగినది.

# సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత





**గాజువాక పెన్ పవర్, ఏప్రిల్ 28:** జీవీఎంసీ 87వ వార్డ్ పరిధిలో నివాసం ఉంటున్న దుగ్గపు శ్రీలతకు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు సౌజన్యంతో రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం జగన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన 4,50,000 చెక్కు అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ కుటుంబంలో ఎవరైనా అనారోగ్యానికి పాలై వైద్య ఖర్చుల నిమిత్తం పెద్దకొడుకు గా ఆదుకుంటానని మాట ఇచ్చారని, ఆ మాట నిలబెట్టుకుంటూ హాస్పిటల్ ఖర్చు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సాయం అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, సీనియర్ నాయకులు డీవీ అప్పారావు, ప్రగడ దానయ్య, దుగ్గపు రాజేంద్ర ప్రసాద్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా చెరువుల్లో కబ్జాలను తొలగించండి..





- కబ్జాకు గురైన చెరువులు, గెడ్డలు, ప్రభుత్వ స్థలాలను రక్షించాలి
- పక్షపాతం లేకుండా ఆక్రమణలు తొలగించాలి
- చెరువుల్లో నిర్మించిన ప్రభుత్వ కార్యాలయాలు, రెవెన్యూ సిబ్బంది భవనాలను తొలగించాలి
- చెరువులను, ప్రభుత్వ స్థలాలను సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలి
- జిల్లా కలెక్టర్ ని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కురుపాం /పార్వతీపురం:పెన్ పవర్, ఏప్రిల్ -28:** పార్వతీపురంలో మన్యం జిల్లాలో జరిగిన కబ్జాలను తొలగించాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఓబిసి పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, పార్వతీపురం మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు, జిల్లా నాయకులు కోలా కిరణ్ కుమార్, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా కార్యదర్శి చుక్క చంద్రరావు తదితరులు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ను కలిసి పార్వతీపురం పట్టణంతో పాటు జిల్లాలో జరిగిన చెరువులు, ప్రభుత్వ స్థలాలు కబ్జాపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ కక్షలకు తావివ్వకుండా ఏ పార్టీ వారైనా ఎంతటి వారివైనా కబ్జాలు తొలగించాలన్నారు. చెరువులు, గెడ్డలు, ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురయ్యాయన్నారు. వాటిల్లో కొంతమంది అక్రమార్కులు పక్కా భవనాలు కూడా నిర్మించారన్నారు. బిళ్ళబంధ, దేవుడిబంధ, నెల్లిచెరువు, లక్ష్మ నాయుడు చెరువు, కోదువానిబంధ, లంకెల చెరువు, వరహాల గెడ్డ, సంఘం నాయుడు చెరువు, రాయబంధ, తమ్మి నాయుడు చెరువు, బోటువాని చెరువు, పాత్రుడు గారి కోనేరు, కొత్తచెరువు, గోప సాగరం తదితర చెరువులు దాదాపు ఆక్రమణకు గురయ్యాయన్నారు. వీటితోపాటు పట్టణంతో పాటు నలదిక్కులా ఉన్న ప్రభుత్వ స్థలాలు కూడా కబ్జాకు గురయ్యాయన్నారు. కాబట్టి వాటికి సర్వే చేయించి ఆక్రమణలను తొలగించాలన్నారు. రెవెన్యూ అధికారులు పనిగట్టుకొని ఒకరిద్దరివి తొలగించడం సరికాదని, అదేపనిగా అందరి కబ్జాలను తొలగించాలన్నారు. పక్షపాత ధోరణి లేకుండా అందరి ఆక్రమణలను తొలగించాలన్నారు. ముందు చెరువుల్లో నిర్మితమైనట్లు ఆరోపణలు ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, రెవెన్యూ సిబ్బంది భవనాలు తొలగించాలన్నారు. కళ్ళ ముందే ఆక్రమణలు జరుగుతున్న పట్టీ పట్టనట్లు వ్యవహరించే సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. చిత్తశుద్ధితో రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పార్వతీపురంలోని చెరువులు, గెడ్డలు, ప్రభుత్వ స్థలాలను రక్షించాలని కోరారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని అందజేశారు. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం తమ పార్టీ ఇంచార్జ్ బత్తిన మోహన్ రావు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు.

## ప్రతిపాదిత చెక్ డ్యామ్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్ 28 :** కొమరాడ మండలం చినఖేర్జల పంచాయతీ బట్టిమనుగివలస గ్రామంలోని వనకబడి గెడ్డ వాగుపై నిర్మించనున్న చెక్ డ్యామ్ స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్శనలో బోయలబండ ట్యాంక్, కనపల ట్యాంక్ మరియు పెద్ద ట్యాంక్ లకు అనుసంధానించే ప్రతిపాదిత చెక్ డ్యామ్‌తో కూడిన క్యాస్కేడ్ లింకేజీ వ్యవస్థపై నీటిపారుదల ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ క్యాస్కేడ్ వ్యవస్థ ద్వారా సుమారు 410 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని కలెక్టరుకు అధికారులు వివరించారు. ఆయకట్టు ద్వారా అధిక దిగుబడి, రాబడి వచ్చే పంటల నమూనాల గురించి స్థానిక రైతులతో కలెక్టర్ చర్చించారు. అలాగే వాణిజ్య పంటల ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. మరింత లాభదాయకమైన, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రైతులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో పార్వతీపురం డివిజన్ నీటి పారుదల శాఖ కార్య నిర్వాహక ఇంజినీర్ ఆర్. అప్పల నాయుడు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె. రామచంద్ర రావు, ఇతర ఇంజినీరింగ్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కిశోరి వికాసం మండల స్థాయి శిక్షకుల శిక్షణా కార్యక్రమం




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 28:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కిశోరి వికాసం మండల స్థాయి శిక్షకుల శిక్షణా కార్యక్రమాన్ని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా వేసవి సెలవులలో బాల బాలికలకు ప్రత్యేకమైన క్యాంపులు అంగన్వాడి కేంద్రాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, వారికి గుడ్ టచ్-బాడ్ టచ్, బాల్యవివాహాలను కలిగే నష్టాలు, భేటీ బచావో బేటి పడావో వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, బాలికలలో జీవన నైపుణ్యాలు మరియు వృత్తి విద్యను పెంపొందించడం ద్వారా ఉపాధి అవకాశాలు కనిపించటం, బాలికల హక్కులు చట్టాలపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. కిశోరి వికాసం కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల వద్దకు తీసుకొని వెళ్ళటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఏపిఎం సూర్యారావు, జీకే వీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్లు వలసమ్మ, మోహిని,రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ మ్యూజియం పనులు వెంటనే పూర్తి చేయాలి







- ఎస్టీ సెల్ చైర్మన్ డి వి జి శంకర్రావు

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 28:-** చింతపల్లి మండలం తాజంగి ట్రైబల్ మ్యూజియం సందర్శించిన ఎస్టీ సెల్ చైర్మన్ డి వీ జీశంకర్రావుమాట్లాడుతూ నిర్మాణ దశలో ఉన్నట్రైబల్ మ్యూజియం సందర్శించి వేగవంతంగా అధికారులు పనులు పూర్తి చేయాలని ఆదివాసి ప్రాంతాలైన అల్లూరి సీతారామరాజు గొప్ప వీరుడని ఆదివాసులకు అండగా ఉండి ఎంతోమందిపోరాటయోధులను తయారుచేసిన ఘనత అల్లూరి సీతారామరాజు అటువంటి ఈ ప్రాంతాలు ఎన్నో రంగాలలో అభివృద్ధికి ఈ యొక్క ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు ఈ యొక్క మ్యూజియం పూర్తి అయితే ఎంతోమంది ఈ ప్రాంత నిరుద్యోగులకు అవకాశాలున్నాయన్నారు

ఇప్పటికే మద్యంతరంగా నిలిపివేసిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను సూచించారు, మ్యూజియం క్యూరేటర్ శంకర్ నారాయణ వీలైన తొందర్లో పనులుపూర్తి చేయిస్తానని అన్నారు, చింతపల్లి ఏ టి డబ్ల్యూ ఓ జయలక్ష్మి ఎస్టీ కమిషన్ చైర్మన్ శంకర్రావు కు సన్మానించారు ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ సబ్ కలెక్టర్, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్లు పాల్గొన్నారు

## యువత విద్యా,ఉపాధి అవకాశాలు ను సద్వినియోగం చేసుకోవాలి..







- మన్యం జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి

**కురుపాం , పెన్ పవర్, ఏప్రిల్-28,** యువత చెడు మార్గాల్లో నడవకుండా ఉండేందుకు క్రీడలు దోహదం చేస్తాయని, విద్యా,ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని మన్యం జిల్లా ఎస్పి మాధవరెడ్డి అన్నారు. మండలంలో నీలకంఠాపురం ఎస్సై నీలకంఠరావు ఆధ్వర్యంలో గత 20 రోజులుగా జరుగుతున్న మెగా క్రికెట్ టోర్నమెంట్లో సోమవారం జరిగిన చివర మ్యాచ్లో గెలుపొందిన టీములకు బహుమతులు అందజేయడానికి ముఖ్య అతిథిగా పాల్గొని

విజితిగా నిలిచిన కొండవాడ జట్టుకు 10000 రూపాయలు ప్రైజ్ మనీ తో పాటు ట్రోఫీని, రన్నర్ గా నిలిచిన నీలకంఠాపురం జట్టుకు 5000 రూపాయలు ప్రైజ్ మనీ ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాధవరెడ్డి మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ లో భాగంగా యువత చెడు మార్గంలో నడవకుండా ఉండేందుకు క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్ లను పలు పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించడం జరుగుతుందని కావున యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం నీలకంఠాపురం పరిసర గ్రామాల్లో గల 500 మంది గిరిజన ప్రజలకు దుప్పట్లు, గొడుగులను, యువతకు వాలిబల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలకొండ డిఎస్పి రాంబాబు, సిఐ హరి, ఎస్సై పి. నారాయణరావు పోలీస్ సిబ్బంది ,యువత పాల్గొన్నారు.

## కె.కె రాజుకి శుభాకాంక్షలు తెలియజేసిన వైసీపీ శ్రేణులు.



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, ఏప్రిల్ 28 :** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులుగా నియమితులయిన కె.కె రాజు నిలి సీతమ్మధారలో గల క్యాంప్ కార్యాలయంలో నగరంలో పలువురు వైసీపీ నాయకులు వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో 55వార్డు నుండి దుప్పలపూడి శ్రీనివాసరావు, వై.సిద్దార్ధరాజు, ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, సొండి సురేష్, బద్రి, లక్ష్మీ, కరుణ, జామి దాసు, పోల రాజు, రవి, సతీష్, మోహన్ , 72వార్డు ఇంచార్జ్ వాసు, ఇతర వార్డుల నుండి రాధ, నాగమణి, బన్ను, సాయి, కళింగ వైశ్య యూత్ తదితరులు పాల్గొన్నారు.

## దామనపల్లి సచివాలయంలో ఆధార్ సేవలు

- పంచాయతీ కార్యదర్శి శివ నాగలక్ష్మి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 28:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీ కేంద్రంలో సచివాలయం వద్ద తాత్కాలిక ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని పంచాయతీ సెక్రెటరీ శివ నాగలక్ష్మి తెలిపారు. గత గ్రామసభలో పలువురు తాత్కాలిక ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని ఎంపీడీవోను కోరడంతో సోమవారం నుండి తాత్కాలిక ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నారని తెలిపారు. కావున పంచాయితీ పరిధిలో గల ప్రజలు ఆధార్ అప్డేట్,ఈకేవైసీ వంటివి చేయించుకోవలసిన వారు ఎవరైనా ఉంటే చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ శేఖర్,మహిళా పోలీసు భారతి తదితరులు పాల్గొన్నారు.

## "అంబికా బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం"పేరిట రాష్ట్రస్థాయిలో

- విశాఖలో "అంబికా బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం" ఏర్పాటుకు సన్నాహాలు
- సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్డాది ఉదయ కుమార్ ప్రకటన



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం,ఏప్రిల్ 28 :** విశాఖ నగరంలో "అంబికా బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం"పేరిట రాష్ట్రస్థాయిలో త్వరలో బ్రాహ్మణ సంఘం ఆవిర్భావం కానున్నది. ఈ మేరకు సంఘం ఏర్పాటుకు సంబంధించిన కార్యకలాపాలు సిద్ధమవుతున్నాయి. ఈ విష యాన్ని సంఘం రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ పాత్రికేయులు,బ్రాహ్మణ బంధు వడ్డాది ఉదయ కుమార్ సోమవారం మీడియాకు తెలియజేశా

రు. ఈసందర్భంగాఆయనమీడియాతోమాట్లాడుతూబ్రాహ్మణులసంక్షేమం,అభివృద్ధి, అదేవి ధంగా వారి సమస్యల పరిష్కారానికి ఈ సంఘా న్ని నూతనంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఉదయకు మార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడు తున్న సంక్షేమ పథకాలు,రుణ సదుపాయాలు తదితరఅంశాలుఎప్పటికప్పుడు బ్రాహ్మణుల కుతెలియజేయడమే తమ సంఘ ప్రధాన లక్ష్యమని ఉదయకుమార్ తెలియజేశారు. విశాఖ నగరంలో ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అలాగే యువతకు ఉద్యోగ అవకాశాలు,మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తమ సంఘం ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఉదయకుమార్ చెప్పారు. త్వరలోనే సంఘం రాష్ట్ర కార్యవర్గం ప్రకటన, సంఘం లోగో ఆవిష్కరణ ఉంటుందని ఉదయ కుమార్ మీడియాకు వివరించారు.సంఘం కా ర్యక్రమాలు గురించి,సంఘ సభ్యత్వ నమోదు, పూర్తి వివరాలు కోసం 8008129309 సంప్రదిం చవచ్చని వడ్డాది ఉదయకుమార్ పేర్కొన్నారు.

## మేయర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పీలా శ్రీనివాస రావు

హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన అనకాపల్లి ఎం.పీ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 28 :** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కు మేయర్ గా కూటమి అభ్యర్థి పీలా శ్రీనివాసరా వు నేడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్ల మెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్, హృద యపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటువంటి చారిత్రాత్మకమైన మార్పుకు దోహ దపడిన కార్పొరేటర్లు అందరికీ మరొకసారి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న పీల శ్రీనివా సరావు విశాఖ అభివృద్ధిలో కీలకమైన పాత్ర పో షిస్తారని వినూత్నమైన కార్యక్రమాలతో దేశం లోనే అత్యుత్తమ మున్సిపల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విశాఖపట్నంకు మంచి రోజులు మొదలయ్యాయి అని మరోసారి గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు,ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో విశాఖ నగరం అభివృద్ధి పథంలో మరింత ముందుకు దూసుకెళ్తుందని ధీమా వ్య క్తం చేశారు. మేయర్ పీలా శ్రీనివాసరావు నాయ కత్వంలో విశాఖపట్నం మరింత ఉన్నతంగా అ భివృద్ధి చెందాలని వైసీపీ పాలనలో గాడితప్పి న అభివృద్ధిని పట్టాలెక్కించాలని ఆకాంక్షించా రు.

## విద్య అభ్యాసం నేర్పిన మాస్టర్ కీ ఘన సత్కారం





**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 28:** మండలంలోని భోగాపురం గ్రామంలో1995-2010 విద్యార్థులు ఆత్మీయ కలయక ఈ కార్యక్రమంలో భాగంగా విద్య చెప్పిన ట్యూషన్ మాస్టర్ దొడ్డి. అచ్చం నాయుడు మాస్టర్ కి పూర్వ విద్యార్థులు అందరూ కలిసి సత్కరించారు సుమారు 15 బ్యాచ్ ల విద్యార్థులు అందరు ఒక దగ్గర కలవడం సంతోషం గా వుంది అని చిన్నప్పటి విషయాలన్నీ నేమరు వేసుకొని సంతోషంగా గడిపారు. ట్యూషన్ మాస్టారు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఇలా కలిసి తనను సత్కరించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని విద్యార్థులు అందర్నీ వారితో ఉన్న అనుభవాల్ని గుర్తుతెచ్చుకొని సంతోషించారు. విద్యార్థులందరూ ప్రతి విషయంలో ఇలాగే కలిసిమెలిసి ఉండాలని ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో 1995నుండి 2010 బ్యాచిల విద్యార్థులందరూ కలిశారు

## నాటు సారా విక్రయించినా,తయారు చేసిన కఠిన చర్యలు తప్పవు...

- ఎక్సైజ్ సి.ఐ. పి. శ్రీనివాస రావు..



**కురుపాం , పెన్ పవర్, ఏప్రిల్-28,**కురుపాం ఎక్సైజ్ సీఐ పి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిబ్బంది సోమవారం సాయంత్రం జియ్యమ్మవలస మండలంలో చినమేరంగి, గడసింగుపురం గ్రామాల్లో దాడులు నిర్వహించి 1000 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి 30 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకొని గరుగుబిల్లి రాజు అనే వ్యక్తి పై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా నాటుసారా అమ్మిన తరలించిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై జె. రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మేయర్ బాధ్యతలను చిత్త శుద్ధితో నెరవేరుస్తా

- పేదవారికి అందుబాటులో ఉంటూ ప్రజారోగ్యా నికి ప్రాధాన్యతే ధ్యేయం
- నగర మేయర్ పీలా శ్రీనివాసరావు.



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఏప్రిల్ 28 :**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు కూటమి అభ్యర్థిగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు మేయరుగా ఎంపిక చేసి తనకు కీలక బాధ్యతలను అప్పచెప్పారని నగర మేయర్ గా ఎన్నికైన పీలా శ్రీనివాసరావు అన్నా రు. సోమవారం నగర మేయరుగా బాధ్యతలను స్వీకరించిన అనంతరం జీవీఎంసీ ప్రధాన కార్యా లయంలోని సమావేశం మందిరంలో పాత్రికే యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా నగర మేయర్ మాట్లాడుతూ మా తండ్రిగారై న పీల మహాలక్ష్మి నాయుడు బడుగు బలహీన వర్గాల ప్రజల కొరకు పనిచేసేవారని ఆయన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడు అప్పగించిన మేయర్ బాధ్యతలను చిత్త శుద్ధితో నెరవేరుస్తానని, ముఖ్యంగా పేద ప్రజలకు నిత్యం అందు బాటులో ఉంటూ ప్రజారోగ్యానికి ప్రాధాన్యతను ఇస్తానని, తక్కువ కాలంలో వచ్చిన ఈ పదవిని దాని విలువలను మరింత పెంచుతానని, ప్రతి ఇంటికి తాగునీరు సకాలం లో అందించేందుకు కృషి చేస్తానన్నారు. నగర అభివృద్ధి విషయం లో ఒక ప్రణాళిక ప్రకారం వెళ్తూ ప్రజల ఇబ్బం దులను తెలుసుకుని వారికి అవసరమైన మౌలి క వసతులు కల్పించేందుకు, సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తానని, పారిశుద్ధ్యం, వీధిలైట్ల నిర్వహణ విషయం లో అధిక ప్రాధా న్యత ఇస్తానని తెలిపారు.కూటమి ప్రభుత్వంలో మహా విశాఖపట్నం నగర పాలక సంస్థకు మేయ ర్ గా ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి, రాష్ట్ర ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ కు మరియు విశాఖపట్నం లోక్ సభ సభ్యులు, విశాఖ శాసనసభ్యులు, శాసనమం డలి సభ్యులు, కూటమి కార్పొరేటర్లకు కృతజ్ఞత లను తెలియజేశారు.తదుపరి పాత్రకేయుల సమావేశం అనంతరం నగర మేయరు పీలా శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఉప సభాప తి రఘురామ క్రిష్ణం రాజు, మాడుగుల శాసన సభ్యులు బండారు సత్యనారాయణ ను ప్రభు త్వ అతిథి గృహం లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి కృతజ్ఞతలు తెలిపారు.

# దేశీయ విత్తనాల వారసత్వ సంపదను కాపాడుకోవాలి





**ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకర్రావు**

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 28 :-** ఆదిమ విత్తన సంపత్తిని కాపాడుకుందాంభవిష్యత్తు తరాలకు ఆస్తి మన విత్తన సంపత్తి డాక్టర డివిజి శంకర్రావు, చైర్మన్ఆంధ్రప్రదేశ్

దేశీయ విత్తనాల వారసత్వ సంపదను కాపాడుకోవాలి అని కోరారు. సిఫా, వాసన్, ఆర్ ఆర్ ఎ ఎన్ సంస్థల ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా లోని చింతపల్లి మండలంలోని లమ్మసింగిలో అంతర్జాతీయ ఆదిమ విత్తనాలు పండుగ సోమవారం నిర్వహించిన అనంతరం ఆయన అయిదు వందల విత్తనాలతో సిఫా నిర్వహించిన ప్రదర్శనను తిలకించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఆదిమ విత్తన సంపత్తినికాపాడుకుందామన్నారు. భవిష్యత్తు తరాలకు ఆస్తిగా మన విత్తన సంపత్తి మనమే కాపాడుకోవాలి అని కోరారు. పంచాయతీ పరిధిలో 12 గ్రామాలను భారత దేశీయ విత్తనాల గ్రామాలుగా (ఇండియన్ ఇండీ జీనియస్ సీడ్ విలేజెస్) తీర్చిదిద్దే కార్యక్రమం అభినందనీయం అన్నారు. ఇంతవరకూ రసాయన ఎరువులు, రసాయన క్రిమి సంహారకాలు, రసాయన కలుపు తీత ముందులు వేయకుండా కాపాడిన స్వచ్ఛమైన భూమిని భవిష్యత్తు తరాలకు వారసత్వ సంపదగా అందించేందుకు కృషి చేయవలసిన బాధ్యత మన అందరి మీదా ఉంది అన్నారు. విత్తన గ్రామాలు అభివృద్ధి చేయడానికి, ప్రకృతి ఆధారిత పంటలు పండించే విషయంలో తాను పూర్తి స్థాయిలో సహకరిస్తానన్నారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆంధ్రా యూనివర్సిటీ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ రాజు

మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం మొదలైన పదివేల సంవత్సరాలు కిందటి కాలం లోని విత్తనాలు దేశంలోని అన్ని మారుమూల ప్రాంతాల్లో నుంచి సేకరించి ఇక్కడ గ్రామాల్లో నాటి పెంచడం అభినందనీయం అన్నారు. 500 రకాలకు పైగా విత్తనాలు సేకరించడం, వాటిని తిరిగి పెంచడం, వాటి నుంచి తిరిగి విత్తనాలు ఉత్పత్తి చేయడం వెనుక ప్రతి ఒక్కరి కృషి చాలా గొప్పది అని చెప్పి కొనియాడారు. ప్రధానంగా వరి, చిరు ధాన్యాలు, పప్పు ధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలు, కందమూలాదులు, పండ్లు జాతి మొక్కలు, ఔషధ గుణాలు కలిగిన మొక్కలు తీసుకుని వచ్చి నాటి పెచడం చాలా అభినందించాల్సిన అంశం అన్నారు.

ఈ కార్యక్రమంలో చింతపల్లి తహసిల్దార్ రవికుమార్, అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఎపి బయోడైవర్సిటీ బోర్డు ప్రాంతీయ సమన్వయకర్త జానకీరావు, నీతీ అయోగ్ ప్రతినిధులు నారాయణ రెడ్డి, చైతన్య రెడ్డి, సిఫా సంస్థ సిఇఒ డాక్టర్ శశిప్రభ. వాసన్ అసోసియేట్ డైరెక్టర్ సన్యాసి రావు, హీఫర్ ఇంటర్నేషనల్ ప్రోజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ సునీత, ఆర్ ఆర్ ఎ నెట్వర్క్ ప్రోజెక్ట్ కోఆర్డినేటర్ ఎం లీలావతి, సంజీవని సంస్థ ప్రతినిధి దేవుళ్ళు, గ్రీన్ క్లైమేట్ టీం ప్రతినిధి జెవి రత్నం తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆంధ్రా, ఒడిస్సా రాష్ట్రాల నుంచి పలువురు ఆదివాసీలు తాము పండించిన విత్తనాలతో పాల్గొన్నారు.



## విద్యా ప్రదాత “వాసుపల్లి గణేష్ కుమార్






**పేద విద్యార్థికి రూ. 10,000 ఆర్థిక సాయం**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 28 :**అన్ని దానాలలో విద్యాదానం ప్రధానమైనది. ప్రజా సేవకుడిగా ఒకపక్క కనిపించే మాజీ ఎ మ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ విద్యా ప్రదా తగా ఎంతోమంది పేద విద్యార్థులకు చేయూత నందించడంలో ఆదర్శంగా నిలుస్తున్నారు. 27వ వార్డుకు చెందిన పందిరి ఆశిష్ కు కాలేజీ ఫీజు నిమిత్తం రూ.10,000 లు సొంత నిధులతో నగదును అందజేశారు. ఆశీలమెట్ట కార్యాల యంలో సోమవారం ఉదయం 27వ వార్డు అధ్యక్షుడు సర్వేశ్వర రెడ్డి, వైసీపీ అధ్యక్షుడు సహాయంతో వాసుపల్లి గణేష్ కుమార్ ని కలిశా రు. పేద ప్రజలను ఆదుకోవడంలో ఆపద్బాం ధవుడిగా, విద్యార్థులకు విద్యా ప్రదాతగా సేవలందించే వాసుపల్లి గణేష్కుమార్ తనదైన శైలిలో స్పందించి తక్షణమే 10,000 నగదును ఆర్థిక సాయం చేశారు. మంచి ఉన్నత స్థాయికి ఎదిగి, పదిమందికి సహాయం అందించాలని వాసుపల్లి గణేష్ కుమార్ ఆ విద్యార్థికి ప్రోత్సా హం అందించారు. ఆరోగ్య ప్రదాతగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ యొక్క పేద లకు అందిస్తే.. ఆయన వారసుడిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని ఫీజు రియంబర్స్మెంట్లు, మెడికల్ కళాశాలలు నిర్మాణం, అమ్మఒడి పేరుతో లక్ష లాదిమంది తల్లులకు రూ.15000 అందించిన వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన



కూటమి ప్రభుత్వం విద్య, వైద్యం, ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమయిందని దుయ్యబట్టారు. కనీసం సూపర్ సిక్స్ లో ఒక పథకాన్ని కూడా అమలు చేయలేని చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు అబ ద్దాల హామీలతో అందలం ఎక్కారని విమర్శిం చారు. అడ్డదారుల్లో విశాఖ నగర మేయర్ స్థా నాన్ని కైవసం చేసుకొని విజయోత్సవ సంబరా లు నిర్వహించుకోవడం సిగ్గుచేటు అన్నారు. కార్యక్రమంలో27 మాజీ కార్పొరేటర్ పద్మనాభం అమ్మాజీ, 30 వార్డు ఇంచార్జి దశమంతల చిన్ని, సౌత్ ఎస్సీ సెల్ ఆకుల శ్యామ్, నారాయణ మూర్తి, చింతకాయల వాసు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న.కొనుసు వారి కుటుంబం.





**గుమ్మలక్ష్మీపురం ఏప్రిల్ 28. పెన్ పవర్.** తండ్రికి తగ్గ వారసులు.స్వర్గీయులు శ్రీ.కొనుసు. పెంటయ్య. ఈయన అంటే ఈ లోవముఠా లో ఎవరికి తెలియని వారులేరు. ఆయన వారసులే. కొనసు తిరుపతిరావు. కే.టీ.అర్. వొకేషనల్ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్. మరియు కొనసు శ్రీనివాసరావు. హిందీ ఉపాధ్యాయులు.స్వర్గీయులు. కొనుసు ఫకీర్ రాజు. కొనసు చిన్ని కృష్ణ. కొనసు సింహాచలం.మరియు కుమార్తె పద్మావతి.లు విరు తండ్రి అడుగుజాడల్లోనే నడుచుకుంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం చేస్తుంటారు.

వివరాల్లోకి వెళితే. గుమ్మలక్ష్మీపురం మండలం రేగిడి గ్రామంలో గత నాలుగు రోజులుగా శ్రీశ్రీ సింగారి సారమ్మ జాతర మహెూత్సవంలో.ఆదివారం నాడు.కొనుసు వారి కుటుంబం. ఆధ్వర్యంలో.పేదలకు వృద్ధులకు ఎమ్మెల్యే పి.ఎ అడ్డాకుల సన్యాసి నాయుడు. చేతుల మీదగా దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా. కొనుసు తిరుపతిరావు మాట్లాడుతూ.

శ్రీశ్రీ సింగార సారమ్మ జాతర సమక్షంలో. వృద్ధులకు పేదలకు. దుప్పట్లు పంపిడి చేయడం ఎంతో ఆనందకరంగా ఉందని అలాగే ఎమ్మెల్యే పి.ఎ సన్యాసినాయుడు మా ఆహ్వానాన్ని గౌరవించి సింగారి సారమ్మ దర్శనముకు వచ్చి మా కార్యక్రమంలో పాలుపంచుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు. చాలా సంతోషకరమని ఆయన అన్నారు.మరియు గ్రాస్తులు. జాతరకు వచ్చిన ప్రజలు కూడా ఎంతో సహకరించారని. ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేస్తూ మీ ఆశీస్సులతో. ముందుకు వెళ్తామని ఆయన అన్నారు.

అలాగే కొనుసు శ్రీనివాసరావు మాట్లాడుతు. జాతర ముగింపు కార్యక్రమంలో. వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం. ఆనందకరంగా ఉందని. అలాగే మా గ్రామ పెద్దలు యూత్ ఈ కార్యక్రమాన్ని సహకరించి విజయవంతం చేసినందుకు నా యొక్క ధన్యవాదాలు అని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సన్యాసినాయుడు మాట్లాడుతూ. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా సంతోషకరమని. మన గిరిజనులో కూడా మానవత్వం ఉన్న వ్యక్తులు ఉన్నారన. దానికి నిదర్శనమే ఈ కొనుసు వారి కుటుంబమని. ఆయన కొనియాడారు. అలాగే ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేటప్పుడు ఎటువంటి పార్టీ విభేదాలు.లేకుండా అలాగే రాకుండా.ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసే వారికి మనందరం సహకరించాలని. గ్రామస్తులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి. గ్రామ పెద్దలు. నిమ్మక మోహన్ రావు. తిరుపతిరావు కృపారావు.పకిరాజు.అలాగే పోస్ట్ మాస్టర్ తిరుపతిరావు. తైకొండ చీఫ్ కోచ్. ఎస్.కె సయ్యద్ అలీ. కొనుసు కుటుంబ సభ్యులు. మరియు రేగిడి గ్రామ యూత్ కమిటీ.బూతు ఇంచార్జిలు. శంకరరావు. పురుషోత్తం.తదితరులు పాల్గొన్నారు.

## పది ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

- సప్లిమెంటరీ పరీక్షలకు సన్నద్ధం చేస్తున్న ఉపాధ్యాయులు
- ఏటిడబ్ల్యూఓ జయ నాగ లక్ష్మి





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 28:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు సప్లమెంటరీ పరీక్షలకు సన్నద్ధం చేస్తూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు ఏటిడబ్ల్యూఓ జయ నాగలక్ష్మి తెలిపారు. సోమవారం నుండి శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయని, బాలికలకు జీకే వీధి బాలికల ఆశ్రమ పాఠశాల, బాలురుకు గూడెం కాలనీలో గల పాఠశాలలో శిక్షణ తరగతుల నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. తొలి రోజు 60 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు.

## పనసకాయ లోడుతో బొలెరో వాహనం బోల్తా

- త్రుటిలో తప్పిన పెనుప్రమాదం.
- ఒడిస్సా రాష్టానికి చెందిన వాహనముగా స్థానికులు వెల్లడి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 28.**మండలంలో గల దోడి పుట్టు పంచాయతీ రాంపుట్టు గ్రామ సమీపంలో గల ఘాటిలో ఒడిస్సా రాష్ట్రానికి చెందిన పనస లోడుతో బొలెరో పికప్ వాహనం సోమవారం బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిస్సా రాష్ట్రం నుంచి పనసకాయల వ్యాపారస్తులు రాంపుట్టు గ్రామంలో పనస కాయలు కొనుగోలు చేసి వాహనములో లోడు చేసుకుని తిరుగు ప్రయాణంలో ఘాటి దగ్గర బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తా పడిందన్నారు. ప్రమాద జరిగిన సమయంలో వాహనం మీద ఏడుగురు ఉన్నారని, ఘటనలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని, తృటిలో పెను ప్రమాదం తప్పిందని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# డ్రైనేజీ లేక రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు - పట్టించుకోని అధికారులు

- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు, వాహనదారులు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 28.** డ్రైనేజీ లేక రహదారి పొడవునా కుళాయి నీరు చేరి కాలు సైతం పెట్టడానికి వీలులేని విధంగా మురుగు తయారవుతున్నా అధికారులలో చలనం రావటం లేదు. మండలంలో గల కుమడ పంచాయితి కేంద్రంలో మూడు రోడ్ల కూడలి వద్ద డ్రైనేజీ లేక రోడ్డుపై కుళాయి నీరు ప్రవహిస్తుండటంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అయితే ఈ విషయమై పలుమార్లు పంచాయతీ అధికారులకు తెలియజేసినప్పటికీ కనీసం స్పందించడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై పోతున్న నీటితో రోడ్డు బురద మయంగా మారి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, ఈ మార్గంలో పదుల సంఖ్యలో రోజు వాహనాలు తిరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాలకు నిలయంగా మారిందని గ్రామస్తులు తెలిపారు. రోడ్డుపై నీటి ఉండటం వల్ల దోమలు వ్యాప్తి చెందుతున్నాయని, రహదారి మొత్తం బురద మాయంగా మారి తీవ్ర అవస్థలు పడుతున్నట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో డ్రైనేజీ నిర్మించాలని గ్రామస్తులు మఠం గున్నిపడాల్, తిరుపతి పడాల్, ఆనందరావు, రమేష్, జగదీష్ తదితరులు కోరుతున్నారు.

## విశాఖ నగర మేయరుగా పీలా శ్రీనివాసరావు

# అధికారికంగా ప్రకటన

- విశాఖ జాయింట్ కలెక్టర్, ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్ అశోక్







**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 28 :** మహా విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా పీలా శ్రీనివాసరావు ఎన్నికయ్యారని విశాఖ జాయింట్ కలెక్టర్, ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్ అశోక్ పేర్కొన్నారు. ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకా రం మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ ఎన్నిక సోమవారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమా వేశం నిర్వహించి మేయర్ ను ఎన్నుకోవడం జరిగింది. జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మాట్లాడుతూ జీవీఎంసీ మేయర్ గా పీలా శ్రీనివాసరావు ఎన్నికయ్యారని తెలిపారు. ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం జీవీఎంసీ మేయర్ ఎన్నికలకు సంబంధించి కూటమి అభ్యర్థిగా బి-ఫారమ్ టికెట్ 96 వార్డు కార్పొరేటర్ పీలా శ్రీనివాస్ సమర్పించారని, పీలా శ్రీనివాసరావు ను మేయరు అభ్యర్థిగా విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ప్రతిపాదించగా, ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు బలపరిచారని, ఎక్స్ అఫీషియో సభ్యులు, కార్పొరేటర్లు మొత్తం 73 మంది హాజరు కాగా మేయర్ ఎన్నికకు సరిపోయిన కోరం ఉన్నందున మరో అభ్యర్థి పోటీలో లేనందున మేయర్ గా పీలా శ్రీనివాసరావు ఎన్నికైనట్లు ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్ అశోక్ ప్రకటించారు. అనంతరం మేయరుగా పీలా శ్రీనివాసరావు చే ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి ప్రమాణా స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కూటమి శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, వంశీ క్రిష్ణ శ్రీనివాస్ యాదవ్, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేష్ బాబు, పి.గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మాజీ శాశనసభ్యులు మరియు జివిఎంసి ప్రత్యేక ఆహ్వానితులు పీలా గోవింద సత్యనారాయణ, వి.ఎమ్.ఆర్.డి.ఎ చైర్ పర్సన్ ప్రణవ్ గోపాల్, కార్పొరేటర్లు, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు, అధికారులు, సిబ్బంది నూతన మేయర్ కు పుష్ప గుచ్చాలు అందించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# విసిగి వేసారిన హృదయాలకు అండగా "ప్రత్యాషా"






- విరిగిన మనసు, విడిపోయిన కుటుంబాలు కష్టాలు కన్నీళ్లు
- చిత్రమైన జీవితానికి కలహించే కట్టుబాట్లు, కడతేరిన ఘటనలు
- విలువైన జీవితంలో విలువలు లేని సమస్యలకు పరిష్కార వేదిక "ప్రత్యాషా" బృందం
- సిస్టర్ ఇంచార్జ్ అడ్వకేట్ నిర్మల మ్యాథ్యూస్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఏప్రిల్ 29:** విశాఖపట్నం ఆరిలోవ విశాఖ మరియా మ్యూచువల్ ఎయిడెడ్ కోపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ (అమెరికన్ హాస్పిటల్) సుమారు 5000 పైబడి ఉన్న గ్రూప్ సభ్యులు గల సొసైటీ గత 35 సంవత్సరాలుగా ఆరిలోవ మరియు నగర పరిధిలో విస్తరించి ఉన్న అతిపెద్ద మహిళ సమైక్య. ఆరిలోవ ఆవిర్భావం నాటి నుండి ఈ సొసైటీ గ్రూపు సభ్యులను క్లస్టర్లుగా విభజించి వారి వ్యక్తిగత అవసరాలను తీరుస్తూ కుటుంబ సమస్యలను పరిష్కరిస్తూ అనేక కుటుంబాలలో వెలుగును నింపిన సొసైటీ విశాఖ మారియా మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ. ఇక్కడ ప్రజలకు వాడుక భాషలో అమెరికన్ హాస్పిటల్ అంటేనే అందరికీ తెలుస్తుంది అలాంటిది ఇక్కడ ఉన్న సొసైటీలో పలు ప్రాంతాలు కొమ్మాది మొదలుకొని వన్ టౌన్ ఏరియా జాలర్పేట ప్రాంతాల్లో సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా మహిళలకు యువతకు,ట్రాన్స్ జెండర్లు కొరకు ఎన్నో కార్యక్రమాలు రూపొందిస్తూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తూ అనేక కార్యక్రమాలు సిస్టర్ నిర్మల ద్వారా నిర్వహిస్తూ ఉన్నారు. అంతేకాకుండా 56 మంది మహిళలు జిల్లా కోర్టులో పారా లింగల్ వాలంటరీ ట్రైనింగ్ పొందారు.గృహహింస చట్టం, రైట్ టు ఫుడ్,ఇన్ ఇన్ఫర్మేషన్ వంటి చట్టాలు నేర్చుకుని ఆరిలోవ పరిసర ప్రాంతంలో అంగన్వాడి మధ్యాహ్న భోజన పథకం వంటివాటిని మానిటరింగ్ చేయడం ద్వారా అన్యాయాన్ని ప్రశ్నించడంతోపాటు,అవి సరిగా పనిచేస్తున్నయా లేదో పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యంగా 11 మంది సభ్యులతో "ప్రత్యాషా"బృందాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో కుటుంబ తగాదాలు చిన్నచిన్న విషయాలకు విడిపోయి కోర్టుకు వెళ్లి డైవర్స్ తీసుకోవడం లేదా కొన్ని సందర్భాల్లో విడివిడిగా బ్రతుకుతున్న బ్రతుకుతున్న వారిని వారి పిల్లల భవిష్యత్తు పాడైపోయి చదువులు దెబ్బతిన్న తింటున్న సందర్భాల్లో అటువంటి వాళ్లను,చిన్నచిన్న తగాదాలకు పోలీస్ స్టేషన్కు వెళ్లకుండా ప్రత్యేక బృందం వారికి కౌన్సిలింగ్ ఇవ్వడంసమస్యలు పరిష్కరించడంజరుగుతుందనీ .గత 15 సంవత్సరాలలో దాదాపు 200 కుటుంబాలను కలపడం జరిగిందని కుటుంబ తగలదులే కాకుండా ఆస్తి తగాదాలు,యువతకు కౌన్సిలింగ్ వంటి నిర్వహిస్తూ యువతను చెడు దారిని పడకుండా మత్తు బానిసలు కాకుండా టీమ్ మెంబర్స్ ఎంతో సహృదయంతో ఎటువంటి స్వార్థం లేకుండా స్వచ్ఛందంగా వారి సమయాన్ని వెచ్చిస్తున్నారని సంస్థ అభివృద్ధికి వీరు ఎంతో సహాయపడుతున్నారని సిస్టర్ నిర్మల తెలియజేశారు. ఆరిలోవ అమెరికన్ హాస్పిటల్ లో విశాఖ మారియా మ్యూచువల్ ఎడిట్ కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సిస్టర్ నిర్మల మాట్లాడుతూ ప్రత్యాషా బృందం ద్వారా విడిపోయిన కుటుంబాలను కలిపి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్నామని, రక్త జీవితం ద్వారా ఆశా ఆత్మవిశ్వాసం గౌరవం మర్యాదలు ఆనందము శాంతి సంతోషాలు వారి కుటుంబాల్లో కనిపిస్తున్నాయని కష్టాలు సంక్షేమంలో ఉన్నవారికి కుటుంబ విభేదాలు గృహహింస విడిపోయిన కుటుంబాలు మహిళలు పిల్లలు యువత కౌన్సిలింగ్ ఇతర సంక్షోభ సమస్యల పరిష్కారం ఈ ప్రత్యాషా పరిష్కారానికి కృషి చేస్తున్నాయని, ప్రత్యక్ష ప్రభుత్వం అందుబాటులో ఉన్న ప్రదేశాలు సైన్స్ కాన్వెంట్ ఆరిలోవ వి ఎం ఎం ఎ సి ఎస్ భవనం సెక్టార్ 3 ఆరిలోవ లో సంప్రదించవచ్చునని, అనేకమందికి బాసుడుగా నిలుస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యక్ష సేవలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని అవసరం కోసం 08912958068 మరియు 9063286480 నెంబర్లకు సంప్రదించవచ్చునని ఆమె తెలియజేశారు.ప్రత్యాషా బృందం చేపట్టిన కార్యక్రమాలలో పాల్గొని వారి సమస్యలు పరిష్కరించుకున్న కుటుంబాలు పాల్గొని ప్రస్తుత పరిస్థితులను వివరించారు. కార్యక్రమంలో ప్రత్యాషా బృందం,విశాఖ మారియా మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షురాలు జి ఇందిర. సభ్యులు బి పద్మ.ఆర్ వరలక్ష్మి.పి కోటమ్మ.డి పద్మకుమారి.ఇమంది లక్ష్మి. ఎస్ రంగమ్మ.డి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# మే' డేను జయప్రదం చేయండి

**- సిఐటియు మండల కార్యదర్శి కె.శంకర్ రావు.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 28.** మే' డే ను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అమెరికాలోని చికాగో నగరంలో కార్మికుల రక్తంతో తడిసిన పోరాట దినోత్సవం ' అంతర్జాతీయ కార్మిక దినోత్సవం' సందర్భంగా వచ్చే నెల 1వ తేదిన ముంచింగిపుట్టులో జరిగే 'మే' డేను కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. మండల కేంద్రంలో కల్యాణ మండపం వద్ద సోమవారం సిఐటియు నాయకులు, గిరిజన సంఘం నాయకులు సమావేశం నిర్వహించమన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక కార్మిక హక్కులు, చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని అందుకు అనుగుణంగా నాలుగు లేబర్ కోడ్ అమలు చేయాలని ప్రయత్నం చేస్తుందన్నారు. భవిష్యత్ లో లేబర్ కోడ్ లు అమలైతే కార్మిక సంఘాలకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని, కార్మికుడు స్వేచ్ఛగా పని చేసే పరిస్థితి ఉండదన్నారు. ఇప్పటికే రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగపోవడంతో అనేక మంది కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రధాని నరేంద్రమోడీ అమలు చేస్తున్న విధానాలతో కార్మికుల బతుకులు మరింత దిగజారుతోందన్నారు. మోదీ అవలంబిస్తున్న విధానాలే రాష్ట్రంలో తెలుగుదేశం, వైఎస్సార్సీపీ, జనసేన పార్టీలు వంత పలకడం బాధాకరమన్నారు. మేడే స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటితంగా పోరాటాలు చేయాలని, మే 1న మండల కేంద్రంలో జరిగే మేడే కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొనాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులతో పాటు గిరిజన సంఘం నాయకులు పి.భీమరాజు, కె.త్రినాథ్, ఎంఎం శ్రీను, ఎస్.పార్వతి, చెల్లమ్మ, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పిర్యాదు తీసుకోవాలి.




### ప్రతి సోమవారం నిర్వహించే పబ్లిక్ గ్రీవెన్సీ పూర్తిగా నిర్వహించాలి.

### ఆదివాసీ గిరిజన సంఘం.

**అరకులోయ పెన్ పవర్ 28:** అరకులోయ మండల మండల అభివృద్ధి కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదులు ప్రజా పరిష్కార వేదిక యధావిధిగా నిర్వహించాలని గిరిజన సంఘం నాయకులు సోమవారం ఒక పత్రిక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి గత్తుం బుజ్జి బాబు మాట్లాడుతూ బొండం పంచాయతీ కొత్తవలస గ్రామంలో ప్రభుత్వం వారు జల్ జీవన్ మిషన పథకం కింద ఏర్పాటు చేసిన బోరు కొన్ని నెలలకే పూర్తి మరమ్మత్తులకు గురైంది.దింతో గ్రామంలో త్రాగు నీటి ఎద్దడి ఏర్పడింది. గ్రామంలో త్రాగు నీటికి వేరే మార్గం గ్రామ చివారులో ఉన్న ఊట గెడ్డలో పైపు పెట్టి అందులో పట్టుకొని త్రాగుతున్నారు. గ్రామంలో త్రాగు నీటి బోర్ మరమ్మత్తులకు గురవడంతో గ్రామస్తులు త్రాగునిటీకి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్తులు తమ సమస్యలతో ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయంలో రావడంతో గిరిజన సంఘం నాయకులు, గ్రామస్తులు పబ్లిక్ గ్రీవెన్సులో పిర్యాదు చేయడానికి వెళితే అప్పటికే గ్రీవెన్సు కార్యక్రమన్ని ముగింపు చేసి అధికారులు బయటకు వెళ్లి పోయారు. గిరిజన ప్రాంతంలోని మారు మూల గ్రామాల ప్రజాలు మండల కేంద్రానికి దూరంలో రోడ్డు,రవాణా సౌకర్యం లేక జీవిస్తున్నారు. తమ వ్యక్తిగత ఉమ్మడి సమస్యలు పబ్లిక్ గ్రీవెన్సు లో తెలియ జేయడానికి రావాలంటే చాలా సమయం పడుతుంది. ఉదయం నుండి ఒంటి గంట వరకు ఒంటి పూట గ్రీవెన్సు నిర్వహించడం వలన ప్రజాలు ఆ సమయానికి చేరుకోలేకపోతున్నారు,పూర్తి రోజు గ్రీవెన్సు నిర్వహించాలి సమావేశానికి అన్ని శాఖల అధికారులు పాల్గొవాలి. ప్రభుత్వం నిర్వహించే పబ్లిక్ గ్రీవెన్సులు గొప్పలు చెప్పుకోవడానికి పరిమితం కాకుండా గ్రీవెన్సుల్లో పెట్టు కున్న అర్జీలను పాలో చేసి సమస్యలు పరిష్కరానికి అధికారులు కృషి చేయాలి. తక్షణమే బొండం కొత్తవలసలో మరమత్తులకు గురైన బోరు స్థానంలో కొత్త బోరు, కరెంట్ మోటర్ మంజూరు చేసి త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలి.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కె రామారావు ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు జి.సత్యారావు జి. వెంకట రమణ జి. రామస్వామి రమేష్ పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడు మరణించేంత వరకు జీవిత ఖైదు, జరిమానా

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం ఏప్రిల్ 28 :** తూర్పుగోదావరి జిల్లా ఏలేశ్వరం పట్టణం చైతన్య నగర్కు చెందిన నాలం శివకుమార్ (29సం.లు)కు పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి శ్రీమతి కే.నాగమణి గారు సహజ మరణం పొందేంత వరకు జీవిత ఖైదు, రూ.13,000/-లు జరిమానా విధిస్తూ ఏప్రిల్ 28న తీర్పు వెల్లడిం చినట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఏప్రిల్ 28న తెలిపారు.వివరాల్లోకి వెళ్ళితే.. విజయనగరం పట్టణంలో నివాసం ఉంటున్న 16 సంవత్సరాల బాలికకు తూర్పు గోదావరి జిల్లా ఏలేశ్వరం పట్టణం, చైతన్యనగ ర్కు చెందిన నిందితుడు విజయనగరం పట్టణం లో ఉంటూ హొటల్ మేనేజ్మెంట్ కోర్సు చదువుతున్నట్లుగా చెప్పి ఆమెతో పరిచయం ఏర్పరుచుకొని, వెంట పడుతూ పెళ్ళి చేసుకుం టానని నమ్మించి, మోసంచేసి, అత్యాచారంకు పాల్పడి, గర్భవతి చేసినట్లు, తరువాత బాబు పుట్టినట్లు, నిందితుడు పెండ్లికి నిరాకరించడం, కులం పేరుతో ధూషించడంతో విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయ గా, అప్పటి 1వ పట్టణ ఇన్స్పెక్టరుజె.మురళి పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేశారు. అనం తరం ఈ కేసును అప్పటి దిశా మహిళా పిఎస్ డిఎస్పీ టి.త్రినాధ్ దర్యాప్తు చేసి, నిందితుడిని అరెస్టు చేసి, కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు.ఈ కేసులో ప్రాసిక్యూషను పూర్తి అయ్యే విధంగా 1వ పట్టణ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టరు ఎన్.శ్రీనివాస్ చర్యలు చేపట్టగా, నిందితుడు నాలం శివకుమార్ (29సం.ఎలు) మైనరు బాలికపై అత్యాచారంకు పాల్పడి, గర్భవతిని చేసినట్లుగా నేరం రుజువు కావ దంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి గారు నిందితుడికి సహజ మరణం పొందేంత వరకు జీవిత కాలం కఠిన కారాగారం, రూ.13,000/- ల జరిమానా విధి స్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ తెలిపారు. ఈ కేసులో బాధి తురాలికి రూ.2 లక్షలను పరిహారంగా ఇవ్వాల ని పోక్సో కోర్టు న్యాయమూర్తి తీర్పును వెల్లడిం చారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసు వారి తరుపున ఫోక్సో కోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటరు మెట్టా ఖజా నారావు వాదనలు వినిపించగా,1వ పట్టణ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టరు ఎస్.శ్రీనివాస్ పర్య వేక్షణలో కోర్టు ఎఎస్ఐ పి.శ్రీనివాసరావు, సి.ఎం.ఎస్. హెడ్ కానిస్టేబులు సిహెచ్. రామకృష్ణ సా క్షులను కోర్టులో హాజరు పర్చారన్నారు.

ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా పోలీసు వారి తరుపున వాదనలు వినిపించి పబ్లిక్ ప్రాసి క్యూటర్మెట్టా ఖజానారావు, ఇతర అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ అభినందిం చారు.

# కొండేపూడి శ్యాంబాబు మాదిగ ఆత్మీయ సభ కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాకకు కృషి చేస్తా





● ఉమ్మడి జిల్లాల నాయకులు ముమ్మిడివరపు చిన సుబ్బారావు మాదిగ

**పాయకరావుపేట, పెన్ పవర్ ఏప్రిల్ 29:** ఎమ్మార్పీఎస్ తొలితరం నాయకులు, మాదిగ కొదమసింహం, మిలిటెంట్ ఉద్యమ నేత, స్వర్గీయ కొండేపూడి శ్యాంబాబు మాదిగ సంస్మరణ సభకు ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాకకు కృషి చేస్తానని ఉమ్మడి జిల్లాల ఎమ్మార్పీఎస్ నాయకులు ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ పేర్కొన్నారు. ఈ మేరకు శ్యాం బాబు అన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కాకినాడలో కొండేపూడి శ్యాంబాబు మాదిగ నివాసం వద్ద ప్రముఖ న్యాయవాది కొండేపూడి ఉదయ్ కుమార్ అధ్యక్షతన మాదిగల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎం.ఈ.ఎఫ్ జిల్లా కార్యదర్శి సిద్ధాంతపు వెన్ జాన్సన్ నేతృత్వంలో సంస్మరణ సభ ఎలా నిర్వహించాలని దానిపై చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది తొలితరం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొండేపూడి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ మాదిగ జాతి కోసం ఎన్నడూ వెనకడుగు వేయకుండా జాతి అభివృద్ధికి ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ సాధనలో అన్న మందకృష్ణ మాట జవదాటకుండా నిరంతరం స్వర్గీయ కొండేపూడి శ్యాంబాబు మాదిగ పనిచేశారని అలాగే కాకినాడ ఉమ్మడి జిల్లాల్లో ఏ మాదిగ బిడ్డనైనా ఎవరైనా అన్యాయంగా ఏమైనా అంటే కొదమ సింహంలా న్యాయం వైపు నిలబడి వారికి చేదోడు వాదోడుగా ఉంటూ ప్రతి దానిని ఎదుర్కొని జాతి అభివృద్ధికి మనుగడకు కష్టపడి పని చేసే వారిని అన్నారు. అదే తరుణంలో ఇప్పుడు ఉన్నటువంటి ఉమ్మడి జిల్లాల నాయకులు ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ వ్యాపారం చేసుకుంటూ సాధారణ జీవితం గడుపుతున్న ఆయనను ఎమ్మార్పీఎస్ కు పరిచయం చేసిన వ్యక్తులు కూడా కొండేపూడి వారేనని అంబేద్కర్ చెప్పినటువంటి మాట ప్రకారం మనం నాయకులు కావడం కాదు పదిమందిని నాయకులుగా తయారు చేయడమే జాతి అభివృద్ధికి ఉపయోగపడుతుందని ఆలోచన విధానంతో ఆనాడు సుబ్బారావును పరిచయం చేశామన్నారు. అదేవిధంగా మా కుటుంబం మా అభిమానులు కృష్ణ అన్న మాట ఏనాడు జవదాటలేదని సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాల ఎమ్మార్పీఎస్ నాయకులు ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ మాట్లాడుతూ ఈ ఉమ్మడి జిల్లాలో ఎమ్మార్పీఎస్ తొలి తరం నాయకులు ఎవరు ఎన్ని అనుకున్నా స్వర్గీయ కొండేపూడి శ్యాంబాబు మాదిగను మించిన నాయకులు లేరని కృష్ణన్న ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా ఆచరించే వారిని ఉద్యమంలో కొందరు సొంత లాభాలకు కొంతమందిని దూరం చేశారని వర్గీకరణ విషయంలో ఫలాలు అందే సమయానికి భౌద్ధకంగా శ్యాం బాబు అన్న మన మధ్య లేకపోవడం మనకు తీరని లోటని కచ్చితంగా నన్ను ఎమ్మార్పీఎస్ కు పరిచయం చేసిన శ్యాం బాబు అన్న ఆత్మీయ సమావేశానికి ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ వచ్చే విధంగా కృషి చేస్తానని అలాగే కుటుంబ సభ్యులుగా కృష్ణన్నను కలిసి ఆహ్వానం పలకాలని శ్యాంబాబు కుమారులకు తెలిపారు. ఈ ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి ఎమ్మార్పీఎస్, ఎం.ఈ.ఎఫ్, ఎం.ఎస్.పి క్యాడర్ మొత్తం ఆత్మీయ సమావేశంలో పాల్గొంటుందని ఇకపై ఎవ్వరు ఎటువంటి అసత్యాలను ప్రచారం చేయకుండా ఎంఆర్పిఎస్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో విశ్రాంత ఉద్యోగి ప్రసాదరావు పడాల్ మృతి

**నివాళులు అర్పించిన విశ్రాంత ఉద్యోగ సంఘాల నాయకులు.**

**కుటుంబాన్ని ఆర్థిక సహాయం అందజేత.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 28.** మండలంలో గల కించాయిపుట్టు పంచాయితీ, ఇందిర కోలాని గ్రామానికి చెందిన పశు వైద్య శాఖ విశ్రాంత ఉద్యోగి చిట్టపులి ప్రసాద్ రావు పడాల్ గత కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతు ఆదివారం సాయంత్రం మృతి చెందారు. స్వగ్రామమైన పెదబయలు మండలం, అడుగులపుట్టు గ్రామంలో సోమవారం అంతక్రియలు జరిగాయి. మండల విశ్రాంత ఉద్యోగ సంక్షేమ సంఘ మండల అధ్యక్షులు అంబిడి రామానుజులు, అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు గంపారాయి మోహన్ రావు, గౌరవ అధ్యక్షులు చిట్టపులి ప్రసాదరావు చేతులమీదుగా మృతుని భార్య గంగ భవానికు 2000 రూపాయలు దహన సంస్కారాలు నిమిత్తం గ్రామ పెద్దల సమక్షంలో ఆర్థిక సహాయం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. పశు వైద్యశాఖలో విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసేవారని, సౌమ్యుడుగా మంచి వ్యక్తిగా పేరు ఉందని వారు అన్నారు. కుటుంబ సభ్యులకు పరామర్శించి ఓదార్చి దైర్యపరిచామని, తమ తోటి విశ్రాంతి ఉద్యోగి అకాల మరణం చాలా బాధాకరమని, ఎప్పుడూ మా సంఘ సభ్యులు కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యపరిచారు. ఈ కార్యక్రమంలో మండల విశ్రాంత ఉద్యోగ ప్రధాన కార్యదర్శి ఎస్ మోదకొండతో పాటు ఎస్ జగన్న, ఏ జగన్నాథం, సిహెచ్ శివరామకృష్ణ, ఏ వెంకటేశ్వర్లు, ఎస్ గణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ టెన్త్ టాపర్ యాళ్ల నేహాంజని





**దేగలపేటలో కుటుంబ సభ్యులు ఘన సత్కారం**

**వికసించిన విద్యా కుసుమం**

**నేహాంజనికి వెల్లువెత్తిన అభినందనలు**

**కాజులూరు, పెన్పవర్, ఏప్రిల్ 28:** ఇటీవల 2025 పదోతరగతి ఫలితాల్లో కాకినాడ జిల్లా భాష్యం స్కూల్ విద్యార్థిని యాళ్ల నేహాంజని 600/600మార్కులు సాధించి ఏపీ టాపర్గా నిలిచింది. దీంతో నేహాంజని కాకినాడ జిల్లాలో చరిత్ర సృష్టించి ఔరా! అనిపించారు. పదోతరగతి ఫలితాల్లో కాకినాడ జిల్లాలో టాపర్గా నిలవడంతో ప్రముఖ రాజకీయనేతలు, విద్యావేత్తలు అభినందిస్తూ భిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. నేహాంజని పుట్టింది కాకినాడ జిల్లా, కాజులూరు మండల పరిధిలోని శలపాక గ్రామపంచాయతీ దేగలపేట గ్రామం, 6వ తరగతి వరకు విశాఖపట్నం, నూళ్లూరు పేటలో కొనసాగింది. 7వ తరగతి నుండి కాకినాడ భాష్యం స్కూల్లో విద్యాఅభ్యాసం కొనసాగినట్లు నేహాంజని పెన్పవర్ ప్రతినిధికి వివరించారు. నేహాంజని అనే విద్యా కుసుమం పదోతరగతి ఫలితాలతో కాకినాడ భాష్యంస్కూల్లో వికసించింది. ఆంధ్రప్రదేశ్ టాపర్గా నిలిచి తన ఖ్యాతిని రాష్ట్ర నలుదిక్కులా చాటి చెప్పింది. నేహాంజని వారి ఊహకందని విజయం సాధించడంతో తల్లిదండ్రులైన యాళ్ళ శ్రీనివాసరావు, గంగాభవాని ఆనందానికి హద్దులు లేవు. ఇంతకీ నేహాంజని పుట్టిన ఊరు కాజులూరు' మండల పరిధిలోని ఓ చిన్న కుగ్రామం. ఆ గ్రామం పేరే దేగలవారి పేట. ఆగ్రామంలో నేహాంజని నాయనమ్మ యాళ్ల మంగాపట్నం, బంధువులు ఉన్నారు. రాష్ట్రంలో నేహాంజని పేరు మార్మోగడంతో సోమవారం నాయనమ్మ ఇంటివద్ద కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామస్తులు భారీ కేక్ కట్చేసి నేహాంజనిని ఘనంగా సత్కరించారు. నేహాంజని లక్ష్యం ఒక్కటే.. ఐఐటి లో మరో రికార్డు సొంతం చేసుకోవాలన్నదే తన లక్ష్యం అన్నారు. నేహాంజని విజయం.. ఆ గ్రామమంతా భారీ సందడినెలకొంది. పలువురు కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేసేందుకు ఎగబడ్డారు. కార్యక్రంలో జనసేన నేత దేగల సతీష్, మాజీ సర్పంచ్ గుండా విష్ణు చక్రం, గుండా రాంబాబు, నవోదయ కరస్పాండెంట్ మూర్తి, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, దేగల దొరబాబు, ఏళ్ల చక్రం, దేగల పేట గ్రామస్తులు, నేహాంజలి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను ట్రాక్టరుతో గుద్ది హత్య చేసిన కుమారుడు అరెస్టు

● విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం ఏప్రిల్ 28** :విజయనగరంజిల్లా, పూసపాటిరేగ మండలం చల్లవానితోట గ్రామ పరిధిలో ఏప్రిల్ 26 తేదిన జరిగిన భార్యభర్తల హత్య కేసులో ముద్దాయి అయిన పాండ్రంకి రాజశేఖర్ ను ఏప్రిల్ 28 తే. 2 దిన ఉదయం 10.30 గంటలకి చోడమ్మ అగ్ర హారం గ్రామ జంక్షన్ వద్ద భోగాపురం సిఐ జి.రామకృష్ణ అరెస్టు చేసినట్లుగా విజయనగరం డిఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు వివరాలను వెల్లడించారు. వివరాల్లోకి వెళ్ళగా.. హత్యకాబడిన పాండ్రంకి అప్పలనాయుడు, పాండ్రంకి జయమ్మ దంపతులకు ఒక కుమార్తె, కుమారుడు కలరు. కుమార్తె రాధ కుమారిని ఆనందపురం మండలం నేలతేరు గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం చేసినట్లు. వివాహ సమయంలో అప్పలనాయుడు వారి కుమార్తె పేరున 20 సెంట్లు భూమిని వ్రాసి ఇవ్వగా, ఇంకనూ 70 సెంట్లు భూమి వారి పేరున కలదు. కుమారుడు పాండ్రంకి రాజశేఖర్ కు ఊరిలో రూ.12లక్షలు వరకు అప్పులు ఉండగా, వాటిని తీర్చేందుకు సందరు భూమిని అమ్ముదామని తల్లిదండ్రులను వేధిస్తుండేవా డు. ఈ విషయమై గ్రామ పెద్దలు వద్ద పంచాయ తీ పెట్టగా, సమస్య పరిష్కారం కాకపోవడంతో ఇరువురి మధ్య భేదాభిప్రాయాలు వచ్చి, తరుచూ గొడవలు పడుతుండే వారన్నారు. కుటుంబంలో వచ్చిన విభేదాలు కారణంగా పాండ్రంకి రాజశేఖర్ గత ఏడాది ఆక్టోబరు మాసంలో తల్లిదండ్రులతో విడిపోయి, భార్య, కుమార్తెతో కలసి, రెల్లివలస వెళ్ళిపోయి వేరే ఇంటిలో అద్దెకు ఉంటున్నారన్నారు. ఇటీవల నిందితుడు పాండ్రంకి రాజశేఖర్ రైతు భరోసా కొరకు సచివాలయంలో దరఖాస్తు చేసేందుకు సంప్రదించగా, భూమికి సంబంధించిన పాస్ బుక్కులు తీసుకొని రావాలని సూచించారు. నిందితుడు పాండ్రంకి రాజశేఖర్ మీసేవలో కాపీలు తీయగా, తన తండ్రి పేరున ఉండాల్సిన 70సెంట్లుకు బదులు 40 సెంట్లు మాత్రమే ఉన్నట్లు, మిగిలిన 30సెంట్లు భూమి డిసెంబరు 2024లో తన సోదరి గంగిరెడ్డుల రాధ కుమారి పేరున రిజిస్ట్రేషను చేసినట్లుగా గుర్తించాదన్నా రు. ఈ విషయమై తల్లిదండ్రులను ప్రశ్నించగా, దానికి వారు స్పందించక పోవడంతో, గ్రామ పెద్దలు సమక్షంలో మరోసారి పంచాయతీ జరిగిందన్నారు. అయితే, తన సోదరి పేరున వ్రాసిన భూమిని చదును చేస్తే, సమస్య పరిష్కారం అవుతందని భావించిన నిందితుడు పాండ్రంకి రాజశేఖర్ ఏప్రిల్ 26 తేది ట్రాక్టరుతో కొంత మట్టిని రోడ్డు నుండి పొలంకు వెళ్ళే దారిలో వేసి, చదును చేసేందుకు జెసిబి పెట్టినట్లుగాతల్లిదండ్రులకు తెలిసి, పాండ్రంకి రాజశేఖర్ గొడవపడినారన్నారు. ఇరువురి మధ్య తగువు జరగడంతో జెసిబి డ్రైవరు చదును చెయ్యకుండా అక్కడ నుండి వెళ్ళిపోగా, కోపోద్రేకుడైన పాండ్రంకి రాజశేఖర్ మీరు చస్తేగాని నా అప్పులు తీరవని, దగ్గరలోని నడుపూరు కల్లంలోగల తన ట్రాక్టరు ఎపి 39వి 1862, ట్రయలర్ నంబరు ఎపి 39యుఎం 5435 తీసుకొని వచ్చి, వారి పొలంలో దించి, తల్లిదండ్రులను చంపేద్దామన్న ఉద్దేశ్యంతో వారిని గుద్దేందుకు ప్రయత్నించగా,అతని తల్లి దండ్రులు భయంతో ప్రక్కనే ఉన్న రంగమ్మ మొక్కజొన్న చేనులో దాక్కుండగా, వారిని చంపాలనేదురుద్దేశంతో మొక్కజొన్న చేనులో ట్రాక్టరును రెండు మూడు సార్లు త్రిప్పి, చేనులో దాక్కున్న తల్లిదండ్రులపై నుండి ట్రాక్టరు పోనివ్వడంతో, వారు మరణించారన్నారు. ఈ విష యంను సోదరి రాధకుమారి పూసపాటిరేగ పోలీసులకుఫిర్యాదు చేయగా, పోలీసులు హ త్య కేసుగా నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన భోగాపురం సిఐ జి.రామకృష్ణ, వారి సిబ్బందితో కలసి నిందితు డు పాండ్రంకి రాజశేఖర్ ను ఏప్రిల్ 28నచోడమ్మ అగ్రహారం వద్ద అరెస్టు చేసి, రిమాండుకు తరలి స్తున్నామని డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు తెలిపా రు. నిందితుడిని అరెస్టు చేయుటలో క్రియాశీల కంగా పని చేసిన సిఐ రామకృష్ణ, ఎస్ఐ దుర్గా ప్రసాద్ మరియు సిబ్బందిని విజయనగరం డిఎస్పీఎం.శ్రీనివాసరావు అభినందించారు. ఈ మీడియా సమావేశంలో విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు, భోగాపురం సిఐ జి.రామకృ ష్ణ, పూసపాటిరేగ ఎస్ఐ ఐ.దుర్గా ప్రసాద్ మరి యు సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడల్లో యువత రాణించాలి

● ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ బాలం నాయుడు





**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 28 :** చింతపల్లిజెడ్పీ స్కూల్ వేదిక వద్దసోమవారంవేకువజామున ముత్యాలమ్మ షటిల్ కప్ విజేతలకు బహుమతు లను అందజేశారు. యువత క్రీడల్లో రాణించాలని ఆదివాసీ ట్రస్టు చైర్మన్కోరాబుబాలంనాయుడు అన్నారు. ఈపోటీల్లో ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి 79క్రీడా బృందాలు హాజరుకాగా ప్రథమ స్థానం భీమిలి, ద్వితీయ స్థానం లంబసింగి క్రీడాకారులు సొంతం చేసుకున్నారు. ప్రద మ స్థానం క్రీడాకారులకు ఆదివాసీ ట్రస్టు చైర్మన్ ఆర్థిక సహకారంతో రూ.25వేల నగదు, జ్ఞాపిక ను అందజేశారు. ద్వితీయ స్థానం క్రీడాకారులకు ఎంపీపీ కోరాబు అనుషదేవి, జెడ్పీటీసీ స భ్యుడు పోతురాజు బాలయ్య ఆర్థిక సహకారంతో రూ.15వేల నగదు. జ్ఞాపికనుఅందజేశారు. ఈసందర్భంగా ఆదివాసీ ట్రస్టు చైర్మన్ మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే ఉపాధి, ఉద్యోగ అవకాశా ల్లో ప్రత్యేక రిజర్వేషన్ పొందవచ్చునన్నారు. అనంతరం జాతరలో పలు చోట్ల భక్తుల కోసం మిన రల్ వాటర్ ట్యాంక్లుఏర్పాటుచేసిన ఆదివాసీ ట్రస్టుచైర్మన్ని ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పసుపులేటి లక్ష్మణరావు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దురియా హేమంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి పసుపులేటి వినాయక రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పెదిరెడ్డి బేతాళుడు. క్రీడల నిర్వాహకులు ఏఈ కె జ్యోతిబాబు. తారక్. నాగేశ్వరరావు, రాము పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డల చదువుకు అండగా నిలిచిన మణికర్ణిక సంఘం




**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 28:** పేదింటి ఆడబిడ్డల చదువుకు జగ్గంపేట లోని మణికర్ణిక యువజన సంఘం అండగా నిలుస్తుంది. మణికర్ణిక యువజన సంఘ సభ్యులు విద్యాంజలి అనే కార్యక్రమం ద్వారా

పేదింటి ఆడబిడ్డలను చదివించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువులు చదువుకుందామనుకున్న ఆర్థికంగా వెనుకబడి ఉండడంతో మణికర్ణిక యువజన సంఘం ద్వారా చేయూతనందిస్తున్నట్లు సంఘ అధ్యక్షురాలు గున్నాబత్తుల పూజా అనూష అన్నారు. దీనిలో భాగంగానే అర్హులను ఎంపిక చేసేందుకు ఇంటింటికి వెళ్లి వాళ్ల ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవడం జరిగిందన్నారు. చదువుకోవాలనే కోరిక ఉన్న కానీ తండ్రి లేని కారణంగా ఆర్థిక పరిస్థితితో సతమతమవుతున్న బూరుగుపూడికి గ్రామానికి చెందిన టప సంజన, నీలాద్రిరావుపేట సోదగిరి కీర్తన మరియు ఒక కంటి చూపుతో కష్టపడి చదివి 529 మార్కులు సాధించిన జెడ్.రాగంపేటకు చెందిన డోళ్ళ హెబ్సిబా చదువు బాధ్యతలను మణికర్ణిక టీం తీసుకుంది. ఈ ముగ్గురు అమ్మాయిల చదువుకి ఆర్థికంగా పూర్తి విద్యా బాధ్యతలను తీసుకోవడంలో భాగంగా మెడిది సుబ్బయ్య ట్రస్ట్ వ్యవస్థాపకులు మెడిది రావు రూ.80వేలు చెక్ ను మణికర్ణిక యువజన సంఘానికి అందించారు. ఈ సందర్భంగా సోమవారం ఆ ముగ్గురు అమ్మాయిలను జగ్గంపేట శ్రీ స్వామి వివేకానంద కళాశాలలో చేర్పించి ఫీజు కట్టారు. ఈ కార్యక్రమంలో మెడిది సుబ్బయ్య ట్రస్ట్ సభ్యులు సుజాత, రామ్, అంజనీ కుమారి, రోజా, టీం మణికర్ణిక సభ్యులు మొగలంక శ్రీను, మణికంత, రమణి చిన్ని, వంశీ, వీరబాబు, పీలా మణికంత మరియు కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి ని సద్వినియోగం చేసుకోండి

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన "పిల్లి" దంపతులు**



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 28 :**నియోజకవర్గంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను
కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణ మూర్తి అనంత లక్ష్మి దంపతులు చేతుల మీదుగా అందజేశారు. సోమవారం వలసపాకల తమ నివాసం వద్ద
ఆరుగురు లబ్దిదారులకు రూ.6,97, 522 ల చెక్కులను పిల్లి దంపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి లు మాట్లాడుతూ%ఔ% ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారని, రాష్ట్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారు భయపడవద్దని ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిస్తామని "పిల్లి" దంపతులు భరోసా ఇచ్చారు. నియోజక వర్గంలోని కరప మండలం అర్తకట్ల గ్రామానికి చెందిన కంటే సావిత్రి రూ.4,21,179 లు, గురజనపల్లి గ్రామానికి చెందిన
జొన్నగంటి దేవి రూ.52,838 లు, నడకుదురు గ్రామానికి చెందిన
శెట్టి అప్పల నాయుడు రూ.63,070 ,
సిరిపురం గ్రామానికి చెందిన
చింతా సూర్యనారాయణ రూ.50,227 లు,రూరల్ మండలం తమ్మవరం గ్రామానికి చెందిన
యల్లబోయిన సుబ్బలక్ష్మి రూ.66,608 లు, తూరంగి గ్రామానికి చెందిన
నిమ్మ జగదీష్ రూ.43,600 ల చెక్కులను బాధిత కుటుంబాలకు అందించడం జరిగిందన్నారు.
గతంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ విషయంలో చాలా అలసత్వం ఉండేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో ఆలస్యం కాకుండా చర్యలు తీసుకున్నారన్నారు. ఎవరైనా బాధితులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నవారు
ముందస్తుగా వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ ఓ సి) ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని ప్రభుత్వం నుండి అనుమతి వచ్చిన వెంటనే పూర్తి వైద్య సేవలు పొందవచ్చని ఎల్ ఓ సి నీ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

# వేసవిశిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.





**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 28:**గ్రంథాలయాల్లో జూన్ 6 వరకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణా తరగతులను విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని కిర్లంపూడి శాఖ గ్రంథాలయ అధికారి దంట మరిడిబాబు పిలుపునిచ్చారు. కిర్లంపూడి గ్రంథాలయంలో రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ సంచాలకుల ఆదేశాలుమేరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఉత్తర్వులు మేరకు వేసవి సెలవులను పురస్కరించుకొని విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వడంతో సోమవారం కిర్లంపూడి శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులు ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులచే సరస్వతి పూజ నిర్వహించారు. అనంతరం మరిడిబాబు మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణ లో విద్యార్థిని,విద్యార్థులకు కథలు, కథనాలు, డ్రాయింగ్, పలు సృజనాత్మక కృత్యాలు, గ్రామరుతోపాటు ఇంగ్లీషు, మ్యాథమెటిక్స్ ఇంకా విద్యార్థులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.ఈ వేసవి శిక్షణశిబిరాలను విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాల అధికారి మరిడిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠకులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ మంత్రి గారితో భేటీ అయిన ఎమ్మెల్యే బత్తుల



**నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలు పరిష్కారానికి వినతి**

**కలవచర్ల ఇండస్ట్రీయల్ పార్క్ లో మెరుగైన విద్యుత్ సదుపాయం కల్పించాలి**

**రైతులకు నాణ్యమైన విద్యుత్ ను 24 గంటలు అందించాలి**

**కోరుకొండ , పెన్ పవర్, ఏప్రియల్ 28 :** రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ ను తాడేపల్లిలో మర్యాదపూర్వకంగా కలిసి రాజానగరం నియోజకవర్గం పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.
ఈ భేటీలో ముఖ్యంగా రాజానగరం నియోజకవర్గంలో గ్రామాల్లో విద్యుత్ హెచ్చు తగ్గులు వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని,ఈ సమస్యని అధిగమించడానికి కొత్త ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యుత్ అందించాలని ఎమ్మెల్యే కోరారు.
రాజానగరం మండలం కలవచర్ల వద్ద అభివృద్ధి చేస్తున్న పారిశ్రామిక పార్కుకు అవసరమైన ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలతో పాటు 11/13 కేవీ సబ్‌స్టేషన్‌ను మంజూరు చేయాలని కోరారు.అదేవిధంగా రాజానగరం మండలంలో నన్నయ్య యూనివర్సిటీ పరిధిలో 11/33 కెవి సబ్ స్టేషన్ పనులు వేగవంతం చేయాలని , అలాగే ముక్కినాడ గ్రామంలో 11/33 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు.
రైతులకు నిరంతర విద్యుత్ అందించేందుకు కొత్తగా రైతులకు విద్యుత్ కనెక్షన్ లు ఇవ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.
అలాగే రాజానగరం నియోజకవర్గంలో మూడు మండలాలు రాజానగరం, సీతానగరం, కోరుకొండ మండలాల్లో ప్రస్తుతం ఉన్నటువంటి విద్యుత్ స్థంబాలలో కొన్ని పాడైపోయిన విద్యుత్ స్థంబాలు, వైర్లు ఉన్నాయని ప్రస్తుతం పెరుగుతున్న జనాభా అవసరాల దృష్ట్యా మరికొన్ని కొత్త స్థంబాలు లు , కొత్త విద్యుత్ వైర్లు ఏర్పాటు చేయాలని, అలాగే నియోజకవర్గంలో వీధి లైట్లు అధ్వానంగా ఉన్నాయని వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరారు.
సానుకూలంగా స్పందించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెంటనే విద్యుత్ శాఖ సీఎండీ తో ఫోన్లో మాట్లాడి త్వరితగతిన పనులన్నీ కూడా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# కోరుకొండ ఎస్సైగా కే నాగరాజు



**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రియల్ 28:** కోరుకొండ నూతన ఎస్సైగా కూన నాగరాజు సోమవారం బాధ్యతలు చేపట్టారు. నాగరాజు రాజమహేంద్రవరం టూ టౌన్ ఎస్ఐగా పనిచేస్తూ బదిలీపై కోరుకొండ వచ్చారు. ఈయన గతంలో గోకవరం ఎస్సైగా కూడా పనిచేశారు.

# వాహనాలు బహిరంగ వేలం

**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 28 :** స్థానిక ఎక్సైజ్ శాఖ కార్యాలయం వద్ద ఈనెల 29న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ స్టేషన్ సీఐ కె.వి.వి దుర్గార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. సారాయి, ఇతర కేసులలో పట్టుబడిన బోలేరో గూడ్స్ వ్యాన్, అల్యూమినియం పాత్రలు, మోటార్ వాహనాలకు బహిరంగ వేలం నిర్వహిస్తామన్నారు. ఈ వేలంలో పాల్గొనే వారు ఆధార్ కార్డు జెరాక్స్, పాడుకున్న నగదుతో పాటు 18 శాతం జీఎస్టీ నగదును చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

# జనసేన ఇన్చార్జ్ రమేష్ పరామర్శ



**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, ఏప్రిల్ 28:** గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన జనసేన పార్టీ కాకినాడ జిల్లా కార్యదర్శి సూరంపాలెం బాలు అక్క ఇటీవల స్వర్గస్తులయ్యారు. సోమవారం వారి దశదిన కర్మ కార్యక్రమానికి జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. బాలు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట జనసేన నాయకులు కుంచే కోటి, నల్లల శివ, కుంచే రామకృష్ణ, కుంచే పెదబాబు, అల్లం శ్రీనివాస్, ప్రగాడరెడ్డి వీరబాబు, మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను, కాయల మణికంఠ, గుంటముక్కల చిన్న, కోలమూరు బుజ్జి, రాయుడు ఉన్నారు.

# నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 28 :** పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 29వ తేదీన నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు అధ్యక్షతన స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరుగనున్న ఈ సమావేశానికి వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, కౌన్సిలర్లు హాజరవుతారని ఆమె తెలిపారు.




# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 28:** శాంతి భద్రతలకు విగాథం కలిగిస్తే చర్యలు తప్పవని జగ్గంపేట సీఐ వైఆర్ కే శ్రీనివాస్ హెచ్చరించారు.
జగ్గంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పబ్లిక్ ప్లేస్ లో న్యూసెన్స్ చేసిన పదిమందిని సోమవారం కోర్టులో ప్రవేశపెట్టగా ఒక్కొక్కరికి రూ.800 చొప్పున రూ.8వేలు జరిమానా విధించారన్నారు. గ్రామాల్లో యువత ఇష్టానుసారం తిరుగుతూ అల్లర్లు చేసిన, ఇతరులను ఇబ్బంది పెట్టిన కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని సూచించారు.

# గ్రంథాలయ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి - ఉమామహేశ్వరరావు




**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 28.** స్థానిక శాఖగ్రంధాలయాలలో ఏర్పాటుచేసిన వేసవి విజ్ఞాన తరగతులను విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి ఆకుల ఉమామహేశ్వరరావు సూచించారు. సోమవారం అయిన గ్రంథాలయాన్ని సందర్శించి అక్కడ ఉన్న పుస్తకాలు, విద్యార్థుల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ఈనెల 28 నుండి జూన్ ఆరో తేదీ వరకు జరిగే ఈ తరగతుల్లో భాగంగా ఏర్పాటు చేసిన తరగతులు విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుస్తాయన్నారు. గ్రంథాలయంలో ఆయా తరగతులకు సంబంధించిన పుస్తకాలతో పాటు, ఈదరకాల పోటీ పరీక్షలు, కథలు, సాంఘిక, పౌరాణిక, చరిత్రకు సంబంధించిన పుస్తకాలతో పాటు ఆధ్యాత్మిక గ్రంథాలు అందుబాటులో ఉంటాయన్నారు. విద్యార్థులు వాటిని అభ్యసించడం ద్వారా ఎంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. అలాగే కంప్యూటర్ పరిజ్ఞానాన్ని సైతం పొందవచ్చు అన్నారు. విద్యార్థులు వేసవి సెలవుల్లో వృధాగా సెల్ఫోన్లతో గడపకుండా ఉండడానికి ఈ శిక్షణ తరగతులు దోహదపడతాయన్నారు. ఆయన వెంట సిఆర్పి కొయ్య నాగరాజు, గ్రంథాలయ పాలకుడు సత్యనారాయణ, తప్పెట్ల సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణా తరగతులు సద్వినియోగం చేసుకోవాలి



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 28 :** గ్రంథాలయ సంస్థ నిర్వహిస్తున్న వేసవి శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఈరంకి ప్రభాకరశర్మ అన్నారు. పట్టణ పరిధిలోని స్థానిక ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో ఈనెల 28 నుంచి జూన్ నెల ఆరవ తేదీ వరకు నిర్వహించే వేసవి శిక్షణా తరగతులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మక శక్తిని ఈ వేసవి శిక్షణ శిబిరం ద్వారా మెరుగుపరుచుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఏ కళపై ఆసక్తి ఉందో ఆ కళను పూర్తిగా నేర్చుకుని అభివృద్ధి చెందాలని అన్నారు. వేసవి శిక్షణా శిబిరాలతో విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుందని, వేసవి సెలవులు వృథా కాకుండా విద్యార్థులు వారికి నచ్చిన అంశాలలో శిక్షణ పొంది మానసిక, శారీరక పరిపక్వతకు పునాదులు వేసుకోవాలన్నారు. విద్యార్థుల్లో విజ్ఞానం, మానసిక వికాసం పెంపొందించడంతో పాటు వినోదాన్ని అందించేందుకు వేసవి విజ్ఞాన శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో భాగంగా కోటపాడు పాఠశాల హెచ్ఎం రాళ్లపల్లి వెంకటేశ్వరరావు విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు, సిబ్బంది సింగం బుల్లియ్య, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వెటరన్ అథ్లెట్ యాతం నాగబాబును అభినందించిన ఎస్పీ



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 28 :** జాతీయ స్థాయిలో పరుగు పందాల్లో 3 పతకములు సాధించిన అథ్లెట్ యాతం నాగబాబు, పిఠాపురంను కాకినాడ జిల్లా ఎస్పీ సన్మానించారు.యాతం నాగబాబు వయస్సు 58 సంవత్సరాలు, వెటరన్ నేషనల్ ఫెడరేషన్ అథ్లెటిక్స్ ఓపెన్ మీట్ లో 3 పతకాములు పంట పండించి ఆంధ్రప్రదేశ్ కు గుర్తింపు తెచ్చారు.

ఏప్రిల్21నుండి 23 వరకు చాముండి విహార స్పోర్ట్స్ స్టేడియం మైసూరు మహానగరం కర్ణాటక రాష్ట్రము నందు జరిగిన (22 రాష్ట్రములు పాల్గొన్నవి) 44 వ నేషనల్ వెటరన్ ఫెడరేషన్ అథ్లెటిక్స్ ఓపెన్ ఛాంపియన్ షిప్ మీట్ 2025 లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం నుండి రాపర్తి , జల్లూరు గ్రామం నకు చెందిన యాతం నాగబాబు 100 మీటర్స్ (3వ స్థానం) కాంస్య పతకం , 400 మీటర్స్ (3వ స్థానం) కాంస్య పతకం , 800, మీటర్లు (3వ స్థానం) కాంస్య పతకం, మొత్తం 3 విభాగాలు నందు పాల్గొని 3 కాంస్య పతకములు సాధించారు.ప్రస్తుతం కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు జిల్లా మలేరియా విభాగం నందు సబ్ యూనిట్ అధికారిగా పని చేస్తున్నారు.కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ నాగబాబును అభినందించారు.నాగబాబు మరిన్ని పతకాములు సాధించి ఆరోగ్యంతో జీవించాలని, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకములు సాధించి రాష్ట్రము నకు మంచి గుర్తింపు తీసుకుని రావాలని ఎస్పీ అభిలాషించారు.

## సానా కార్యాలయంలో పాస్టర్ల కృతజ్ఞతా కూడిక




**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 28 :** క్రైస్తవ సోదరులు పవిత్రంగా జరుపుకునే గుడ్ ఫ్రైడే ఈస్టర్ పర్వదినాల సమయంలో ప్రభుత్వం పాస్టర్లకు ఇచ్చే గౌరవ వేతనాన్ని ఏడు నెలల కాలానికి సంబంధించిన 35 వేల రూపాయలు చొప్పున వారి అకౌంట్లో జమ చేయడం కోసం కృషిచేసిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుకి వారు అడిగిన వెంటనే సుహృద్భావంతో జీవో విడుదల చేసి వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసేటట్లుగా ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడకి మంత్రి లోకేష్ బాబు కి దాదాపు 50 మంది పాస్టర్లు కిరణ్ మొండి ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కోప్పవరం జంక్షన్ వద్ద గల క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేసి మిఠాయిలు పంచిపెట్టి వేడుకలు చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు. జోసెఫ్,టి.స్టీఫెన్ బాబు, ఎస్. ప్రేమాకుమార్, డేవిడ్ రాజు,ఎం. పాల్, దావీదు ప్రసంగిస్తు పేద పాస్టర్లు చాలామంది ఉన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న తమకు ఈ నిధులు ఎంతో ఉపయోగపడ్డాయి అని తెలియజేసారు. ఇంకా కొంతమంది పాస్టర్లు రిజిస్ట్రేషన్స్ లేక గౌరవ వేతనం రాలేదని వారిని కూడా ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయం మేకా లక్ష్మణమూర్తి మాట్లాడుతూ పాస్టర్లు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం మరియు ఎంపీ సానా సతీష్ కట్టుబడి ఉన్నారని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా అరిగెల శ్రీనివాసరావు (బున్నీ), కే. నాగేశ్వరరావు, చింతపల్లి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవులు సద్వినియోగం చేసుకునేలా శిక్షణా తరగతులు దోహదపడతాయి

- సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. నాగార్జున



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 28 :** పాఠశాల విద్యార్థుల్లో సమగ్ర వికాసం పెంపొందించేందుకు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా గ్రంథాలయ సంస్థ నిర్వహించే వేసవి శిక్షణా తరగతులు దోహదపడతాయని సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. నాగార్జున అన్నారు. సోమవారం వివేకానంద పార్కులోని గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు నిర్వహించే వేసవి శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక శక్తిని ఈ వేసవి శిక్షణ శిబిరం ద్వారా మెరుగుపరుచుకోవాలని ఆయన సూచించారు.విద్యార్థిని విద్యార్థులకు ఏ కళ పై ఆసక్తి ఉందో ఆ కలను పూర్తిగా నేర్చుకుని అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కేంద్ర గ్రంథాలయ రిటైర్డ్ డిప్యూటీ లైబ్రేరియన్ సలాది సాయి సత్యనారాయణ మాట్లాడుతూ వేసవి శిక్షణ తరగతులను ఉపయోగించుకుని విద్యార్థులు విజ్ఞానవంతులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ ఉపాధ్యాయులు నోరి బలరామకృష్ణ చక్కని గీతాలను అలిపించి విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు, తల్లితండ్రులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్యాటరీ మోటార్ సైకిల్ లో ఆకస్మికంగా మంటలు

- **తక్షణమే స్పందించిన కాకినాడ ట్రాఫిక్ పోలీసులు,ఫైర్ డిపార్ట్మెంట్**
- **అభినందించిన జిల్లా ఎస్పీ**

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 28 :** స్థానిక వై. ఎస్.ఆర్. ఫ్లైఓవర్ వంతెనపై ఉదయం సుమారు 10.30 గం.,ల సమయంలో ఒక బ్యాటరీ మోటార్ సైకిల్ లో మంటలు చెలరేగి, కాలిపోతున్నట్లు సమాచారం అందిన వెంటనే, ట్రాఫిక్ పోలీసు అధికారులు, సిబ్బంది 2 టౌన్ లా అండ్ ఆర్డర్ పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి,అగ్నిమాపక విభాగము మంటలు ఆర్పిన తరువాత ఆవాహనమును తొలగించి, ఫ్లైఓవర్ పై ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్ ను వారి సిబ్బందిని,ఫైర్ శాఖ సిబ్బందిని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, అభినందించారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు అందించిన ఎమ్మెల్యే కొండబాబు



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 28 :** వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్ లను బాధిత కుటుంబాలకు శాసనసభ్యులు వనమాడి కొండబాబు అందజేశారు.సోమవారం కాకినాడ 12వ డివిజన్ కి చెందిన బొండాల నాగమణి కి 30,162 రూపాయలు, సిరుగుడి తులసి 86,000 వేల రూపాయల చెక్కులను శాసనసభ్యులు వనమాడి కొండబాబు స్వగృహం నందు నిర్వహించిన కార్యక్రమంలో బాధిత కుటుంబాలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో తుమ్మల సునీత, తుమ్మల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వినతులను సకాలంలో పరిష్కరించాలి-కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 28 :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులను నాణ్యతతో,అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా సకాలంలో పరిష్కరించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జిల్లా పరిషత్ సీఈఓ వివి లక్ష్మణరావు , హౌసింగ్ పీడీ ఎన్ వీ వీ. సత్యనారాయణబీ కేఎస్ఈజెడ్ ఎస్డీసీ కెవీ.రామలక్ష్మి, సి పి ఓ త్రినాద్ ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు అర్జీలు ఇవ్వడానికి ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావలసిన అవసరం లేదని, అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం.ఎపి.జిఓవి.ఇన్
(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

అర్జీ దార్లు వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు.అర్జీదారుల అర్జీలు పరిష్కరించేటప్పుడు జిల్లా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే అండార్స్మెంట్ వెయ్యాలని ఆయన



సూచించారు. సక్రమంగా పరిష్కరించని వాటిని రెండు స్థాయిలలో ఆడిట్ జరిపి మరల రీ ఓపెన్ చేస్తారని అలా ఎక్కువ దరఖాస్తులు రీ ఓపెన్ చేసిన శాఖ అధికారులకు మెమోలు జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు,ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు,ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు,రీ సర్వే,ఆక్రమణలు తొలిగింపు, మత్స్యకార భరోసా , డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం 439 అర్జీలు అందాయి.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లంసాంఘిక బహిష్కరణ పై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయండి

**కలెక్టరు కు విదసం వినతి**

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 28 :** మల్లం ఘటన పై అట్రాసిటీ కేసు నమోదు చేస్తేనే సాంఘిక బహిష్కరణ వంటి సామాజిక రుగ్మతకు సమాధి అని తక్షణమే ఎఫ్.ఐ.ఆర్.నమోదు చేయాలని విదసం (విస్తృత దళిత సంఘాల) ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు డిమాండు చేసారు. పిఠాపురం నియోజకవర్గం మల్లంగ్రామంలో ఈ నెల 20 నుండి మూడు రోజుల పాటు దళితులను వెలి చేసిన ఘటన పై జిల్లా అధికారుల తీరును నిరసిస్తూ విదసం పి జీ ఆర్ ఎస్ లో కలెక్టరు కు పిర్యాదు చేసింది..ఈ సందర్భంగా వెంకట రావు మాట్లాడుతూ మల్లం గ్రామం లో దళితుల సాంఘిక బహిష్కరణ పై కేసు నమోదు చేయాలని , విద్యుత్ ప్రమాదం వల్ల మరణించిన పల్లపు సురేష్ కుటుంబానికి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని, మృతుడు భార్య కు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, సామాజిక వెలి పై కేసులు కట్టాలని , వెలి కి కారకులైన దోషులను కాపాడుతున్న అధికారులపై కూడా ఎస్సీ ఎస్టీ పి ఓ యాక్ట్ సెక్షన్ 4 ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసారు.విద్యుత్ ప్రమాదం వల్ల మరణించిన కుటుంబానికి న్యాయం చేయాలని అడిగిన పాపానికి ఏకంగా దళిత వాడనే కొందరు పెద్దలు వెలి వేయడం అనాగరిక చర్య అన్నారు.సాంఘిక బహిష్కరణ తేలికపాటి నేరం కాదని దీన్ని శాంతి కమిటీ తో మసిపూసి మాయ చేస్తే అధికారులు కూడా బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.శాంతి కమిటీ అనేది భవిష్యత్తులో గ్రామంలో ఉద్రిక్తత తగ్గించడానికే కాని జరిగిన నేరాన్ని మాఫీ చేయడానికి కాదని నొక్కి చెప్పారు. జన సేన పార్టీ కార్యకర్త చనిపోతే బాధితకుటుంబాన్నిపరామర్శించకుండా ఉప ముఖ్యమంత్రి ముఖం చాటేయడం నిందితులకు కొమ్ము కాసేదిగానే భావించాల్సి వస్తుందని వెంకట రావు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విదసం సహాయ కన్వీనర్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఇంచార్జి రేవు తిరుపతి రావు, రాష్ట నాయకులు జాజి ఓంకార్, బూల భాస్కర రావు, మూర మహేశ్, గుబ్బల శ్రీనివాస్, రామకృష్ణ, అమల దాసు రాంబాబు , ఎస్ నూక రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.




## జి జి హెచ్ సూపరింటెండెంట్ గా డాక్టర్ విఠల్ కు పూర్తి బాధ్యతలు

- రోగులకు మౌళిక సౌకర్యాలు కల్పన పై ప్రత్యేక దృష్టి:
- సూపరింటెండెంట్ డాక్టర్ విఠల్



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 28 :** ఉభయ గోదావరి జిల్లాలకు ఆరోగ్య ప్రధాయినిగా విస్తృత వైద్య సేవలందిస్తున్న కాకినాడ ప్రభుత్వ సర్వజన సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ గా డాక్టర్ ఎమ్ పి ఆర్ విఠల్ కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ డి ఎమ్ ఈ నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇప్పటి వరకు సూపరింటేండెంట్ గా పనిచేస్తున్న డాక్టర్ లావణ్య కుమారి అనారోగ్యం కారణం గా శెలవులో ఉన్న నేపథ్యంలో డిప్యూటీ సూపరింటేండెంట్ గా ఉన్న డాక్టర్ విఠల్ ఇన్ చార్జ్ బాధ్యత స్వికరించి ఆసుపత్రి పర్యవేక్షణ చేపడుతూ వచ్చారు.అయితే డాక్టర్ విఠల్ ఆసుపత్రి నిర్వహన, వైద్యుల సిబ్బంది సమన్వయంతో ముందుకెళ్తున్న తరుణంలో డాక్టర్ విఠల్ సమర్ధత, సామర్థ్యం గుర్తించి ఆయన కు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. దీనిపై పలువురు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, నగర ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం రోజువారి పరిశీలన, తనిఖీల్లో భాగంగా సుపరింటేండెట్ డాక్టర్ విఠల్ సర్జకల్ వార్డులు, మెడికల్ వార్డులను సందర్శించి అక్కడ రోగుల ఎదుర్కొంటున్న సమస్యలు, అందుతున్న వైద్య సేవలు పై నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నాను. ఈ సందర్భంలో రోగులనుండి వచ్చిన విన్నపాలు అక్కడికక్కడే పరిష్కారం చేసే దిశగా చర్యలు చేపట్టారు. ముఖ్యంగా వార్డుల్లో పారిశుధ్య నిర్వహనకు సంబంధించి ఇటువంటి నిర్లక్ష్యం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సబ్బందికి సూచించ్చారు. అనంతరం వార్డుల్లో ఉన్న మరుగుదొడ్లను సైతం అయన పరిశీలించి వాటర్ పైపుల లీకేజిలను గుర్తించిన ఆయన తక్షణమే వాటిని తొలగించి కొత్త పైపులు వేయాలని ఆదేశించారు. వేసవిఉష్ణనోగ్రతలు అధికంగా ఉన్న తరుణంలో అన్ని వార్డుల్లో ను ఫ్యాన్లు సక్రమంగా పనిచేయాలని ఫ్యాన్లు లేకుండా రోగులు ఇబ్బందులు పడకూడదని ఆయన సిబ్బంది కి తెలిపారు. అలాగే గత కొన్ని రోజులు గా అత్యవసర విభాగంలో మరమ్మతులకు గురై నిరూపయోగంగా ఉన్న ఎక్స్ రే యూనిట్, ఈ.వో.టి సి-ఆర్మ్ మిషన్లను ఉపయోగంలోకి తెచ్చి రోగులకు అందుబాటులో ఉంచారు. సూపరింటేండెంట్ డాక్టర్ విఠల్ వెంట సి. ఎస్. ఆర్. ఎమ్ వో డాక్టర్ ఎన్. రాజకుమారి,ఆయా విభాగాల వైద్యులు,సిబ్బంది ఉన్నారు.

## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో తల్లి,కుమారుడికి చోటు.




**కిర్లంపూడి,పెన్ పవర్, ఏప్రియల్28:** మండలలోని గెద్దనాపల్లి గ్రామానికి చెందిన విక్టరీ లైఫ్ చర్చ్ సంఘ కాపరి రెవరెండు దడాల విక్టర్ బాబు సతీమణి దడాల జాన్సన్ గ్లోరి తోపాటు పెద్ద కుమారుడు దడాల జోషీ రిచర్డ్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించారు.డిశంబర్ 1, 2024 లో హల్లెల్ మ్యూజిక్ స్కూల్,విజయవాడ వ్యవస్థాపకులు పాస్టర్ అగస్టీన్ దండింగి ఆధ్వర్యంలో సంగీత వాయిద్య ప్రదర్శన నిర్వహించారు.ఈ ప్రదర్శనలో 18 దేశాల నుంచి 1100 మంది సంగీత కళాకారులు పాల్గొని ఆన్లైన్లో గంటపాటు సరళీ స్వరాలను కీబోర్డుపై ఆలపించి ఆ వీడియోలను ఇన్స్టాగ్రామ్ లో అప్లోడ్ చేసి ఈ ఘనత సాధించారు.ఈ ప్రదర్శనలో 1100 మంది పాల్గొనగా 1046 మంది ఈ రికార్డుకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా శుక్రవారం విజయవాడలో మెట్రోపాలిటన్ మిషన్ చర్చిలో జరిగిన రికార్డు గ్రహీతల సదస్సులో పాస్టర్ దండింగి అగస్టిన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా మన గెద్దనాపల్లి గ్రామానికి వరల్డ్ రికార్డ్ స్థాయిలో ఘనత దక్కినట్లు పాస్టర్ దడాల విక్టర్ బాబు సంతోషం వ్యక్తం చేశారు.

# ఏపీ బీజేపీకి కొత్త ఛీఫ్

**విజయవాడ, ఏప్రిల్ 28, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ బీజేపీలో నాయకత్వ సమస్య ఇబ్బందికరంగా మారినట్లు కనిపిస్తుంది. కేవలం టీడీపీ, జనసేనతో కలసి పోటీ చేయడం వల్లనే ఆ మాత్రం నియోజకవర్గాల్లో బీజేపీ గెలిచింది. లేకుంటే ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ బలం ఒక్క శాతం ఓట్లు మాత్రమే. అంటే దీనికి ప్రధాన కారణం నాయకత్వ లేమి అని కేంద్ర నాయకత్వం కూడా నిర్ధారణకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటి నుంచే కాదు.. తొలి నుంచి ఈ సమస్య ఉంది. టీడీపీతో జట్టుకడితేనే నాలుగు స్థానాలు సాధించి ఇటు శాసనసభలోనూ, అటు పార్లమెంటులోనూ కమలం పార్టీ అడుగు పెడుతుంది. పేరున్న నేతలున్నప్పటికీ వారు రాష్ట్ర స్థాయిలో ఓటర్లను ప్రభావితం చేయగలవారు ఎవరూ లేకపోవడమే ఈ దుస్థితికి కారణమని చెప్పకతప్పదు.ఎవరి ప్రభావం... గత ఎన్నికల్లో పురంద్రీశ్వరి పార్టీ అధ్యక్షురాలిగా ఉన్నప్పటికీ ఆమె ప్రభావం పనిచేసింది తక్కువేనని చెప్పాలి. 2019 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసినప్పుడు పురంద్రీశ్వరి ఎన్టీఆర్ కుమార్తె అయినప్పటికీ విశాఖలో ఓటమి పాలయ్యారు. సో.. పురంద్రీశ్వరి అయినా... అంతకు ముందు సోము వీర్రాజు అయినా.. ఆ ముందు కన్నా లక్ష్మీనారాయణ అయినా పార్టీ ఓటు బ్యాంకును పెంచే ప్రయత్నం చేయలేదు. అంటే వారికి అంతా సత్తా లేదు. మోదీ చరిష్మా కూడా ఏపీలో పెద్దగా పనిచేయకపోవడంతో ఇతర పార్టీల పైన ఆధారపడి గెలవాల్సిన పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి. సామాజికవర్గాల వారీగా, ఆస్తుల పరంగా చూసినా అంతే. ఏ మాత్రం పనిచేయదన్నది గత కొన్ని ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయి. అయితే ఇప్పుడు పురంద్రీశ్వరిని మార్చాలని కేంద్ర నాయకత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ పదవిని ఎవరికి ఇవ్వాలన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే ఎవరికి ఇచ్చినా ఒరిగేదేమీ లేదన్న సంగతి తెలిసినా పార్టీని కొంతైనా ఊపు కలిగించేలా తీసుకెళ్లే నేత కోసం కేంద్ర నాయకత్వం అన్వేషిస్తుందని తెలిసింది. పురంద్రీశ్వరికి



పదోన్నతి ఇచ్చి ఇక్కడ బీజేపీ అధ్యక్షుడిగా సుజనా చౌదరిని నియమిస్తారన్న ప్రచారం కూడా జరుగుతుంది. సుజనా చౌదరి అయితే ఆర్థికంగా బలవంతుడు కావడంతో ఆయనకు పదవి ఇస్తే పార్టీ కార్యక్రమాలను విరివిగా నిర్వహించే అవకాశముందని ఆయనను ఎంపిక చేస్తారన్నది కూడా గత కొంతకాలంగా వినపడుతుంది. . కానీ పురంద్రీశ్వరి, సుజనా చౌదరి ఒకే సామాజికవర్గం కావడంతో ఈసారి బీసీలకు పదవి ఇవ్వాలని డిమాండ్ వినపడుతుంది. జనసేనలో కాపు సామాజికవర్గానికి చెందిన పవన్ కల్యాణ్ అధినేతగా ఉండగా, టీడీపీకి చంద్రబాబు ఉన్నారు. ఈ రెండు సామాజికవర్గాలు కాకుండా బీసీలకు అప్పగిస్తే ఆ ఓటు బ్యాంకును తెచ్చుకునేందుకు అవకాశముంటుందని భావిస్తున్నారు. మరొకవైపు రెడ్డి సామాజికవర్గం నుంచి కూడా కొన్ని పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెబుతున్నారు. అయితే ఎప్పటికప్పుడు కేంద్ర నాయకత్వం ఆలోచనలు మారుతుండటంతో చివరకు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారన్నది తేల్చరు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో పార్టీ పదవి ఎవరికిస్తే ఆ సామాజికవర్గం కాకుండా వేరే సామాజికవర్గానికి పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వనున్నారన్న టాక్ బలంగా వినపడుతుంది.

# అమరావతికి మహర్దశ



**అమరావతి, ఏప్రిల్ 28, పెన్ పవర్:** ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన ఖరారయింది. మే 2వ తేదీన ప్రధాని అమరావతి పర్యటనకు వస్తున్నారు. రాజధాని పునర్మిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం కూడా అధికారికంగా ప్రకటిచింది. ప్రధాని సాయంత్రం నాలుగు గంటలకు అమరావతికి చేరుకుని దాదాపు రెండు గంటల పాటు అక్కడే ఉంటారు. అయితే ప్రధాని మోదీ ఈసారి కీలక ప్రకటనలు చేయనున్నారని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ కు గత ఐదేళ్లుగా రాజధాని లేకుండా పోయింది. అమరావతిలో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయి. 2014లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత అమరావతిని రాజధానిగా ఎంపిక చేసిన తర్వాత వచ్చి నాలుగు మాటలు, మూట మట్టి ఇచ్చి, నీళ్లు ఇచ్చిపోయారన్న విమర్శలు అప్పట్లో బలంగానే వినిపించాయి. పరిస్థితులు వేరుగా ఉండటంతో... అయితే 2014 నాటి పరిస్థితులు... 2024 నాటి పరిస్థితులు రాజకీయంగా వేరుగా ఉన్నాయి. నాడు మోదీకి చంద్రబాబు అవసరం లేదు. నేడు మాత్రం మోదీకి చంద్రబాబు మద్దతు ఖచ్చితంగా ఉండాలి. అందుకే నాడు అమరావతి నిర్మాణానికి పెద్దగా నిధులు కానీ, ప్రకటనలు కానీ చేయకుండా వెళ్లిపోయారని అంటున్నారు. అయితే ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పదిహేను వేల కోట్ల రూపాయల రుణాన్ని అప్పుగా ఇవ్వడానికి కేంద్ర అనుమతి ఇచ్చింది. వరల్డ్ బ్యాంకు, ఆసియన్ డెవలెప్ మెంట్ బ్యాంకు నుంచి కలిపి పదిహేను వేల రూపాయలు, హడ్కో నుంచి మరో పదకొండు వేల కోట్ల రూపాయల రుణాలను తీసుకుని అమరావతి తొలి దశ పనులను వచ్చే నెల 2వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నారు.నిర్మాణ పనులకు సంబంధించి టెండర్లు ఖరారయ్యాయి. మోదీ శంకుస్థాపన తర్వాత పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, మూడేళ్లలో పనులు పూర్తి చేసి అమరావతికి రూపు రేఖలు తీసుకు రావాలన్నలక్ష్యంతో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. ఈ సమయంలో రాష్ట్రానికి వస్తున్న నరేంద్ర మోదీ ఖచ్చితంగా మంచి సానుకూల ప్రకటన చేస్తారని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ సంస్థల ఏర్పాటుకు ఇప్పటికే అమరావతిలో భూములు కేటాయించారు. వాటి ఏర్పాటు కూడా సత్వరం పూర్తయ్యేలా ప్రధాని ప్రకటన ఉండే అవకాశముంటుందని చెబుతున్నారు. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత ఆర్థిక సాయాన్ని కూడా అందించే అవకాశాలను ఎవరూ కొట్టిపారేయలేకపోతున్నారు... ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్ ఖరారయింది. మే2న సాయంత్రం నాలుగు గంటలకు అమరావతి పునర్మిర్మాణ పనులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. పదిహేను నిమిషాల పాటు రోడ్ షో ఉంటుంది. తర్వాత బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. ఇందుకోసం సచివాలయం వెనక భారీ వేదికను సిద్ధం చేశారు. మూడు గంటలకు గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు హెలికాప్ట్ లో అమరావతికి చేరుకుంటారు. అనంతరం 1.1 కిలోమీటర్ల మేర రోడ్ షో నిర్వహిస్తారు. తర్వాత అమరావతి పెవిలియన్ ను సందర్శించి సాయంత్రం ఐదు గంటల వరకూ సభలో ప్రసంగించి తిరిగి ఢిల్లీకి బయలుదేరిసుమారు 5 లక్షల మంది ప్రజలు ప్రధాని సభకు వస్తారని

అంచనా వేస్తున్నారు. దానికి తగినట్లుగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు మంత్రి నారాయణ. %జు 11,జు13,జు% 15 రోడ్లతో పాటు సీడ్ యాక్సిస్ రోడ్డు నుంచి రాకపోకలు జరుగుతాయి. ఇప్పటికే పోలీస్ శాఖ రోడ్లు పరిశీలించి గుంతలు పూడ్చాలని సూచించింది.. ప్రధాని సభకు వచ్చే వాహనాల కోసం మొత్తం 11 పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటుచేస్తున్నారు.మొత్తం 8 రోడ్ల ద్వారా సభా వేదిక వద్దకు చేరుకోవచ్చుమంగళగిరి నుంచి రెండు రోడ్లు. తాడేపల్లి నుంచి ఒకటి,వెస్ట్ బైపాస్ నుంచి ఒకటి, ప్రకాశం బ్యారేజి నుంచి రెండు, తాడికొండ నుంచి ఒకటి, హరిశ్చంద్రాపురం నుంచి ఒక రోడ్డు ద్వారా సభా వేదిక వద్దకు చేరుకోవచ్చు. వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ జామ్ కు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని పోలీస్ శాఖ తెలిపింది. పోలీస్ శాఖ సూచనల మేరకు రెండు రోజుల్లోగా రోడ్లన్ని సరిచేయాలని సీఆర్డీఏ అధికారులకు ఆదేశించినట్లు మంత్రి నారాయణ చెప్పారు. ఈ స్వల్ప మార్పులు మినహా ప్రధాని మోదీ అమరావతి పర్యటన లో ఎలాంటి చేంజెస్ ఉండవని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# కష్టాల్లో బుట్టా...

**కర్నూలు, ఏప్రిల్ 28, పెన్ పవర్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎంపీ బుట్టా రేణుకకు చెందిన ఖరీదైన ఆస్తులను ఎల్ఐసీ హౌమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వేలం వేస్తోంది. రూ. 310 కోట్ల రూపాయలు రుణం తీసుకుని చెల్లించడం మానేశారు. నెల వాయిదాలు కూడా చెల్లించడం లేదు. దీంతో గతంలోనే ఆమె ఆస్తులను వేలం వేసే ప్రక్రియను ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ ప్రారంభించింది. బంజారాహిల్స్ లో ఉన్న ఐదు వేల గజాల స్థలం, మాదాపూర్ లో ఉన్న బుట్టా కన్వెన్షన్ సెంటర్ ను వేలానికి పెట్టింది. గతంలో వేలానికి పెట్టినా తర్వాత ఇబ్బందులు వస్తాయని ఎవరూ రాకపోవడంతో వాయిదా పడింది. ఇప్పుడు ఆమె ప్రజాప్రతినిధి కాకపోవడంతో పాటు వైసీపీ కూడా ఏపీలో అధికారంలో లేదు. అందుకే తమకు రావాల్సిన రూ.340 కోట్ల రూపాయలను బంజారాహిల్స్ లోని ఐదు చదరపు గజాలను, మాదాపూర్ లోని బుట్టా కన్వెన్షన్ సెంటర్ ను అమ్మకానికి పెట్టి రికవరీ చేసుకోవాలని ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ నిర్ణయం తీసుకుంది. బుట్టా రేణుక కుటుంబానికి స్కూళ్లు, కన్వెన్షన్ సెంటర్లు, హోటళ్లు, కార్ డీలర్ షిప్‌లు ఇలా చాలా వ్యాపారాలు ఉన్నాయి. బుట్టా రేణుక వెట్కఎస్‌ఆర్‌సీపీ నుంచి రాజకీయాల్లోకి వచ్చారు. 2014లో ఆమె వైసీపీ తరపు నుంచి కర్నూలు లోక్ సభకు ఎంపికయ్యారు. అయితే ప్రభుత్వంలోకి టీడీపీ రావడంతో ఆమె చంద్రబాబును కలిశారు. బుట్టా రేణుక భర్త టీడీపీ కండువా కప్పుకున్నారు. బుట్టా రేణుక మాత్రం అనర్హతా వేటు పడుతుందన్న కారణంగా టీడీపీలో చేరలేదు. కొన్ని రోజులకు మళ్లీ టీడీపీకి దూరయ్యారు. ఎన్నికలకు ముందు అధికారికంగా మళ్లీ వైసీపీలో చేరారు. 2019 ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం లభించలేదు. ఆ ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీలోనే కొనసాగారు. కానీ ఎలాంటి పదవులు లభించలేదు. 2024 ఎన్నికల్లో కర్నూలు ఎంపీ టిక్కెట్ ను ఆశించారు. అయితే సీఎం జగన్ మాత్రం ఆమెకు ఎమ్మిగనూరు టిక్కెట్ కేటాయించారు. ఎమ్మిగనూరు సిట్టింగ్ ఎమ్మెల్యేకు టిక్కెట్ నిరాకరించి బుట్టా రేణుకకు సీటు కేటాయించారు. అయితే కర్నూలు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వైఎస్ఆర్‌సీపీ తుడిచి పెట్టుకుపోయింది.

ఎమ్మిగనూరులోనూ ఓడిపోయింది. ఎన్నికల ప్రచార సభల్లో జగన్ అభ్యర్థులను పరిచయం చేసేటప్పుడు బుట్టా రేణుకను సౌమ్యురాలు.. డబ్బులు కూడా అంతంతమాత్రమే అని పరిచయం చేశారు. అయితే తనకు వేల కోట్ల ఆస్తులు ఉన్నాయని బుట్టా రేణుక యూట్యూబ్ ఇంటర్వ్యూల్లో చెప్పిన వీడియోలు అప్పట్లో వైరల్ అయ్యాయి. బుట్టా రేణుకను ట్రోల్ చేశారు. ఆమె ఎన్నికల్లో పోటీ చేస్తున్న సమయంలోనే ్తుల వేలం ప్రకటన వచ్చింది. తమ ఆస్తుల వేలంపై బుట్టా రేణుక కుటుంబం ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. డిఫాల్ట్ అయినందున.. వారు ఆస్తుల్ని అమ్ముకుని రికవరీ చేసుకోవచ్చని వదిలేసినట్లుగా చెబుతున్నారు. బుట్టా రేణుక విజయవంతమైన వ్యాపారవేత్త అని.. రాజకీయాల్లోకి వచ్చి ఆమె నష్టపోయారని ఆమె అనుచరులు అంటున్నారు.

# గంటా వర్సెస్ విష్ణుకుమార్ రాజు

**విశాఖపట్టణం, ఏప్రిల్ 28, పెన్ పవర్:** విశాఖ సిటీలో కూటమి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, గంటా శ్రీనివాసరావు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇటీవల ఫిలింనగర్ క్లబ్ లీజ్ విషయంలో విష్ణుకుమార్ రాజు కలెక్టర్ కు లేఖ రాశారు. అయితే ఆ వ్యవహారం ది భీమిలి నియోజకవర్గం పరిధిలోకి వస్తుందని.. తనకు తెలియకుండా లీజు వ్యవహారాన్ని కలెక్టర్ దృష్టికి ఎలా తీసుకెళ్లారని అంటూ విష్ణు కుమార్ పై మాజీ మంత్రి గంటా శ్రీనివాస్ ఫైర్ అయ్యారు. ఈ లీజు వ్యవహారాన్ని కలెక్టర్ దృష్టికీ తీసుకెల్లే సమయంలో మీరు అందుబాటులో లేరని.. గంటా శ్రీనివాస్ కు క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు విష్ణు కుమార్. ఓ కార్యక్రమంలో గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు. ఆ సమయంలో గంటా కారులో కూర్చొని సీరియస్ గా మాట్లాడుతుంటే.. విష్ణు కుమార్ రాజు కారు పక్కనే నిలబడి సమాధానం చెబుతూ ఉన్నారు. ఈ తతంగాన్ని మీడియా వీడియోలు తీసింది. గంటా శ్రీనివాసరావు మాత్రం వినకుండా కేకలు వేస్తూ వాహనంలో కూర్చొని మరింత ఆగ్రహంతో స్పందించారు. ఈ క్రమంలో తోటి నేతలు సర్ది చెప్పే ప్రయత్నం చేయగా.. గంటా అదేం పట్టించుకోకుండా అక్కడి నుంచి వెళ్లిపోయారు. 2014లో విశాఖ ఫిల్మ్ క్లబ్ ను ఏర్పాటు చేశారు. సినిమా , సాంస్కృతిక కార్యకలాపాల ప్రభుత్వం నుండి భూమిని లీజుకు తీసుకుంది. ఈ భూమి విలువైన బీచ్ రోడ్డు ప్రాంతంలో ఉండటం వల్ల, దీనిపై రాజకీయ నాయకులు , వివిధ గ్రూపుల దృష్టి పడింది. వైఎస్ఆర్‌సీపీ హయాంలో క్లబ్ పాలకవర్గం మారిపోయింది. విజయసాయిరెడ్డి కనుసన్నల్లో ఈ వ్యవహారాలు నడిచాయని చెబుతారు. 2024 జూన్‌లో, క్లబ్‌లోని "వైఎస్ఆర్ లాన్స్" అనే పేరును క్లబ్ సభ్యులు తొలగించారు. గత వైసీపీ ప్రభుత్వం క్లబ్‌పై ఒత్తిడి చేసి, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి పేరుతో బోర్డు ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ చర్యను క్లబ్ సభ్యులు వ్యతిరేకించారు, వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత, ఈ పేరును తొలగించారు.ఈ క్లబ్ లీజు వ్యవహారంలో ఏం జరిగిందో కానీ గంటా శ్రీనివాసరావు మాత్రం.. విష్ణుకుమార్ రాజు జోక్యాన్ని సహించలేదు. ఆయన తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఆ క్లబ్ భీమిలి నియోజవర్గంలోకి రావడమే కాదు ఆ క్లబ్ ఏర్పాటులో గంటా శ్రీనివాసరావు కూడా కీలక పాత్ర పోషించారు. విష్ణుకుమార్ రాజు క్షమాపణలు చెప్పినందున .. ఈ వ్యవహారంలో ఇంతటితో సద్దుమణిగిపోయి ఉంటుందని భావిస్తున్నారు.

# ఏపీలో 9 రకాల స్కూల్స్



**విజయవాడ, ఏప్రిల్ 28, పెన్ పవర్:** ఏపీలో కూటమి ప్రభుత్వం విద్యారంగ సంస్కరణలు చేపట్టింది. గత వైసీపీ ప్రభుత్వంలో తీసుకొచ్చిన 117 జీవో రద్దు చేసి మొత్తం 9 రకాల బడుల విధానం అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు అధికారులు ప్రాథమిక జాబితాను రూపొందించారు.కూటమి ప్రభుత్వం విద్యారంగ సంస్కరణలపై దృష్టి పెట్టింది. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ-117ను రద్దు చేసి, దానికి ప్రత్యామ్నాయంగా 9 రకాల పాఠశాలలు తీసుకురాబోతుంది. ఇందుకు సంబంధించి అధికారులు ప్రాథమిక జాబితాను రూపొందించారు. ఇప్పటి వరకు ఉన్న 6 రకాల బడులు స్థానంలో మరో మూడు జోడించి 9 రకాల బడుల విధానం అమలు చేయనున్నారుఉన్నత పాఠశాలలో 4 రకాలు, ప్రాథమిక పాఠశాలల్లో 45 మంది లోపు ఉంటే బేసిక్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలుగా పిలుస్తారు. 45 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే తరగతికొక టీచర్‌ను కేటాయిస్తారు. వీటిని ఆదర్శ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలుగా పిలుస్తారు. 1-10 తరగతులుంటే బేసిక్, ఆదర్శ ప్రాథమిక ఉన్నత పాఠశాలలు 900 వరకు ఏర్పాటు చేయనున్నారు.కొన్ని ప్రాథమికోన్నత స్కూల్స్, ఇంటర్మీడియట్‌తో కలిపి హైస్కూల్ ప్లస్‌లుగా కొనసాగిస్తారు. క్షేత్రస్థాయి పరిస్థితుల కారణంగా 240కి పైగా ప్రాథమికోన్నత బడులను కొనసాగించాలని విద్యాశాఖ నిర్ణయించింది.ముందుగా 5 రకాల బడులను తీసుకురావాలని భావించినప్పటికీ క్షేత్రస్థాయి పరిస్థితుల నేపథ్యంలో మొత్తం 9 రకాలు పాఠశాలలను ఏర్పాటు చేయనున్నారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి నూతన బడుల విధానం అమల్లోక రానుంది.

9 రకాల బడులు

అంగన్‌వాడీలను మార్పు చేసి ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్- 1, 2 (ఎల్‌కేజీ, యూకేజీ) బడులను శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్స్ గా ఏర్పాటు చేస్తారు. వీటిని మహిళా శిశు సంక్షేమ శాఖ నిర్వహించనుంది.

ప్రీ ప్రైమరీ-1, 2తో పాటు ఒకటి, రెండో తరగతులు కలిపి ఫౌండేషన్ పాఠశాలలుగా పిలుస్తారు.

పీపీ-1, 2తోపాటు 1-5 తరగతులు ఉండే పాఠశాలలను బేసిక్ ప్రైమరీ స్కూల్స్ గా ఏర్పాటు చేస్తారు.

1-5 తరగతుల్లో 45 మందిలోపు పిల్లలుంటే వాటిని బేసిక్ ప్రైమరీ స్కూల్స్ గా పరిగణిస్తారు.

పీపీ-1, 2, ఒకటి నుంచి ఐదో తరగతి వరకూ ఉండి, 45 మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులుంటే ఆదర్శ ప్రాథమిక పాఠశాలలుగా పరిగణిస్తారు.

ప్రాథమికోన్నత పాఠశాలలు కొనసాగనున్నాయి. 6, 7, 8 తరగతుల్లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా కొన్నింటిని ఉన్నత పాఠశాలలుగా, మరికొన్నింటిని ప్రాథమిక పాఠశాలలుగా పరిగణిస్తారు.

6 నుంచి 10 తరగతులు వరకు ఉన్నత పాఠశాలలు ఉంటాయి.

1-10 తరగతులు ఉంటే బేసిక్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలుగా పరిగణిస్తారు. జీఓ-117 రద్దుతో 3, 4, 5 తరగతులను వెనక్కి తీసుకొచ్చి వీటికి 1, 2 తరగతులను జోడించారు.

1-10 తరగతులు ఉంటే ఆదర్శ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేసి, ప్రాథమిక బడుల్లో 45 మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఉంటే తరగతికి ఒక్క ఉపాధ్యాయుడిని కేటాయిస్తారు.

రాష్ట్రంలో మొత్తం 294 హైస్కూల్ ప్లస్‌లు కొనసాగిస్తారు. వీటిల్లో 1-12 లేదా 6-12 తరగతులు ఉంటాయి.

# రాయలసీమలో మారుతున్న రాజకీయ పరిస్థితులు

**తిరుపతి, ఏప్రిల్ 28, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ మళ్లీ పుంజుకుంటున్నట్లు కనిపిస్తుంది. గత ఎన్నికల్లో కోల్పోయిన స్థానాలను తిరిగి నిలబెట్టుకునే దిశగా ఫ్యాన్ పార్టీ అడుగులు వేస్తుంది. అయితే అన్ని ప్రాంతాల్లో కాదు. ప్రస్తుతం రాయలసీమలో మాత్రం వైసీపీ బలం క్రమంగా పెరుగుతున్నట్లు అనేక విశ్లేషణలు వెలువడుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఏడాదిలోనే రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో సీన్ ఛేంజ్ అయినట్లు కనిపిస్తుంది. ఇందుకు అనేక కారణాలున్నాయి. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలుపర్చకపోవడంతో పాటు ఆధిపత్య పోరు రాయలసీమలో నేతల మధ్య ఎక్కువగా కనిపిస్తుంది. అదే కూటమి పార్టీ విజయానికి ఇబ్బందికరంగా మారుతుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. గత ఎన్నికల్లో... రాయలసీమలో నాలుగు జిల్లాలున్నాయి. చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 52 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఇందులో నాలుగు జిల్లాల్లో కేవలం ఏడు చోట్ల మాత్రమే గత ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించింది. జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లా అయిన కడపలోనూ కేవలం మూడు స్థానాల్లోనే గెలిచింది. అనంతపురం జిల్లాలో పథ్నాలుగు నియోజకవర్గాలుంటే ఒక్క స్థానంలోనూ గెలవలేదు. కర్నూలు జిల్లాలో పన్నెండు స్థానాల్లో ఉంటే వైసీపీ రెండు స్థానాల్లోనే విజయం సాధించింది. చిత్తూరు జిల్లాలో పథ్నాలుగు స్థానాలుంటే కేవలం వైసీపీ రెండు స్థానాలకే పరిమితమయింది. మిగిలిన పన్నెండు స్థానాలను కూటమి గెలుచుకుంది. కూటమి పార్టీలు గతంలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ, జనసేన, బీజేపీ కలసి పోటీ చేయడంతో పాటు అందరూ కలసి సమన్వయంతో పనిచేయడం కూడా గత ఎన్నికల్లో గెలుపునకు కారణంగా చెబుతున్నారు. అయితే మంత్రి పదవుల దగ్గర నుంచి నామినేటెడ్ పోస్టుల వరకూ కూటమి నేతల్లో అసంతృప్తి పెరిగిందంటున్నారు. అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నప్పటికీ నేతల మధ్య కీచులాటలు ప్రతి నియోజకవర్గంలో కనిపిస్తున్నాయి. మూడు పార్టీల నేతలకు నియోజకవర్గాల్లో పొసగడం లేదు. తమ వల్లనే గెలుపు సాధ్యమయిందని నమ్మిన నేతలు ఎన్నికల ఫలితాల తర్వాత తమ వారికి అన్యాయం చేసి వేరే వారికి, ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. అమరావతికి ఇక మంచి రోజులేనట నలభై నియోజకవర్గాల్లో... దీంతో రాయలసీమలోని దాదాపు నలభై నియోజకవర్గాల్లో కూటమి నేతలకు మధ్య యుద్ధం నేరుగానే జరుగుతుంది. ఒకరినొకరు సహకరించుకునే పరిస్థితి కనిపించడం లేదు. తాము సీట్లను త్యాగం చేసి కూటమి పార్టీలకు కట్టబెట్టినా వారు కేర్ చేయడం లేదన్న భావన అన్ని పార్టీల్లో నెలకొంది. దీంతో నియోజకవర్గాల్లో కూటమికి కష్టాలు మొదలయ్యాయంటున్నారు. ఇక ఎమ్మెల్యేలపై కూడా ఏడాది కాలంలోనే వ్యతిరేకత పెరగడం కూడా రాయలసీమలోనే ఎక్కువగా జరుగుతుందంటున్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి కలసి రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేసినా ఇక్కడ మాత్రం నేతలు ఒకరినొకరు సహకరించుకునే పరిస్థితి లేదని అధికార పార్టీ నేతలే అంగీకరిస్తున్నారు. మరోవైపు జగన్ పట్ల సానుభూతి కూడా క్రమంగా పెరుగుతుండటంతో రాయలసీమలో వైసీపీకి కొంత అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని

## ఎవరి స్థానంలో ఆడించాలో మీరే చెప్పండి.. రూ.10 కోట్ల బౌలర్‌పై పీటర్సన్ హాట్ కామెంట్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో ఢిల్లీ క్యాపిటల్స్ ఫాస్ట్ బౌలర్ నటరాజన్ ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ లో కూడా ఆడలేదు. ఢిల్లీ ఈ సీజన్ లో 9 మ్యాచ్ లాడినా ఈ తమిళ నాడు పేసర్ కు ఒక్క మ్యాచ్ లో కూడా ప్లేయింగ్ 11 లో అవకాశం ఇవ్వలేదు. 2025 ఐపీఎల్ మెగా ఆక్షన్ లో నటరాజన్ ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ.10.75 కోట్లకు దక్కించుకుంది. గత సీజన్ లో సన్ రైజర్స్ తరపున ఆడిన నట్టూ.. ఏ ఈ సారి క్యాపిటల్స్ కు వెళ్లడంతో ఆ ఆజట్టు బౌలింగ్ దుర్భేధ్యంగా మారింది అనుకున్నారు. కానీ కట్ చేస్తే అసలు నటరాజన్ ను ఎందుకు కొన్నారో అర్ధం కావడం లేదు. తొలి మ్యాచ్ లో పూర్తి ఫిట్ నెస్ సాధించలేదనే కారణంగా తుది జట్టులో స్థానం కల్పించలేదు. ఆ తర్వాత అయినా ఆడతాడనుకుంటే నిరాశే మిగిలింది. అయితే ఆదివారం (ఏప్రిల్ 27) రాయల్ ఛాలెంజర్స్ తో మ్యాచ్ ముగిసిన తర్వాత నటరాజన్ పై ఢిల్లీ క్యాపిటల్స్ మెంటార్ కెవిన్ పీటర్సన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసలు నటరాజన్ ప్లేయింగ్ 11 లో పనికి రాడంటూ అన్నట్టుగా మాట్లాడాడు. పీటర్సన్ మాట్లాడుతూ.. "నటరాజన్ జట్టు కోసం ఎప్పుడైనా ఆడడానికి సిద్ధమే. కానీ దురదృష్టవ శాత్తు అతను 12 మంది ఆటగాళ్లలో చోటు దక్కించుకోలేకపోతున్నాడు. నటరాజన్ ను ఎవరి స్థానంలో ఆడించాలో మీరే చెప్పండి". అని పీటర్సన్ అన్నాడు. ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్ మిచెల్ స్టార్క్, చమీర లాంటి ఫారెన్ ఫాస్ట్ బౌలర్లతో పాటు.. టీమిండియా పేసర్ ముకేశ్ చౌదరీ జట్టులో ఉన్నారు. ఢిల్లీ తమ ప్రారంభ మ్యాచ్ ల్లో మోహిత్ శర్మకు ఎక్కువగా అవకాశాలు ఇచ్చింది. అతను పెద్దగా రాణించలేకపోయాడు. దీంతో మోహిత్ స్థానంలో నటరాజన్ కు ఛాన్స్ ఇవ్వకుండా చమీరను తుది జట్టులో తీసుకొచ్చారు. తొలి నాలుగు మ్యాచ్ లు వరుసగా గెలిచిన ఢిల్లీ.. ఆ తర్వాత ఆడిన 5 మ్యాచ్ ల్లో రెండే గెలిచింది. నటరాజన్ లాంటి ఫాస్ట్ బౌలర్ ఢిల్లీ జట్టులో ఉంటే జట్టు బలంగా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. చమీరాను పక్కన పెట్టి నటరాజన్ కు ఛాన్స్ ఇవ్వాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

## మరోసారి అదే తప్పు రిపీట్.. పంత్ చేసిన పొరపాటుకు జట్టు మొత్తానికి పనిష్‌మెంట్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో లక్నో సూపర్ జయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ ఈ సీజన్ లో రెండో సారి స్లో ఓవర్ రేట్ కు గురయ్యాడు. ఆదివారం (ఏప్రిల్ 27) ముంబై ఇండియన్స్ పై జరిగిన మ్యాచ్ లో స్లో ఓవర్ రేట్ కారణంగా పంత్ కు రూ.24 లక్షల రూపాయల ఫైన్ వేశారు. దీంతో ఐపీఎల్ 2025 సీజన్ లో రెండో సారి స్లో ఓవర్ రేట్ ఎదుర్కొన్న కెప్టెన్ గా నిలిచాడు. టాస్ గెలిచి లక్నో ఫీల్డింగ్ తీసుకుంది. దీంతో ముంబై మొదట బ్యాటింగ్ చేయాల్సి వచ్చింది. ముంబై ఇన్నింగ్స్ దాదాపు రెండు గంటల పాటు జరిగింది. ఫీల్డింగ్ లో మార్పులు చేయడానికి పంత్ ఎక్కువగా సమయం తీసుకున్నాడు. రెండో సారి స్లో ఓవర్ రేట్ కావడంతో ఈ సారి కెప్టెన్ తో పాటు లక్నో జట్టులోని మిగిలిన ఆటగాళ్లకు కూడా ఫైన్ వేశారు. ఇంపాక్ట్ ప్లేయర్ తో సహా జట్టులోని మిగిలిన ఆటగాళ్లకు టోర్నమెంట్ ప్రవర్తనా నియమావళి ప్రకారం.. ఒక్కొక్కరికి రూ. 6 లక్షలు లేదా వారి మ్యాచ్ ఫీజులో 25% ఏది తక్కువైతే అది జరిమానా విధించబడుతుంది. ఈ సీజన్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా శిక్ష అనుభవించిన కెప్టెన్ల లిస్ట్ లో పంత్ తో పాటు శుభ్‌మాన్ గిల్ (గుజరాత్), అక్షర్ పటేల్ (ఢిల్లీ క్యాపిటల్స్), సంజు సామ్సన్ (రాజస్థాన్ రాయల్స్), రజత్ పాటిదార్ ( రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు), రియాన్ పరాగ్ (రాజస్థాన్ రాయల్స్ ), హార్దిక్ పాండ్యా (ముంబై ఇండియన్స్) ఉన్నారు. ఈ సీజన్ లో స్లో ఓవర్ రేట్ కారణంగా కెప్టెన్లకు జరిమానా విధించబడదు. అయితే కెప్టెన్లకు డీమెరిట్ పాయింట్లు ఇస్తారు. ఇవి మూడు సంవత్సరాల పాటు కొనసాగుతాయి. ఈ నిషేధం తీవ్రమైన సందర్భాల్లో మాత్రమే జరుగుతుంది. ఈ మ్యాచ్ లో పంత్ కెప్టెన్సీలోనూ బ్యాటింగ్ లోనూ తీవ్రంగా నిరాశపరిచాడు. మొదట కెప్టెన్ గా విఫలమైన పంత్.. ఆ తర్వాత బ్యాటింగ్ లో కేవలం 4 పరుగులే చేసి ఔటయ్యాడు. పంత్ నిర్లక్ష్యపు షాట్ కారణంగా లక్నో ఓటమి దిశగా పయనించింది. మ్యాచ్ తర్వాత ఈ లక్నో కెప్టెన్ పై విమర్శలు వస్తున్నాయి. ఆదివారం (ఏప్రిల్ 27) వాంఖడే వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో లక్నో సూపర్ జయింట్స్ పై ముంబై ఇండియన్స్ 54 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ లో రికెల్ టన్ (32 బంతుల్లో 58: 6 ఫోర్లు, 4 సిక్సర్లు), సూర్య కుమార్ యాదవ్ (28 బంతుల్లో 54:4 ఫోర్లు, 4 సిక్సర్లు) విధ్వంసకర ఆటతో పాటు బౌలింగ్ లో బుమ్రా విజృంభించి ముంబై విజయంలో కీలక పాత్ర పోషించారు. మొదట బ్యాటింగ్ చేసిన ముంబై.. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 215 పరుగుల భారీ స్కోర్ చేసింది. లక్ష్య ఛేదనలో లక్నో నిర్ణీత 20 ఓవర్లలో161 పరుగులకు ఆలౌటైంది. ప్రస్తుతం లక్నో సూపర్ జయింట్స్ ఈ సీజన్ లో 10 మ్యాచ్ ల్లో 5 విజయాలు సాధించి ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉంచుకుంది. వరుసగా రెండు మ్యాచ్ ల్లో ఓడిపోవడం ఆ జట్టును తీవ్ర కలవరానికి గురి చేస్తుంది. మిగిలిన నాలుగు మ్యాచ్ ల్లో గెలిస్తే ప్లే ఆఫ్స్ కు వెళ్తుంది. మూడు మ్యాచ్ లు గెలిస్తే రేస్ లో ఉంటుంది. లక్నో తమ తదుపరి మ్యాచ్‌ను పంజాబ్ కింగ్స్ (మే 4), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (మే 9), గుజరాత్ టైటాన్స్ (మే 14) జట్లతో తలపడనుంది.

## టార్గెట్ అదిరింది: ప్లే ఆఫ్స్, టైటిల్ కాదు.. మా ప్రధాన లక్ష్యం అదే




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు తిరుగులేకుండా పోతుంది. రజత్ పటిదార్ కెప్టెన్సీలోని ఆర్సీబీ జట్టు ఈ సీజన్ లో కాన్ఫిడెంట్ గా కనిపిస్తుంది. ఆదివారం (ఏప్రిల్ 27) ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో విజయం సాధించడం ద్వారా ఈ సీజన్ లో హ్యాట్రిక్ విజయాలను అందుకుంది. తొలి 7 మ్యాచ్ ల్లో నాలుగు మ్యాచ్ లు గెలిచిన ఆర్సీబీ.. ఆ తర్వాత వరుసగా మూడు విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ప్రస్తుతం 10 మ్యాచ్ ల్లో 7 విజయాలు సాధించిన బెంగళూరు జట్టు ప్లే ఆఫ్స్ కు చేరువలో ఉంది. ఈ దశలో ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్ తమ లక్ష్యంపై కీలక వ్యాఖ్యలు చేశాడు. ఆదివారం (ఏప్రిల్ 27) ఢిల్లీ క్యాపిటల్స్ తో మ్యాచ్ ముగిసిన తర్వాత తమ తదుపరి లక్ష్యం గురించి మాట్లాడాడు. జట్టు ప్రస్తుతం ప్లే ఆఫ్స్ క్వాలిఫికేషన్ గురించి ఆలోచించడం లేదని.. తమ ప్రధాన లక్ష్యమంతా టాప్ 2 పైనే ఉందని చెప్పాడు. పటిదార్ మాటలను బట్టి చూస్తుంటే ఆర్సీబీ జట్టు ఎంత కాన్ఫిడెంట్ గా ఉందో అర్థమవుతుంది. ఈ సీజన్ లో ఆర్సీబీ మరో నాలుగు మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. ఇందులో భాగంగా తమ తదుపరి మ్యాచ్ చెన్నై సూపర్ కింగ్స్ తో శనివారం (మే 3) తలబడుతుంది. వీటిలో 3 గెలిచినా టాప్ 2 లో ఎంట్రీ ఇస్తుంది. టాప్ 2 లో ఉన్న జట్లకు ఫైనల్ కు వెళ్లాలంటే రెండు అవకాశాలు ఉంటాయని తెలిసిందే. టాప్-2 లో అర్హత సాధించిన జట్లు మొదట క్వాలిఫయర్ 1 ఆడుతుంది. ఈ మ్యాచ్ గెలిస్తే నేరుగా ఫైనల్ కు వెళు ్తుంది. ఒకవేళ ఓడిపోయినా ఇంకో ఛాన్స్ ఉంటుంది. ఎలిమినేటర్ లో ఓడిపోయిన జట్టుతో క్వాలిఫయర్ 2 లో తలపడుతుంది. ఈ మ్యాచ్ లో గెలిస్తే ఫైనల్ కు చేరుతుంది. ప్రస్తుతం టాప్ 2 లో ఉండడం అంత తేలిక కాదు. బెంగళూరుతో పాటు ముంబై, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ టాప్-2 లో చేరే అవకాశం ఉంది. ఆర్సీబీ తమ తదుపరి మ్యాచ్ లు చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జయింట్స్, కోల్ కతా నైట్ రైడర్స్ తో ఆడాల్సి ఉంది.

## రెమ్యూనరేషన్ తో స్పెషల్ సాంగ్స్ మరింత స్పెషల్



చీరలో కృతి శెట్టి యొక్క అందమైన క్లిక్‌లు





శ్రీలీల అద్భుతమైన పోజులు

ఇండియన్ సినిమాలో డ్యాన్స్ నెంబర్లు ఎప్పటినుంచో భాగమైన విషయం తెలిసిందే. అయితే ఈ సాంగ్స్ ను ఎప్పుడైతే హీరోయిన్లు చేయడం మొదలుపెట్టారో అప్పట్నుంచి వాటికి డిమాండ్ బాగా పెరిగిపోయింది. హీరోయిన్లు ట్రాక్ లోకి రావడంతో ఈ సాంగ్స్ ను స్పెషల్ సాంగ్స్ అని పిలుస్తున్నారు. ప్రస్తుతం ఈ స్పెషల్ సాంగ్స్ సినిమాల విజయంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఒక సినిమాను మించి మరో సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం ఖర్చు పెడుతూ మేకర్స్ ఆ సాంగ్ ను మరింత స్పెషల్ చేస్తున్నారు. ఇంకా చెప్పాలంటే ఆ సాంగ్ కోసం స్టార్ హీరోయిన్లను తీసుకుని వారితో ఆ స్పెషల్ సాంగ్ ను చేయించి వారికి భారీ రెమ్యూనరేషన్ ను ముట్టజెప్పుతున్నారు. డ్యాన్స్ తో సంబంధం లేకుండా వారి మార్కెట్, క్రేజ్ ను క్యాష్ చేసుకోవాలనే ఆలోచనతో నిర్మాతలు సదరు హీరోయిన్లకు ఎంత అడిగితే అంత ఇస్తూ వస్తున్నారు. నోరా ఫతేహి లాంటి బాలీవుడ్ డ్యాన్సర్లు ఒక్కో సాంగ్ చేయడానికి రూ.2 కోట్లు ఛార్జ్ చేస్తుండగా, సన్నీ లియోన్ కూడా అంతే తీసుకుంటున్నట్టు సమాచారం. కెవ్వు కేక సాంగ్ లో కాలు కదిపిన మలైకా అరోరా ఖాన్ రూ. 50 లక్షల నుంచి రూ.1 వరకు తీసుకుందన్నారు. బాలీవుడ్ బ్యూటీ కరీనా కపూర్ స్పెషల్ సాంగ్ లో కనిపించాలంటే రూ. 1.5 కోట్లు ఇవ్వాల్సిందే.

కత్రీనా కైఫ్ ఒక్కో సాంగ్ కు రూ. 2 కోట్లు తీసకుంటే, స్పెషల్ సాంగ్స్ కు కేరాఫ్ అయిన జాక్వెలిన్ ఫెర్నాండెజ్ మాత్రం రూ.3 కోట్లు తీసుకుంటుంది. ఊర్వశీ రౌతెలా కూడా రూ. 3 కోట్లు ఛార్జ్ చేస్తుందని, దబిడి దిబిడి సాంగ్ తర్వాత తన డిమాండ్ ఇంకా పెరిగిందని అంటున్నారు. అయితే ఇప్పుడు ఈ స్పెషల్ సాంగ్స్ చేస్తున్న వారిలో సమంత, తమన్నాటాప్ లో ఉన్నారు.

పుష్ప సినిమాలో స్పెషల్ సాంగ్ అయిన ఊ అంటావా సాంగ్ కు సమంత ఏకంగా హీరోయిన్ రష్మిక కంటే ఎక్కువగా రెమ్యూనరేషన్ తీసుకుంది. రష్మిక పుష్ప కోసం రూ. 2 కోట్లు తీసుకుంటే సమంత మాత్రం ఆ ఒక్క సాంగ్ కోసం రూ.5 కోట్లు తీసుకుందట. ఇక తమన్నా రీసెంట్ టైమ్స్ లో ఐటెం సాంగ్స్ కు బ్రాండ్ అంబాసిడర్ గా మారింది. స్వింగ్ జర సాంగ్ తో మొదలుపెట్టిన తమన్నా తర్వాత అప్పుడప్పుడు స్పెషల్ సాంగ్స్ లో మెరుస్తూ వచ్చింది. జైలర్ సినిమాలో కావాలయ్యా సాంగ్ తో తన క్రేజ్ ను విపరీతంగా పెంచుకున్న తమన్నా ఆ తర్వాత స్త్రీ2లో కనిపించి అందరినీ మరోసారి అలరించింది. తాజాగా రైడ్2 లో కూడా తమన్నా ఓ స్పెషల్ సాంగ్ చేసింది. ఆ సాంగ్ కోసం మిల్కీ బ్యూటీ ఏకంగా రూ.5 కోట్లు రెమ్యూనరేషన్ తీసుకుని వార్తల్లోకెక్కింది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com